
EVANGELICAL CHRISTIAN FELLOWSHIPS ASSOCIATION

(DEPARTMENT FOR TEACHING & TRAINING )

# ECFA

# HAND BOOK

- DOCTRINES
- PREPARATORY TALKS
- DEVOTIONS
- PRACTICAL ( DAILY LIFE ) TALKS



2ND TIMOTHY 3:17

KODAD,SURYAPETA (DT),TELANGANA-508206

| వ.సం. | అంశం | పేజి.నెం |
| --- | --- | --- |
| I ) | **క్రైస్తవ సార్వత్రిక సిద్ధాంతాలు**<br>1) థియాలజి( దేవునిని గూర్చిన శాస్రం) - Proper Theology<br>2) క్రిష్టాలజి(యేసుక్రీస్తు ప్రభువును గూర్చిన శాస్త్రం)- Christology<br>3) న్యూమటాలజి( పరిశుద్ధాత్మ దేవునిని గూర్చిన శాస్త్రం)- Pneumatology<br>4) ఆంత్రోపాలజి( మానవునిని గూర్చిన శాస్త్రం)- Anthropology<br>5) హమర్టియాలజి( పాపమును గూర్చిన శాస్త్రం)- Hamartiology<br>6) సొటిరియాలజి ( రక్షణను గూర్చిన శాస్త్రం)- Sotereology<br>7) ఏంజిలాలజి ( దేవదూతలను గూర్చిన శాస్త్రం) మరియు డెమనాలజి(దురాత్మలను గూర్చిన శాస్త్రం)- Angelology & Demonology<br>8) బిబ్లియాలజి( బైబిల్‌ను గూర్చిన శాస్త్రం)- Bibliology<br>9) ఎక్లిషియాలజి ( సంఘమును గూర్చిన శాస్త్రం) - Ecclesiology<br>10) ఎస్కటాలజి ( కడవరికాల సంగతులను గూర్చిన శాస్త్రం)- Eschatology | **5-34** |
| II) | **విశ్వాసులు సిద్ధపడి నేర్చుకొని అనుసరించవలసిన అంశాలు**<br>1) ప్రార్థన ( Personal Prayer)<br>2) వ్యక్తిగత బైబిల్ ధ్యానము( Personal Bible meditation)<br>3) సహవాసము ( Fellowship)<br>4) వ్యక్తిగత సాక్ష్యము ( Personal Witness)<br>5) నీతిమంతులుగా తీర్చబడుట( Justification )<br>6) పరిశుద్ధపరచబడుట ( Sanctification )<br>7) మహిమపరచబడుట ( Glorification )<br>8) రక్షణ నిశ్చయత ( Assurance of Salvation )<br>9) బాప్తిస్మము ( Baptism )<br>10) ఆరాధన ( Worship)<br>11) ప్రభువు బల్ల ( Lord's table )<br>12) స్వేచ్ఛార్పణ( Free will offering)<br>13) సమస్యలు ( Troubles )<br>14) శ్రమలు ( Trials )<br>15) శోధనలు ( Temptations )<br>16) పరీక్షలు ( Tests )<br>17) వ్యక్తిగత బైబిల్ పఠన మరియు వివిధ రకాల పద్ధతులు ( PBS – Methods of Bible Studies )<br>18) స్వాభావికమైన తలాంతులు మరియు పరిశుద్ధాత్మ వరాలు ( Natural talents and Spiritual Gifts )<br>19) వ్యక్తిగత సువార్తీకరణ ( Personal Evangelism ) | **35-88** |

| వ.సం. | అంశం | పేజి.నెం |
|---|---|---|
| | 20) గుంపు సువార్తీకరణ ( Group Evangelism )<br>21) సమూహ సువార్తీకరణ ( Mass Evangelism )<br>22) అందరికీ సువార్తీకరణ ( All Evangelism )<br>23) చేరుట ( Reaching )<br>24) ప్రకటించుట ( Preeching )<br>25) బోధించుట ( Teaching )<br>26) తర్ఫీదు /శిక్షణ నిచ్చుట ( Training ) | |
| III) | **భక్తితో కూడిన వర్తమానాలు ( Devotional Messages)**<br>1) ప్రసంగీకుడు - అతని సిద్ధపాటు<br>2) ప్రసంగమును సిద్ధపరచుటకు కావలసిన పరికరములు<br>ప్రసంగములోని రకములు<br>3) ప్రసంగి - ప్రసంగము(సమాచారము)<br>4) మంచి ప్రసంగములోని 10 ముఖ్యమైన మూల సూత్రములు<br>5) ఆత్మీయ అభివృద్ధి ( Spiritual Development )<br>6) విశ్వాసి యొక్క లక్షణాలు ( Qualities of Believer )<br>7) శిష్యుని యొక్క లక్షణాలు ( Qualities of Disciples )<br>8) గృహనిర్వాహకుని యొక్క లక్షణాలు ( Qualities of Stewards )<br>9) పరిచారకుని యొక్క లక్షణాలు ( Qualities of Steward )<br>10) నాయకుని యొక్క లక్షణాలు ( Qualities of Leader )<br>11) యేసుక్రీస్తు ప్రభువు వారు చేసిన అద్భుతాలు ( Miracles of Jesus )<br>12) యేసుక్రీస్తు ప్రభువు వారు చెప్పిన ఉపమానాలు ( Parables of Jesus ) | **89-100** |
| IV) | **ప్రయోగాత్మక (అనుదిన జీవిత) విశేషాలు ( Practical talks)**<br>1) **Life Planning**<br>2) **The 4 Circles & 12 Categories of people around us**<br>3) **Words, Deeds, Behaviour & Thoughts**<br>4) **Time Maintenance**<br>5) **Money Maintenance**<br>6) **Cleanliness, Neatness & Dress Code**<br>7) **Castism & Religionism**<br>8) **God's will, Satans' will & Human's will**<br>9) **Natural Talents & Spiritual Gifts**<br>10) **Doctrines & Proceedures**<br>11) **Spiritual Ministry & Social Service**<br>12) **organizational Structure & Administrative system** | **101-123** |

# 10 UNIVERSAL CHRISTIAN DOCTRINES
## 10 సార్వత్రిక క్రైస్తవ సిద్ధాంతాలు

# ముందుమాట

సిద్ధాంతాలు అంటే మూలపాఠాలు లేక అసలు సిసలైన వాస్తవాలు అని అర్థం. అంటే పునాది పాఠాలు/ప్రధానమైన ప్రాముఖ్యమైన పాఠాలు అని అర్థం చేసికొనవలయును. వీటిని Doctrinal Messages గా అందిస్తున్న పుడు అన్ని సిద్ధాంతాలు ఒకేసారి చెప్పే ప్రయత్నం చేయకూడదు. ఒక్క సిద్ధాంతం దానికి సంబంధించిన విషయాలను బైబిల్ పండితులు వ్రాసినకామెంటరీస్ లేక బుక్స్ నుండి ఓపికతో సేకరించి, మనం అర్థం చేసుకొనిచ క్కగా step wise notes తయారు చేసికొని చెప్పాలి. చెప్పెడి సిద్ధాంతముపై, చెప్పే వ్యక్తికి పట్టు మరియు అధికారం ఉండాలి. వినిన వారు తరువాత అడిగే ప్రశ్నలకు సరియైన సమాధానాలు ఇవ్వగలిగే స్థాయిలో Doctrin al Speaker ఉండాలి. దీనిని Word Study అని కూడా అంటారు కానీ Topical Studies లోనే ఈ Doctrinal Study కూడా చేర్చవచ్చు. సంఘాల్లో అనేక సహవాసాల్లో ఈ Doctrinal Teaching తప్పనిసరిగా ఉండాలి. మరోక ప్రక్క అబద్ధ బోధలు కూడా ఏవిధంగా విస్తారంగా భోదించబడుచున్నాయో వాటి వివ రాలపై అప్పుడప్పుడు " Cults and Doctrinal Deviations" పై సెమినార్ ఏర్పాటు చేసికోవటం ఎంతైనా మంచిది.

ప్రాముఖ్యంగా యూనివర్సల్ సిద్ధాంతాలుగా చెప్పబడుతున్న **10** సిద్ధాంతాలు ఈక్రింది అంశాలపై ఉన్నవి. (**1**) దేవుడు (**2**) దూతలు (**3**) మనుష్యులు (**4**) పాపం (**5**) రక్షణ (**6**) లేఖనాలు (**7**) సంఘం (**8**) పరలోకం (**9**) నరకం (**10**) అంతిమతీర్పు. ఒక్కొక్క సిద్ధాంతములో మరిన్ని ఉప అంశాలుంటాయి. ఉదాహరణకు దేవుడుఅ నే అంశంలో తండ్రి , కుమారుడు, పరిశుద్ధాత్మలను దేవుని గూర్చిన విషయాలు ఉంటాయి.ఈ విధంగా బైబిల్లోని పరమసత్యాలను చెప్పుచూ, అన్ని సిద్దాంతాలలోను మానవుల రక్షణ కొరకైన దేవుని సంకల్పం గూర్చి తప్పనిసరిగా చెప్పాల్సిందే. ఎందుచేతనంటే సిద్దాంతం అనేది ఒక ప్రాముఖ్యమైన సబ్జెక్ట్గా చెప్పేస్తే మాత్రం సరిపోదు. ఈసిద్ధాంత వర్తమానమే అన్ని రకాల వర్తమానాల్లో అనగా అటు గాస్పెల్ మెసేజెస్లో గాని రివైవల్ మెసేజ్లో గాని ప్రధాన వర్తమా నంగా ఇమిడి ఉంటుంది. కాబట్టి వయస్సు, లింగ బేధాల్లేకుండా క్రైస్తవ విశ్వాసులు, వర్తమానికు లందరూ ఈ సిద్ధాంతాలను నేర్చుకొని Basic Doctrinal Speaker గా ఉండాల్సిందే.

ఆ విధంగా దేవుడు మనలను తయారు చేయును గాక.

*- బ్రదర్.టి.రూజ్వెల్ట్ గారు, కోదాడ*

# క్రైస్తవ సార్వత్రిక సిద్ధాంతాలు

**1)థియాలజి (దేవునిని గూర్చిన శాస్త్రం):** దైవ త్రిత్వంలో (ఏకమైయున్న) తండ్రి,కుమార, పరిశుద్ధాత్మల యొక్క నిత్యత్వము, సమానత్వము మరియు స్వభావత్వము

**2)క్రిష్టాలజి (క్రీస్తును గూర్చిన శాస్త్రం):** ప్రభువైన యేసుక్రీస్తు యొక్క పరిపూర్ణ దైవత్వము, నిత్యత్వము ముఖ్యసారముగా- ఆయన కన్యకు జన్మించుట ద్వారా శరీరమును దాల్చుట, సంపూర్ణమైన పరిశుద్ధ జీవితం,పాపికి ప్రతినిధిగా పాపపరిహార మరణం,శరీర పునరుద్ధానం, పరలోకానికి ఆరోహణం,తద్వారా మానవాళికి రక్షకునిగా, ప్రభువుగా ఆయన యొక్క ప్రత్యేకత.

**3)న్యూమటాలజి (పరిశుద్ధాత్మను గూర్చిన శాస్త్రం):** పరిశుద్ధాత్మ యొక్క పరిపూర్ణ దైవత్వం మరియు వ్యక్తిత్వం,పరిశుద్ధాత్మ బాప్తిస్మం, అంత: నివాసం, నూతనజన్మలో అభిషేకం,ముద్ర,పరిశుద్ధపరచబడుటకు,సేవ చేయుటకు ఆత్మనింపుదల యొక్క అవసరత మరియు నూతన పోకడలైన వాక్యానికి వ్యతిరేకంగా మనుష్యులను రెచ్చగొట్టే విధానాలను విడిచిపెట్టుట.

**4)ఆంత్రోపాలజి (మానవునిని గూర్చిన శాస్త్రం):** దేవుడు మనిషిని తన స్వరూపమందు,తన పోలికలో, తన యొక్క మహిమ కొరకు సృష్టించాడు. దేవుడు, మనిషిని తన పూర్వ ఆలోచన ప్రకారం ప్రత్యక్షంగా,ప్రత్యేకంగా, తక్షణమే, పురుషునిగాను మరియు స్త్రీగాను సృష్టించెను. ఇది విజ్ఞాన, మానసిక,సాంఘీక,భౌతికశాస్త్రాలు మరియు పరిణామ సిద్ధాంతం వివరించే మానవ సృష్టి క్రమాన్ని ఖండిస్తుంది.

**5)హమర్టియాలజి (పాపమును గూర్చిన శాస్త్రం):** పడిపోయిన దేవదూతయైన లూసీఫర్ పాపానికి మూలం (లేదా) ఆరంభం. ఆదాము శోధనలో పడిన ఫలితమే మనిషి యొక్క పాప భ్రష్టత్వం. జన్మించిన ప్రతి మనిషిపై పాపమును మోపుట (లేదా) పంపుట ద్వారా ఆదాము నశించిన మానవాళికందరికీ ఆది జనకుడైయున్నాడు. యేసుక్రీస్తు యొక్క రక్తం మాత్రమే పాపానికి పరిహారం.

**6)సొటిరియాలజి (రక్షణను గూర్చిన శాస్త్రం):**రక్షణ- దేవుని యొక్క సార్వభౌమాధికార కృపా నిర్ణయము చొప్పున, ప్రభువైన యేసుక్రీస్తు నందలి విశ్వాసము ద్వారా కలుగును. మరియు క్రీస్తులోనే విశ్వాసికి శాశ్వతమైన రక్షణ ఉన్నది.

**7)ఏంజిలాలజి (దేవదూతలను గూర్చిన శాస్త్రం) మరియు డెమనాలజి(దురాత్మలను గూర్చిన శాస్త్రం):** దేవదూతలు- దేవుడు సృషించిన అసంఖ్యాకమైన పాపరహిత,శక్తివంతమైన ఆత్మజీవులు,కానీ సర్వశక్తిమంతులు కాదు. ఈ దూతలు తెలివి, వేగం,శక్తి గలిగి అత్యున్నతుడైన దేవునికి మహిమ గల సేవకులుగాను, ఆయన విశ్వాసులకు సహాయకులుగాను ఉంటారు. వివిధ తరగతులుగా సృష్టింపబడి,వారి నిజాయితీ పరిక్షింపబడగా, తప్పిన వారిని పడిపోయిన దూతలుగా, మిగిలినవారు మంచి దూతలుగా ఉన్నారు. దేవదూతలు యేసుక్రీస్తు చేత తీర్పు తీర్చబడ్డారు.

**8)బిబ్లియాలజి (బైబిల్‌ను గూర్చిన శాస్త్రం):** పాత మరియు క్రొత్త నిబంధనలోని లేఖనములన్నియు(66 పుస్తకాలు) సంపూర్ణముగా దైవావేశం చేత వాటి మాతృకలో దోషారహితంగా, నమ్మశక్యంగా వ్రాయబడి, వాటిని విశ్వసించుటకు మరియు అభ్యసించుటకు అవి సర్వాధికారము కలిగి ఉన్నాయి.

**9)ఎక్లిషియాలజి (సంఘమును గూర్చిన శాస్త్రం):** పెంతెకొస్తు దినము నుండి సంఘము ఎత్తబడు వరకు యూదుడని, అన్యుడని ఏ బేధము లేకుండా ప్రభువైన యేసుక్రీస్తులో పిలువబడిన విశ్వాసుల సమూహము, మూల సూత్రాలు అభ్యసించుటలో వాక్య వ్యతిరేక విధానాలను విడనాడి, ముంచుడు(నీళ్ళలో) బాప్తిస్మం, ప్రభువు బల్ల మరియు సర్వలోకానికి సువార్త ప్రకటించుట అను ఆజ్ఞలను అనుసరించుచూ నడుచుకొందురు.

**10)ఎస్కటాలజి (కడవరికాల సంగతులను గూర్చిన శాస్త్రం):** క్రీస్తు యొక్క రెండవ రాకడ వెయ్యేళ్ళ పాలనకు ముందు, ఆకస్మికముగా సంఘము ఎత్తబడుట శ్రమల కాలానికి ముందు జరుగును. మృతుల పునరుద్ధానం,రక్షింపబడిన వారికి శాశ్వత ఆనందం పరలోకంలో మరియు రక్షించబడని వారికి శిక్ష నరకంలో ఉంటుంది.

# 1) థియాలజి (దేవునిని గూర్చిన శాస్త్రం)

**ఉపోద్ఘాతం:** దైవ త్రిత్వంలో (ఏకమైయున్న) తండ్రి, కుమార,పరిశుద్ధాత్మల యొక్క నిత్యత్వము,సమానత్వము, స్వభావత్వము మరియు ఔన్నత్యమును గూర్చి ఈ శాస్త్రం వివరించును. వాస్తవానికి దేవుడు అనే పదం నిర్వచించలేనిది. అయితే దేవుడు అనే పదాన్ని ఇలా వివరించెను(లేదా)నిర్వచించెను.

దేవుడు: ఆత్మయైయున్నాడు,అనంతుడు,నిత్యుడు,మారనివాడు,జ్ఞానవంతుడు,పరిశుద్ధుడు, నీతిమంతుడు,మంచివాడు,సత్యవంతుడు......మొదలగునవి.

**I) దేవుని గూర్చిన జ్ఞానం:** దేవునిని తెలుసుకోగలమా ? (లేక) దేవుడు తెలియబడగలడా?

జవాబు:అవును.అ.కా.(17:23-27)

దేవుడు తన ప్రజలకు తనను తాను రెండు విధాలుగా ప్రత్యక్షపరచుకున్నాడు. అవి

**1) సాదారణ ప్రత్యక్షత:** అందరికీ,అన్ని సమయాల్లో,అన్ని స్థలాల్లో.

a) సృష్టి ద్వారా-(కీర్తన 19:1-6),(రోమా:1:18-21), b) మనస్సాక్షి ద్వారా-(రోమా:2:14,15)

c) చరిత్ర ద్వారా-(దానియేలు 2:21),అ.కా.(17:25,26)

**2) అసాదారణ ప్రత్యక్షత:** నిర్ధిష్ట వ్యక్తులకు, నిర్ధిష్ట సమయాల్లో. ఇప్పుడైతే కేవలం దేవుని యొక్క వాక్యం ద్వారా మాత్రమే.

a) కలలు-(ఆది 20:3,6) b) దర్శనాలు-(యెషయా 1:1) c) తియోఫనీస్ -(ఆది.16:7-14)

d) దేవదూతలు-(లూకా.2:10,11) e) ప్రవక్తలు-(జెకర్యా.1:1)

f) యేసుక్రీస్తు-(యోహాను.1:14,18),(5:36,37),(14:16) g) బైబిల్-(హెబ్రీ.1:1),(2పేతురు.1:21)

**II)**

**దేవుని యొక్క ఉనికి:** బైబిల్ దేవుడు ఉన్నాడని నిరూపించుటకు ప్రయత్నించదు. కానీ దేవునితోనే మొదలవుతుంది. దేవునికి ఆయన ప్రజలచే ఇవ్వబడిన పేర్లను, వాటి యొక్క అర్థాలను తెలుసుకొనుట ద్వారా ఆయన ఏమైయున్నాడో, ఆయన యొక్క వ్యక్తిత్వం మరియు ఔన్నత్యం తెలుసుకోగలం.

**దేవుని యొక్క పేర్లు : (1) ఎలోహిం:-** ఈ పేరు దేవుని యొక్క దైవత్వమును సూచిస్తుంది. పాతనిబంధనలో 2570 సార్లు కనిపిస్తుంది. దేవుని యొక్క ఔన్నత్యం, గొప్పతనము, శక్తి,తిరుగులేని నాయకత్వంను ఈ పదం సూచిస్తుంది. ఎలోహిం బహువచన పదమైయున్నది. అనగా త్రిత్వము అయిన దేవునికి చెందినది. ఈ పేరు దేవుని యొక్క సార్వభౌమత్వము (వేటికి దేవుడైయున్నాడో)కు సంబందించినది-(యెషయా.54:5),(యిర్మియా.32:27),(నెహెమ్యా 2:4),(ద్వితి.10:17)

దేవుని పనియైన సృష్టికి సంబందించినది-(ఆది. 1:1),(యెషయా.45:18),(యోనా.1:9)

దేవుని యొక్క తీర్పుకు సంబందించినది- (కీర్తన 50:6)(58:11)

దేవుని యొక్క మహత్మ్యమునకు సంబందించినది - (ద్వితి. 5:23),(8:15),(కీర్తన.68:7)

**ఎలోహిం యొక్కజంటపదాలు**(compound Names of Elohim):-

1.El-Shaddai(ఎల్-షడ్డాయ్) = సర్వశక్తిగల దేవుడు.(ఆది.17:1),(28:3),(35:11),(నిర్గమ.6:3)

2.El- Elyon (ఎల్-ఎల్యాన్) = మహోన్నతుడైన దేవుడు.(యెషయా.14:14),(దానియేలు.7:18)

3.El- Olam (ఎల్-ఒలామ్) = నిత్యుడైన దేవుడు.(ఆది.21:33),(కీర్తన:100:5),(103:17)

4.El- Roi (ఎల్-రాయ్) = చూచుచున్న దేవుడు.(ఆది.16:13)

**(2) యాహ్వే:-** ప్రభువు (LORD) అని అర్థం కల్గిన ఈ పేరు పాత నిబంధనలో 5321 సార్లు కనిపిస్తుంది.

దీని యొక్క మూలపదం 'హవ' అనగా స్వయంభవుడు. హవ్వ, నోవహు, అబ్రహాము ఈ పేరు ఉపయోగించారు. (ఆది.4:1),(9:26),(12:8). ఈ పేరు యొక్క విశిష్టత మోషేకు తెలియజేయబడింది-

నేను ఉన్నవాడను.(నిర్గమ.3:14). ఈ పేరును సామాన్య ప్రజలు ఉచ్చరించుటకు భయపడేవారు. కేవలం యాజకులు మాత్రమే తమను తాము శుద్ధి చేసుకొని ఎంతో భయభక్తులతో, భక్తి శ్రద్ధలతో ఈ నామం పలికేవారు.

**(3) అడొనాయ్:** ఈ పదం కూడా ఎలోహిం వలే అర్థమిస్తున్నది.క్రొత్త నిబంధనలో ప్రభువు అనే పదమును సూచిస్తున్నది. (యెహోషువ.5:14),(1 సమూయేలు.1:15),(ఆది.19:2,40:1)

**(4) దేవుడు:** ఎలోహిం అనే పదానికి భాషాంతరముగా ఈ పదం ఉన్నది. పరిశుద్ధుడైన,సత్యవంతుడైన,సర్వజ్ఞానియైన, ఏకైక నిజ దేవుడు.(రోమా.3:30,16:27),(మత్తయి.23:9),(1తిమోతి. 1:17),(యోహాను.17:3),(ప్రకటన.15:4)
సృష్టికర్త మరియు రక్షకుడైయున్నాడు.(యోహాను.3:16),(1తిమోతి.1:1, 2:3),(తీతుకు.1:3)

**(5) ప్రభువు:**ఈ పదం అధికారం.ఔన్నత్యం సూచిస్తుంది. క్రొత్త నిబంధనలో 717 సార్లు కనిపిస్తుంది. నాధా-(లూకా.2:29), (అ.కా.4:24)

**(6) తండ్రి**: ప్రతి వ్యక్తికి తండ్రియై యున్నాడు.క్రొత్త నిబంధనలో 245 సార్లు కనిపిస్తుంది.
(ఎఫెసి.1:2),(1 థెస్స.1:1)

## III) దేవుని యొక్క స్వభావం మరియు లక్షణాలు:

### A) దేవుని యొక్క సహజ లక్షణాలు:

1) సర్వశక్తిమంతుడు-(ఆది.17:1),(లూకా.1:37)
2) సర్వజ్ఞాని-(కీర్తన.139),(147:5)
3) సర్వవ్యాప్తి- (139:7-10)

### B) దేవుని యొక్క నైతిక లక్షణాలు:

1) నీతిమంతుడు-(రోమా.3:26),(ఫిలిప్పీ.3:9)
2) మంచితనము-(మత్తయి.19:17) (3) పరిశుద్ధత- (1 పేతురు.1:16)
4) స్వతంత్రుడు-(యెషయా.40:13,14) 5) మార్పులేనివాడు-(మలాకీ.3:6)
6) ప్రేమ గలవాడు- (1 యోహాను.4:8) 7) ఐక్యత గలవాడు-(ఎఫెసి.4:6),(1 కొరింథీ.8:6),
5) సత్యవంతుడు - (యోహాను.17:3)

## IV) దైవ త్రిత్వం:

త్రిత్వం అనే పదం బైబిల్‌లో లేనప్పటికి వాక్యానుసారమైనదైయుండి ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది.
దేవుని గూర్చిన శాస్త్రంలో విశిష్ట స్థానం సంపాదించున్నది. మొట్టమొదటగా త్రిత్వం అనే పదాన్ని టెర్టుల్నియన్ అనే చర్చి ఫాదర్ ప్రయోగించాడు.
దైవత్రిత్వం యొక్క నిర్వచనం: దేవుడు ఒక్కడే ,కానీ ముగ్గురు మూర్తులు ఒక్క దేవునిలోనే మూర్తీభవించారని చెప్పేదే దైవ త్రిత్వ సిద్ధాంతం.

### యాహ్వే యొక్క జంటపదాలు (Compound Names of YAHWEH):

**అర్థం:-** ముగ్గురు వ్యక్తులు ఒక్కరిగా ఐక్యంగా కలసి ఉన్నారు. "Three are one" and "Three are in Union".దీన్ని 150 మంది ఆర్థడక్స్ బిషప్స్ ప్రాతినిధ్యం వహించిన కౌన్సిల్ ఆఫ్ కాన్‌స్టాంటినోపుల్ చే ఆమోదించబడినది.

| Compound Name | పేరు: | అర్ధము | వాక్యభాగం |
|---|---|---|---|
| Yahweh-Jireh | యెహోవా-జైర | అనుగ్రహించును | ఆది (22:14) |
| Yahweh-Nissi | యెహోవా-నిస్సి | ధ్వజము | నిర్గమ (17:15) |
| Yahweh-Shalom | యెహోవా-షాలోం | శాంతి సమాధానకర్త | న్యాయాది. (6:24) |
| Yahweh-Sabbath | యెహోవా-సబ్బాత్ | సైన్యములకధిపతి | 1 సమూ. (1:3) |
| Yahweh-Maccaddesheem | యెహోవా-మక్కాదేషిమ్ | పరిశుద్ధుడు | యెష.6:3 |
| Yahweh-Roi | యెహోవా-రాయ్ | కాపరి | కీర్తన (23:1) |
| Yahweh-Tsidkenu | యెహోవా-ట్సిద్కెను | నీతి | యిర్మియా (23:6) |
| Yahweh-Rophika | యెహోవా-రోఫికా | స్వస్థత | నిర్గమ (15:26) |
| Yahweh-Shamma | యెహోవా-షమ్మా | యెహోవా అక్కడున్నాడు | యెహెజ్కేలు (48:35) |
| Yahweh-Elohim | యెహోవా-ఎలోహిం | ఇశ్రాయేలు యొక్క దేవుడు | న్యాయాది. (5:3) |

తండ్రియైన దేవుడు- ప్రవక్తల ద్వారా మాట్లాడెను.
కుమారుడైన దేవుడు- తన జీవితం ద్వారా మాట్లాడెను.
పరిశుద్ధాత్మ దేవుడు- తన కార్యాల ద్వారా మాట్లాడెను.
పాత నిబంధనలో త్రిత్వం అంతర్లీనంగా ఉంటే క్రొత్త నిబంధనలో బాహాటంగా కనిపిస్తుంది.
మన రక్షణ కార్యంలో దైవ త్రిత్వం యొక్క పాత్ర:1 పేతురు(1:1,2)

**V)దైవత్రిత్వంలో ఏకత్వం:-** ఆది(1:1, 27:27),మత్తయి(3:13-17,28:19), అ.కా.(2:32,33), 2కొరింథీ(13:14), 1 పేతురు(1:1,2)

1) యెహోవాయే దేవుడు:(ద్వితీ.6:4, 4:35),(నిర్గమ.20:3)

2) యేసుక్రీస్తు దేవుడు:(అ.కా.10:36),(యోహాను.10:30,8:58,20:28)

3)పరిశుద్ధాత్మ దేవుడు: (అ.కా.5:3,4), 1 కొరింథీ(3:16,17)(6:19,20)

**ముగింపు(లేదా) సారాంశం:** ప్రతి నిజ క్రైస్తవుడు తండ్రి అయిన దేవుని చేత ఎన్నుకొనబడినాడని,కుమారుడైన దేవుని రక్తం మూలంగా విమోచించబడినాడని, పరిశుద్ధాత్ముడైన దేవుని వలన పవిత్రపరచబడుచున్నాడని దైవ త్రిత్వ సిద్ధాంతం ద్వారా నేర్చుకొనగలము.

# 2) క్రిష్టాలజి (క్రీస్తును గూర్చిన శాస్త్రం)

**ఉపోద్ఘాతం:-** ప్రభువైన యేసుక్రీస్తు పరిపూర్ణ దైవత్వం,నిత్యత్వం ముఖ్యాంశంగా-ఆయన కన్యకకు జన్మించుట ద్వారా శరీర మును దాల్చుట, సంపూర్ణమైన పరిశుద్ధ జీవితం, పాపికి ప్రతినిధిగా పాప పరిహార మరణం, శరీర పునరుద్ధానం,పరలోకానికి ఆరోహణం,తద్వారా మానవాళికి రక్షకునిగా,ప్రభువుగా ఆయన యొక్క ప్రత్యేకతలు ఈ శాస్త్రం వివరించును.

మనుష్యకుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారు? మత్తయి(16:13)

క్రీస్తును గూర్చి మీకేమి తోచుచున్నది? మత్తయి(22:42)

క్రీస్తనబడిన యేసును ఏమి చేతును? మత్తయి(27:22)

పై ప్రశ్నలు యేసును గూర్చి తెలుసుకొనుటకు,పరిశోధించుటకు కారణమైతే,వాటికి జవాబులను క్రీస్తుశాస్త్రముకు మూల వాక్యమైన ఫిలిప్పీ(2:5-11) లో చూడగలం.

### I) క్రీస్తుకు పుట్టకమునుపే ఉనికి ఉంది(Pre-Existence of Christ):-

1. అబ్రహాము పుట్టకమునుపే నేను ఉన్నాను -(యోహాను.8:58),(నిర్గమ.3:14)
2. పరలోకము నుండి దిగివచ్చిన మనుష్యకుమారుడు - (యోహాను.3:13)
3. ఆదియందు ఉన్న దేవుడు శరీరధారిగా..మన మధ్య నివశించెను -(యోహాను.1:1,14),(10:30)
4. క్రీస్తు యొక్క నిత్యత్వము -(హెబ్రీ.1:8),(యోహాను.12:41),(మీకా5:2).
5. క్రీస్తు అన్నింటికంటే ముందున్నవాడు, సర్వము ఆయన ద్వారా సృజింపబడెను-(కొలస్స1:17),(2:9)

### II) క్రీస్తు శరీరమును దాల్చుట(Incarnation of Christ):-(యోహాను.1:1,14),(ఫిలిప్పీ.2:5-11)

**నిర్వచనం:-** యేసుక్రీస్తు శరీరధారిగా ఈ లోకంలో జన్మించుట అనగా ఆయన యొక్క దైవత్వంతో పాటు, కన్యకు జన్మించుట ద్వారా మానవ శరీరమును(మానవత్వం) అదనంగా తీసుకొని ముందు నుండి ఉన్న దైవత్వంతో పాటు, పరిశుద్ధమైన శరీరంతో ఎప్పటికీ నిలిచి ఉండును.(ఇన్‌కార్‌నేషన్ అనే పదం బైబిల్‌లో లేనప్పటికీ,ఇది వాక్యానుసారమైనది)

#### A) శరీర ధారణ యొక్క ఉద్దేశ్యము(Purpose of Incarnation of Christ):-

1) తండ్రిని బయలుపరచుటకు -(యోహాను.1:18)
2) మన జీవితాలకు మాదిరి అనుగ్రహించుటకు -(1పేతురు.2:21)
3) అపవాది క్రియలను లయపరచుటకు -(1యోహాను.3:8)
4) పాపానికి సరైన (సఫలమైన) బలినర్పించుటకు -(హెబ్రీ.10:1-10)
5) దావీదు నిబంధనను నెరవేర్చుటకు -(లూకా.1:31-33)
6) ప్రధాన యాజకునిగా ఉండుట -(హెబ్రీ.4:14-16)

#### B)యేసుక్రీస్తు యొక్క కార్యాలు (Works of Christ):-

1) పాపమును క్షమించును -(మత్తయి.1:21)
2) జీవము నిచ్చును -(యోహాను.5:21)
3) పునరుద్ధానం దయ చేయును -(యోహాను.11:25,43)
4) తీర్పు తీర్చును - (యోహాను.5:22)
5) సమస్తమును నిర్వహించును - (హెబ్రీ.1:3)
6) ఆరాధనను స్వీకరించును - (మత్తయి.4:10),(ద్వితి.6:13)

#### C) యేసుక్రీస్తు యొక్క పేర్లు (Names of Christ):-

1)దేవుడు -(హెబ్రీ.1:8,9),(యోహాను.20:28),(1:1)
2)ప్రభువు -(లూకా1:76-79),(రోమా 10:13),(మలాకీ.3:1),(యోవేలు.2:32)
3)దేవుని కుమారుడు -(యోహాను.3:16),(5:25),(10:30),(14:9)
4)మనుష్య కుమారుడు -(ఫిలిప్పీ.2:5-8),(మత్తయి.16:13),(8:20)

## III) యేసుక్రీస్తు 100% దైవత్వం & 100% మానవత్వం: ( Diety & Humanity of Christ ):-

### A) యేసుక్రీస్తు యొక్క దైవత్వం ( Diety of Christ ):-

(1)నిత్యత్వం గలవాడు-(యోహాను.8:58) (2)సర్వవ్యాప్తి-(మత్తయి.18:20; యోహాను.3:13)
(3)సర్వజ్ఞాని(మత్తయి.16:21; యోహాను.1:48) (4)సర్వశక్తిమంతుడు-(ప్రకటన.1:8; మత్తయి.28:20)
(5)మార్పులేనివాడు- (హెబ్రీ.13:8)

**ముగింపు:** దేవత్వం యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివశించుచున్నది-(కొలస్సి.2:9)

### B) యేసుక్రీస్తు యొక్క మానవత్వం ( Humanity of Christ):-

1) యేసుక్రీస్తు శరీరం, ప్రాణం/ఆత్మ కలిగి ఉన్నాడు (యోహాను.1:14; 19:30,35)
2) యేసుక్రీస్తు అనేకులచే యూదుడని, నజరేయుడని గుర్తించబడెను.(యోహాను.4:9;19:19)
3) యేసుక్రీస్తు వడ్రంగి పని చేశాడు, సోదరసోదరీమణులున్నారు (మత్తయి.13:55)
4) యేసుక్రీస్తు తన శరీరమందు గొప్ప శ్రమ,మరణం అనుభవించెను (యోహాను.19:1,18)
5) యేసుక్రీస్తు దప్పిగొనెను, ఆకలిగొనెను, భుజించెను (యోహాను.19:28),(మత్తయి.4:2)(లూకా.24:42)
6) యేసు కన్నీళ్ళు విడిచెను (యోహాను.11:35)
7) యేసుక్రీస్తు ప్రేమ,కనికరం చూపెను. (మత్తయి.9:36;మార్కు.10:21)
8) మనుష్యకుమారుడని 8 సార్లు పిలువబడెను. (మత్తయి.8:20)
9) పౌలు, యేసును నరుడని సంభోధించెను (1తిమోతి2:5)
10) యేసుక్రీస్తు వయస్సునందును, జ్ఞానమందును,
మనుష్యుల దయయందును, దేవుని దయయందును వర్ధిల్లుచుండెను.(లూకా.2:52)

## IV) యేసుక్రీస్తు -ప్రవక్త, యాజకుడు, రాజు.(Christ as Prophet, Priest and King):-

ప్రవక్తగా క్రీస్తు -(మార్కు.1:21;4:1; యెషయా.61:1)
యాజకుడుగా క్రీస్తు -(హెబ్రీ.5:6-10; 7:24,27; 10:12),(6:20; కీర్తన.110:4)
రాజుగా క్రీస్తు -(కీర్తన2:6; 110:1,2; ఆది.49:10; 2 సమూయేలు.7:16)

**ముగింపు:** ఈ మూడు పనులకు (Offices ) క్రీస్తు ముగింపైయున్నాడు.

## V) ప్రస్తుతం యేసుయొక్క పరిచర్య (Present Ministry of Christ):-

1. సంఘమును కట్టుచున్నాడు -(మత్తయి.13:55;అ.కా.2:47)
2.సంఘమును పోషించి,సంరక్షించి,పరిశుద్ధపరచుచున్నాడు -(ఎఫెసి.5:25-27,29)
3.సంఘము కొరకు స్థలము సిద్ధపరచుచున్నాడు -(యోహాను.14:2)
4. పాపములు క్షమించుచున్నాడు, సహవాసం పునరుద్ధరించుచున్నాడు -(1 యోహాను.2:1)

## VI) భవిష్యత్తులో యేసు యొక్క పరిచర్య (Future Ministry of Christ):-

1) సంఘం యొక్క శుభప్రదమైన నిరీక్షణ -(1 కొరింథీ.15:51-58; తీతుకు2:13)
2) తన ప్రజలైన ఇశ్రాయేలీయులను రక్షించును -(రోమా.11:26)
3) రాజుగా వెయ్యేళ్ళ పరిపాలన -(ప్రకటన.20:2-7)

## VII) యేసుక్రీస్తు మరణం,పునరుద్ధానం,ఆరోహణం,రెండవ రాకడ:

క్రీస్తు మరణం:(మత్తయి.20:28), క్రీస్తు పునరుద్ధానం:(లూకా.24:46; అ.కా.1:3)క్రీస్తు ఆరోహణం:(అ.కా.1:9; లూకా.24:51)

క్రీస్తు రెండవరాకడ: **మొదటిభాగం.** 1కొరింధీ 15:51-53; **రెండవభాగం.** మత్తయి.24:29,30.

యేసుక్రీస్తు అందరికీ ప్రభువైయున్నాడు(అ.కా.10:36)

యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు.(రోమా.10:9). దేవుని కుమారునికి(యేసుకు) విధేయుడు కానివాడు జీవము చూడడు కాని దేవుని ఉగ్రత వాని మీద నిలిచియుండును.(యోహాను.3:36)

# 3) న్యూమటాలజి (పరిశుద్ధాత్మను గూర్చిన శాస్త్రం)

**ఉపోద్ఘాతం:-** పరిశుద్ధాత్మ యొక్క పరిపూర్ణ దైవత్వం మరియు వ్యక్తిత్వం,పరిశుద్ధాత్మ బాప్తిస్మం, అంత:నివాసం, నూతన జన్మలో అభిషేకం,ముద్రించబడుట,పరిశుద్ధపరచబడుటకు, సేవ చేయుటకు ఆత్మనింపుదల యొక్క అవసరత మరియు నూతన పోకడలైన వాక్యానికి వ్యతిరేఖంగా మనుష్యులను ప్రేరేపించి రెచ్చగొట్టే విధానాలను పూర్తిగా విడిచిపెట్టుట మొదలగు విషయాలు పరిశుద్ధాత్మ శాస్త్రం వివరించును.

**I) పరిశుద్ధాత్మ సిద్ధాంతం యొక్క చరిత్ర( History of the Doctrine of Holy Spirit):**

మొదటి మూడు శతాబ్దాలలో, సంఘంలో పరిశుద్ధాత్మ అనుభవ జ్ఞానం ఉంది.కానీ సిద్ధాంతపరంగా పరిశుద్ధాత్మను గూర్చిన వేదాంత అభివృద్ధి లేదు. రాజైన కాన్స్టాంట్నోపుల్ కాలంలో (క్రీ.పూ.325-451) పరిశుద్ధాత్మను గూర్చిన వాక్యానుసారమైన సభ(లేదా) సమాలోచనలు జరిగిన తరువాత కొంతవరకు కొందరికి మాత్రమే సరియైన అవగాహన వచ్చింది. అందుకే......

**A) సంఘసంస్కరణ కాలానికి ముందు( Pre-Reformation Period,1100-1517 AD):-**

అనగా మధ్యయుగాన్ని ఆత్మీయ అంధకారం లేక వేదాంత విద్య లేని చీకటికాలం అంటారు.అయితే తరువాత కాలంలో అనగా....

**B)సంఘసంస్కరణ కాలం(Reformation Period,1517-1600 AD):-**

పరిశుద్ధాత్మ పరిచర్య గురించి ముఖ్యంగా పరిశుద్ధాత్మ ద్వారానే ఒక పాపి రక్షించబడునట్లు యేసునందు విశ్వాసముంచుననే విషయంపై గమనము ఇవ్వబడింది.

**C) సంఘసంస్కరణ తర్వాత కాలం(Post-Reformation Period,1600-1800 AD):-**

ఇక్కడ నుండి బైబిల్‌లోని క్రైస్తవ మూల సిద్ధాంతాలు అభివృద్ధి జరిగినది.

**D) ఆధునిక కాలం(Modern Times,1800-Present Time):-**

**నియో -ఆర్థొడాక్స్‌లు:** తండ్రి మరియు కుమారుని కంటే పరిశుద్ధాత్మను ఎక్కువగా లేక గొప్పగా చెప్పుతారు.

**నియో-లిబరల్స్:** పరిశుద్ధాత్మను,కుమారుని కాదని దేవుని ప్రేమను గూర్చి ఎక్కువగా చెబుతారు.

**పెంతెకోస్టల్స్:** దేవుని కృప యొక్క రెండవ పని పరిశుద్ధాత్మ బాప్తిస్మంగా చెబుతారు.

**సారాంశం:** ఇప్పటి సంఘానికి పరిశుద్ధాత్మ అనుభవం, సంఘ చరిత్ర ,వేదాంత విద్యాభివృద్ధి జరగటం వల్ల పరిశుద్ధాత్మను గూర్చిన స్పష్టమైన అవగాహన ఏర్పడింది.అయితే మొదటి శతాబ్ధం తరువాత సంఘ చరిత్రలో ఎక్కడా లేని పెంతెకోస్తు వారి వల్ల అర్థంలేని భాషలు మాట్లాడటం, మరలా 20 వ శతాబ్ధంలో పెంతెకోస్తు వారి వల్ల అర్థంలేని భాషల 'గలిబిలి' వచ్చింది. దీనివల్ల సంఘానికి మేలుకాక, కలవరమే కలుగుతుంది.

**II) పరిశుద్ధాత్మ యొక్క దైవత్వం(Diety of Holy Spirit):-** మత్తయి(28:19)

1) దేవుని ఆత్మగా చెప్పబడెను(1 యోహాను.4:3),(అ.కా.5:3,4,9) 2) క్రీస్తు ఆత్మగా చెప్పబడెను(రోమా.8:14,15)

3) దత్తపుత్రాత్మగా చెప్పబడెను(యోహాను.14:16),(రోమా.8:15) 4) ఆదరణ కర్తగా చెప్పబడెను(యోహాను.14:26)

**A ) పరిశుద్ధాత్ముడు తండ్రితో సమానము(Equal with Father):-**

| | |
|---|---|
| 1)సర్వశక్తిమంతుడు-(కీర్తన.139:7) | 2)సర్వజ్ఞాని-(1కొరింథీ.2:10,11) |
| 3)సర్వశక్తిమంతుడు-(ఆది.5:3,4),(యోబు.33:4) | 4) జ్ఞానవివేకములు గలవాడు-(యెషయా.40:13) |
| 5)జీవము గలవాడు(రోమా.8:2) | 6)సత్యవంతుడు(1 యోహాను 5:6,7) |

**B ) పరిశుద్ధాత్ముడు త్రిత్వంలోని ఇతర వ్యక్తులతో సమానంగా ఉన్నాడు(Co-Equal with Godhead):**

యెహోవాతో (అ.కా.28:25), (యెషయా.6:9),యేసుక్రీస్తుతో (మత్తయి.28:19)., పరిశుద్ధాత్మతో (అ.కా.5:3,4)

**III) పరిశుద్ధాత్మ దేవుని యొక్క పని(Work of Holy Spirit):**

| | |
|---|---|
| 1) పాపమును గూర్చి నీతిని గూర్చి ఒప్పింపజేయును | - (యోహను.16:8) |
| 2) నూతనంగా జన్మింపజేయును. | - (యోహను.3:6) |
| 3) సృష్టించును | - (ఆది.1:1) |

4) యేసు పుట్టుకలో పరిశుద్ధాత్ముని పాత్ర - (లూకా.1:35)

5) దేవుని వాక్యం వ్రాయుటలో ప్రేరేపణ కల్గించును. - (2 పేతురు 1:21)

6) ఆదరించును - (యోహను.14:6)

7) విజ్ఞాపన చేయును - (రోమా.8:26)

8) పరిశుద్ధపరచబడును - (2 థెస్స.2:13)

9) అడ్డగించును - (2థెస్స.2:6,7)

**IV) పరిశుద్ధాత్మ దేవుని యొక్క గుర్తులు(Symbols of Holyspirit):-**

1) గాలి-(అ.కా.2:1-2) 2)పావురం-మత్తయి(3:16), పరిశుద్ధత,నిష్కళ్మషం,ప్రేమ, కృప,సాత్వికం...సూచించును.

3) అగ్ని-(అ.కా.2:3),(నిర్గమ.3:2),శుభ్రపరచుట,పరిశుద్ధపరచుట,తీర్పును ....సూచించును.

4) నూనె-(లూకా.4:18),(అ.కా.10:38),(1 సమూయేలు.16:13),(లేవి.8:30),సిద్ధపరచుటను సూచించును.

5) జీవజలము-(యోహాను.4:14),ఆత్మీయ దాహం తీర్చి,హృదయం తెప్పరిల్లజేయును.

6) ముద్ర-(2కొరింథీ.1:22),(ఎఫెసి.1:13)(4:30),(యిర్మియా.32:10),భద్రత, నమ్మకం,యాజమాన్యమును సూచించును.

**V) పరిశుద్ధాత్మ బాప్తిస్మం(Baptism of the Holyspirit):-**

సంఘకాలంలో మాత్రమే (అ.కా.1:8).పాత నిబంధనలో చెప్పబడలేదు.

మత్తయి 3:11 లో బాప్తిస్మం గురించి ముందుగా చెప్పబడెను.

విశ్వాసులు ఒక్కసారి మాత్రమే పొందును-(1 కొరింథీ12:13).మరలా మరలా జరుగదు.

ఇది పరిశుద్ధాత్ముని కార్యం. హృదయంలో జరుగుతుంది, కానీ చూడలేము-(యోహాను.3:8)

**VI) పరిశుద్ధాత్మ దేవుని అంత:నివాసం(Indwelling of Holyspirit):-**ప్రపంచ వ్యాప్తంగా ప్రతి విశ్వాసిలో పరిశుద్ధాత్ముడు నివశించును.(రోమా.5:5, 8:9)

విశ్వాసులు పరిశుద్ధాత్మను స్వాస్థ్యముగా లోపల కలిగి ఉంటారు.(1కొరింథీ.6:19,20)

విశ్వాసిలో శాశ్వతంగా ఉండును. (యోహాను.14:16)

ఇది ఒక పాపి రక్షించబడిన వెంటనే జరుగుతుంది. (లూకా.19:9)

**VII) పరిశుద్ధాత్మ దేవుని అభిషేకం(Anointing of Holyspirit):-** విశ్వాసిలో పరిశుద్ధాత్ముడు అంత: నివాసం చేయటానికి అభిషేకం వేరుగా లేదు. రెండూ ఒకటే.ఒకేసారి జరుగును.(1కొరింథీ.1:21),(1 యోహాను.)

**VIII) పరిశుద్ధాత్మ దేవుని యొక్క ముద్ర:** ఎఫెసి1:13,4:30, 2 కొరింథీ(1:22)

ఇది విశ్వాసులందరికి చెందినది. క్రీస్తుతో విశ్వాసి యొక్క సంభంధమును సూచిస్తుంది.

ఈ ముద్ర విశ్వాసికి భద్రత,క్షేమం,అధికారం,నమ్మకం, యాజమాన్యానికి గుర్తుగా ఉన్నది.

**IX) పరిశుద్ధాత్మ దేవుని యొక్క నింపుదల(Filling of Holyspirit):- ఎఫెసి(5:18)**

ఆత్మపూర్ణులై ఉండుడి.(ఎఫెసి.5:18).ఇది విశ్వాసిలో నిరంతర ప్రక్రియగా ఉన్నది.

దేవుని వాక్యంతో నింపబడుట ద్వారా జరుగుతుంది.(కొలస్స.3:16)

**అర్థం:-** పరిశుద్ధాత్మునికి పూర్తిగా లోబడి, ఆయన యొక్క అధికారానికి అప్పగించుకొనుట.(సామె.3:5,6)

ఎలా తెలుస్తుంది. పాటలు పాడుచు దేవుని స్తుతించుట ద్వారా,కృతజ్ఞతలు చెల్లించుట ద్వారా, దేవునితోనూ, తోటి విశ్వాసులతోను ఆత్మీయ సహవాసం చేయుట ద్వారా.(ఎఫెసి.5:19,20)

**X) పరిశుద్ధాత్మ దేవునికి వ్యతిరేఖంగా చేసే పాపం(Sin against Holyspirit):-**

1) పరిశుద్ధాత్మను దు:ఖపరచడం -(ఎఫెసి.4:30,అ.కా.5:3,4,9)

2) ఆత్మను ఆర్పటం -(1థెస్స.5:19)

3) ఆత్మ విషయమైన దూషణ -(మత్తయి.12:31,32)

**పరిష్కారం:** చేసిన తప్పును ఒప్పుకో,సత్యాన్ని గ్రహించు -(కీర్తన.32:5)

**XI) పరిశుద్ధాత్మ వరాలు (Gifts of Holyspirit)**:-(1 కొరింథీ.12:8-10),(రోమా.12:6-8),(ఎఫెసి.4:13)

సంఘంలోని ప్రతి విశ్వాసికి కొన్ని పరిశుద్ధాత్మ వరాలు దేవుని ద్వారా ఇవ్వబడ్డాయి. వాటిని తెలుసుకొని, ప్రజ్వలింపజేసి(అభ్యాసం),క్రీస్తు శరీరం(సంఘం) క్షేమాభివృద్ధి చెందుటకు, పరిచర్య ధర్మము జరిగించుటకు ఉపయోగించాలి. అప్పుడు దేవుడిచ్చే ఆశార్వాదాలకు (లేదా) బహుమానాలకు పాత్రులగుదురు.

# 4) ఆంత్రోపాలజి (మానవునిని గూర్చిన శాస్త్రం)

**ఉపోద్ఘాతం:** మానవ ఆవిర్భావం గురించి చరిత్రలో ఎన్నో కథలు, కల్పనలు,వాదనలు ఉన్నాయి.వాటిలో ప్రాముఖ్యమైనవి డార్విన్ మహాశయుని మానవ పరిణామ సిద్ధాంతం. ఇలా జరిగి ఉండొచ్చు అని డార్విన్ ప్రతిపాదించిన ఊహాజనితమైన ఈ మానవ పరిణామ సిద్ధాంతం ఎంతో ప్రభావితంగా ప్రపంచమంతా చొచ్చుకుపోయి ,నేడు కేవలం అనేక అనుమానాలకు,అవమానాలకు,వాదనలకు,ప్రశ్నలకు వేదికగా నిలిచిపోయింది.

ఐతే మానవ చరిత్రలో ప్రతి ప్రశ్నకు జవాబునిచ్చే బైబిల్, మానవ సృష్టిని కూడా వివరించి,అనేక ఋజువులకు వేదికగా ఈ సృష్టిలోనే దేవుని మహత్తరమైన సృష్టిగా నిలిచిపోయింది.

**I) బైబిల్ మరియు ఆరంభాలు(The Bible and Origins):-** బైబిల్ ఒక పాఠ్యపుస్తకం కాదు.కానీ సైన్సుకు సంభందించిన వాస్తవాలను బయలు పరుస్తుంది.బైబిల్ ఆరంభం గురించి తెలుసుకోవాలని ఉవ్విళ్ళూరుతున్న ప్రశ్నలకు జవాబు ఇవ్వదు. కానీ బైబిల్ ఆరంభం గురించి మనకు బయలు పరిచే విషయాలు ఎంత జ్ఞానయుక్తమైనవో అంతే సత్యవంతమైనవి.

**A) దేవుడు ఏవిధముగా ఈ ప్రపంచమును సృజించెను/ నిర్మించెను(How God Created the World):-**

సృష్టి యొక్క దేవుడు- ఆది,(1:1)

ఎలోహిమ్: బలవంతుడు, సర్వశక్తిమంతుడు, సర్వోన్నతుడు(సార్వభౌముడు) అనగా ఈ అర్ధములు దేవునికి సృష్టించే సామర్ధ్యము ఉన్నదని తెలియజేయుచున్నవి.

క్రియేషియో ఎక్స్ నిహిలో : అనగా ఏ పదార్ధం వాడకుండా శూన్యంలో నుండి పదార్ధాన్ని సృష్టించడం.

హెబ్రీ.11:3,ఆది.1:1,21,27.

సృష్టించిన సమయం: ఆదియందు(ఆది.1:1)

**B) మానవ సృష్టి గూర్చి బైబిల్ భోధ(Biblical Teaching about the Creation of Man):-**

1) దేవుడు మనిషిని సృజించెను -(ఆది.1:27,ద్వితి.4:32,యెషయా.45:12,1కొరింథీ.11:9)
2) దేవుడు మనిషిని నేల మంటితో సృజించెను -(ఆది.1:26,2:22,కీర్తన,100:3,1తిమోతి.2:13)
3) దేవుడు నరులను పురుషునిగాను, స్త్రీనిగాను సృజించెను-(ఆది.1:27,2:7)
4) దేవుడు మనిషిని శరీరంగాను మరియు ఆత్మగాను చేసెను- (ఆది.2:7)...నరుడు జీవాత్మ ఆయెను.
5) ఆదాము,హవ్వలు దేవునిచేత ఒక్కసారే సూటిగా. ప్రత్యేకంగా,వెంటనే చేయబడ్డారు.
6) దేవుడు నరుని సృష్టించుట ఆయన పూర్వ ఆలోచనయై యున్నది. అంతేకాని సృష్టి మొత్తాన్ని చేసి ఏదో వెలితిగా భావించి నరుని చేయలేదు- (ఆది.1:26)
7) నరుడు మన్ను నుండి సృజింపబడెను గనుక తిరిగి మన్నై పోవును -(ఆది.3:19,ప్రసంగి.12:7)
8) బైబిల్,మనిషి మాంసమును, జంతు మాంసమును విభేదించి చూస్తుంది -(1కొరింథీ.15:39)

**C) దీన్ని ఎలా నమ్మాలి(How to Believe this ):-**

1) ఈ సృష్టి క్రమాన్ని అర్ధంచేసుకొనుటకు బైబిల్ మూలాధారమైనది-(హెబ్రీ.11:1-3)
2) బైబిల్ దైవ ప్రేరేపితమైన(లేదా) దైవావేశం వల్ల కల్గిన దేవుని పరిశుద్ధ వాక్యం-(2పేతురు.1:21)
3) సైన్సు సహాయం చేయగలదు కానీ శాసించలేదు.
4) మానవ సృష్టిలో ఎటువంటి మార్పు జరుగలేదు-(ఆది.2:7)
5) సృష్టి దేవుని యొక్క వాస్తవమైన సంఘటనగా బైబిల్లో నమోదు చేయబడియున్నది-(నిర్గమ.20:9-11)
6) మొదట సృష్టింపబడిన ఆదాము నుండి సర్వమానవాళి జనియించినది-(ఆది.5 అధ్యాయము)

**D) పరిణామ వాదంతో సమస్యలు(Problem of Evolution Theory):-**

1) చారిత్రకమైన ప్రమాణాలు(లేదా) ఋజువులు లేవు.
2) పరివర్తన(లేదా) మార్పుతో వచ్చే సమస్యలు ప్రమాదకరమైనవి.
3) క్రొత్త జన్యువులు ఎక్కడ నుండి వస్తున్నాయి? (జవాబు లేదు)

4) నిజానికి మార్పు అనేది క్రొత్త జీవాన్ని తీసుకొస్తుందా? (లేదు).

**E) నరుడు సృజింపబడిన మాదిరి (లేదా) రూపము(Pattern of Man's Creation ):-**

దేవుడు మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము.(ఆది.1:26,27)

భాషాపరంగా ఈ రెండింటి యొక్క అర్థాల్లో చెప్పుకోదగ్గ భేదము ఏమీ లేదు.

'Tselem' యొక్క భావమునే 'Demuth'

కూడా తెలియజేస్తున్నది. ఈ రెండు పదాలు ఒక భావంతో మనిషిని దేవుని యొక్క ప్రతిబింబంగా సూచిస్తున్నది.

**ముగింపు(లేదా)సారాంశం:** నరులు దేవుని స్వరూపమందు, దేవుని పోలికలో చేయబడ్డారు. అనగా...

1) మనిషి- ఆత్మీయ,తెలివి,బుద్ధి, నైతికత,వివేకం,జ్ఞానం లతో పూర్తి మూర్తిమత్వంతో చేయబడ్డారు.

2) నూతన జన్మ పరిశుద్ధపరచబడుట,ద్వారా విశ్వాసి క్రీస్తు యొక్క సారూప్యంలోనికి మార్చబడుచున్నారు.

3) దేవుని స్వరూపము అనేది మానవ జాతిలో విశ్వవ్యాప్తయున్నది.

4) దేవుని స్వరూపము విషయమై మనుషుల్లో ఎటువంటి డిగ్రీ లేదు.

**II) మనిషి యొక్క భాగాలు(లేదా) లక్షణాలు(Nature of Man):-**

**1) ద్వైకొటమి( Dichotomous) సిద్ధాంతం:** అనగా మనిషి 2 భాగాలు కలిగి ఉన్నాడు.

**i)** శరీరం(మత్తయి.1:46,16:26), **ii)** ప్రాణం (లేక) ఆత్మ (1 కొరింధీ. 6:20,ప్రసంగి.12:7)

**2) త్రైకోటమి( Trichotomous) సిద్ధాంతం:**

**i)** శరీరం: ఈ లోకానికి సంభందించినది

**ii)** ప్రాణం: ఈ లోకానికి సంభందించినది

**iii)** ఆత్మ: దేవునికి సంభందించినది-(హెబ్రీ.4:12),(1 థెస్స. 5:23)

**3) బహుముఖ భాగాలు(Multi-faceted)**:- అనగా మనిషి అనేక భాగాలు కలిగి ఉన్నాడు.

1) శరీరం 2) ప్రాణం 3) ఆత్మ 4)హృదయం-(మత్తయి.15:19,20,రోమా.10:9,10.హెబ్రీ.4:7)

5) మనస్సాక్షి-(1తిమోతి.4:3,రోమా.2:15) 6) మనస్సు-(రోమా.1:28,ఎఫెసి.4:17,18)

విశ్వాసి మనస్సు-(రోమా.12:2) 7) చిత్తం-(ఎఫెసి.2:2,3),(రోమా.6:12,13)

**III) మనిషి యొక్క పతనం:** దీనిలో 3 భాగములు కలవు.

1) ఆదాము యొక్క పాపము వాస్తవికమైనది కాదు. కేవలం కథ మాత్రమే.

2) ఎటువంటి చారిత్రక ఆధారాలు లేవు.జరగిన కథ.(ఈ రెండూ కూడా తప్పే)

3) ఆదాము యొక్క పాపము సత్యమైనది.చారిత్రాత్మకమైనది-(1 కొరింథీ15:21,22),(1తిమోతి2:14),(రోమా.5:12-21)

**IV) పాపం మూడు విధాలుగా మనిషికి ప్రాప్తిస్తుంది.**

1) సంక్రమణ పాపం 2) ఆరోపిత పాపం 3) వ్యక్తిగత పాపం

| పాపముయొక్కరూపు | వాక్యభాగం | పాపమును పంపుట | పర్యవసానము | పరిష్కారము |
|---|---|---|---|---|
| సంక్రమణ పాపము | ఎఫెసి(2:3) | ఒక తరము నుండి మరొక తరముకు | ఆత్మీయ మరియు శారీరక మరణం | విమోచన పరిశుద్ధాత్మ వరాలు |
| ఆరోపిత పాపము | రోమా(5:2) | ఆదాము నుండి మనకు | ఆత్మీయ మరియు శారీరక మరణం | క్రీస్తు యొక్క నీతి ఆరోపించబడును. |
| వ్యక్తిగత పాపము | రోమా(3:23) 1యోహాను(1:9) | లేదు | సహవాసము పోతుంది | క్షమాపణ |

పాత నిబంధనలో: 1) తెలిసి చేసిన పాపము(మరణకరమైనది)-సంఖ్యా.(15:30,31)

2) తెలియక చేసిన పాపము(క్షమించదగినది)-లేవీ.(4:2,13 5:1-4)

క్రొత్త నిబంధనలో. 1) క్షమించరాని పాపము - మత్తయి(12:31,32)

2) మరణకరమైన పాపము - 1 యోహాను(5:16)

# 5) హమర్టియాలజి (పాపమును గూర్చిన శాస్త్రం)

**I) పాపం యొక్కనిర్వచనం:** 1) ఆజ్ఞాతిక్రమమే పాపము -(1 యోహాను.3:4,5:17)
2) సకల దుర్నీతి పాపము -(రోమా.14:23)
3) మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయకుండుట పాపము-(యాకోబు 4:17)
4) విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము.

చేయవలసినది చేయకపోయినా,చేయకూడనిది చేసినా రెండూ పాపమే.(**Commission & Ommission**)
పాత,క్రొత్త నిబంధనలలో పాపమును గూర్చిన ఆయా పదాలను పఠించుట ద్వారా పాపమనగా ఎట్టిదో మరియు దాని యొక్క రూపాలు తెలుసుకొనవచ్చును.

**A) పాత నిబంధన పదాలు:**

1) CHATA (522 times)-Moral,Criminal,idolatory
2) RA (444)- Breaking up/Ruin **(** ఆది.3:5**)**
3) PASH -To Rebel**(**యెషయా.1:2**)**
4) AWON-Infinity&Guilt **(** 1 సమూ.3:13**)**
5) SHAGAH-Go astry**(** సంఖ్యా.15:22**)**
6) ASHAM- Guilt before God **(** లేవి.4:13,5:2,3**)**
7) TAAH—Wonder away

**ముగింపు(లేదా)సారాంశం:**

1) పాపం అనేక రూపాలను కలిగి ఉంటున్నది.
2) పాపం దేవుని యొక్క ప్రమాణాలకు,ఆయనకు విధేయత చూపుటకు విరుద్ధంగా ఉన్నది.
3) పాపం దేవుని ప్రమాణాలను గైకొనకపోగా,తప్పుడు క్రియలను అవలంభించేదిగా ఉన్నది.

**B) క్రొత్తనిబంధన పదాలు:**

1) KAKOS=Bad( మార్కు.1:32, 1తిమోతి.6:10)
2) PONEROS=evil( మత్తయి.7:11)
3) ASABES=godless ( రోమా.4:5)
4) ENOCHOS=guilty(మత్తయి.5:21,22)
5) HAMARTIA=sin ( మత్తయి.1:21)
6) ADIKA=unrghteousness( రోమా.1:18)
7) ANOMOS=iniquity( మత్తయి.13:41)
8) PRABATES=Tranagresser( రోమా.2:23)
9) AGNOEIN=ignorent worship( అ.కా.17:23)
10) PLANAO=go astra(ప్రకటన.12:9)
11) PARATOMA=Falling away( గలతీ.6:1).
12) HYPOCRISIS=

**ముగింపు(లేదా)సారాంశం:**

1) పాపమును గూర్చి స్పష్టమైన అవగాహన వస్తుంది(లేదా)ఏర్పడుతుంది.
2) ప్రతిపాపం దేవుణ్ణి దిక్కరించేలా(లేదా)తిరుగుబాటు చేసేలా చేస్తుంది.
3) దుష్టత్వము వహించుట (లేదా)దాల్చుట నానావిధములైన అర్ధములు కలిగి ఉన్నది.
4) మనిషి యొక్కభాద్యత ఖచ్చితంగా,స్పష్టంగా అర్ధమైనది.

**II) పాపమును గురించి యేసు భోదించిన విషయాలు:-వ్యక్తిగత పాపాలు:**

1) దైవస్వాపహారము(లేదా)దైవద్రోహము-(మార్కు.11:15-18)
2) దైవ దూషణ-(మత్తయి.12:22-25)
3) వేషధారణ-(మత్తయి.23:1-36)
4) గర్వం -(మత్తయి.20:20-28)
5) దురాశ(లేదా) లోభత్వం-(లూకా.12:15)
6) కోపము-(మత్తయి.5:22)
7) వ్యర్ధమైన మాటలు-(మత్తయి.12:36)
8) దేవుని వాక్యమును మీరుట-(మత్తయి.15:3-6)
9) ప్రార్ధనాలోపం-(లూకా.18:1-8)
10) అడ్డుగా ఉండుట-(మత్తయి.18:6)
11) భాద్యతారాహిత్యం-(మత్తయి.25:14-30)
12) విశ్వాసలోపం

**A) పాపము యొక్క వివిధ తరగతులు:**

1) ధర్మశాస్త్రమును అతిక్రమించుట-(మార్కు.7:9-13)

2) బహిరంగ పాపాలు-(మత్తయి.7:1-5)

3) అంతరంగంలో తప్పుడు ఉద్దేశాలు-(లూకా.12:13-15)

4) కల్మషము(లేదా) అపరిశుద్ధత(పరిశయ్యులు,సద్దూకయ్యులు)-(మత్తయి.13:33)

**B) పాపానికి మూలం(Sources of Sin)**:- 1)సాతాను-(లూకా.10:18) 2) ఈ లోకం-(యోహాను.15:18,19) 3)హృదయం(లేదా) రక్తం-(మత్తయి.15:19)

**C) పాపం విశ్వవ్యాప్తమైనది(Universality of sin)**:-యేసుక్రీస్తు తప్ప అందరూ పాపులే-(రోమా.3:11,23)

**D) పాపం యొక్క పర్యవసానాలు(Consequences of Sin)**:- **It effects.......**

1) గమ్యం**(Destiny)**-(లూకా.12:20) 2)చిత్తం(అభీష్టం)**(Will)**-(యోహాను.8:44)

3) శరీరం**(Body)**-(యోహాను.5:14) 4) ఇతరులను**(Others)**-(లూకా.20:46,47)

**E) పాపానికి క్షమాపణ(Forgiveness of Sin)**:-**ఆధారం:** క్రీస్తు యొక్క మరణం-(మత్తయి.20:28)

ఫలితం: క్షమించబడినవారు,ఇతరులను క్షమించాలి.ఇదే ప్రభువు పరిచర్య యొక్క ముఖ్యాంశం-(లూకా.17:3,4)

**F) పాపం యొక్క గమ్యం(లేదా) లక్ష్యం మరియు ప్రభావం(Eschatology of Sin):-**

పాపం మనిషి యొక్క ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తుంది.

1) ఆలోచనా జ్ఞానం-(2కొరింథీ.4:4) 2) మనస్సాక్షి-(1 తిమోతి.4:2) 3)చిత్తం-(రోమా.1:28)

4) హృదయం-(ఎఫెసి.4:18) 5)మనిషి యొక్క మూర్తిమత్వాన్ని ప్రభావితం చేస్తుంది-(రోమా.1:18-3:20)

పాపము అంతర్జాతీయ వ్యవహారము-(మత్తయి.24:6,7), పాపము ఆధ్యాత్మిక వ్యవహారము-(మత్తయి.24:5,11,24)

పాపము వ్యక్తిగత వ్యవహారము-(మత్తయి.24:10,12)

**III) పాపం యొక్క సంక్రమణ(లేదా) ప్రాప్తము (Inheritance of Sin):-**

**నిర్వచనం:** మానవులందరూ ఈ లోకములో జన్మించిన స్థితియే పాపసంక్రమణగా చెప్పవచ్చును. ఆదాము యొక్క పాపము మానవుని యొక్కఅన్ని దృక్కోణాలను చెరిపివేసింది(లేదా) పాడుచేసింది.ఎఫెసి.(2:3),(కీర్తన.51:5)

**A) పూర్తి భ్రష్టత్వం(Total Depravity):-**

1) జ్ఞానం-(2 కొరింథీ.4:4) 2) మనస్సు-(రోమా.1:28) 3) బుద్ధి(తెలివి)-(ఎఫెసి.4:18)

4) భావం,మోహం, వ్యసనం-(రోమా.1:21) 5) అభీష్టం(చిత్తం)-(రోమా.6:20)

**B) పాప సంక్రమణ,శిక్షతో ముడిపడి ఉన్నది (Penalty Connected with Inherited Sin):-**

మన తల్లిదండ్రుల నుండి....(ఆదాము,హవ్వలు) పాపం మనకు సంక్రమించినది-(కీర్తన.51:5,రోమా.5:12)

ఆధ్యాత్మిక మరణం: ప్రస్తుత జీవితంలో దేవునితో సంభందం నుండి ఎడబాటు-(ఎఫెసి.2:1-3)

పాపము వలన వచ్చు జీతం మరణం-(రోమా.6:23)

**C) సంక్రమణ పాపం నుండి నివృత్తి(లేదా) పరిహారం(Remedy for Inherited Sin):-**

i) యేసునందు విశ్వాసం ద్వారా నూతన జీవితం-రోమా.(8:1),గలతీ.(5:24)

ii) పరిశుద్ధాత్మ అను బహుమానం-అ.కా.(2:38) iii)విమోచన-రోమా.(6:18)

**IV) పాపమును ఆరోపించుట (లేదా) మోపుట(Imputation of Sin):-**

Meaning : To attribute = adding to someone
To Reckon = in to other account
Invoivement = Not infuse but an act

అనగా ఒకని యొక్క పాపము మరొకనిపై ఆరోపించుట(లేక) మోపుట.ఒకని తప్పును మరొకని తప్పుగా పద్దులో జమ చేయుట (లేదా) లెక్కించుట- 1సమూ.22:15, 2సమూ.19:19, రోమా.5:13, ఫిలెమోను(18)

1) ఆదాము యొక్క పాపము మానవ జాతికి ఆరోపించుట-రోమా.5:12-21

2) మనిషి యొక్క పాపము క్రీస్తుకు ఆరోపించుట- 2కొరింథీ.5:19, 1 పేతురు.2:24

3) క్రీస్తు యొక్క నీతి విశ్వాసులకు ఆరోపించుట- 2 కొరింథీ.5:21

**V) ఎంత చెప్పినా విశ్వాసి మానక పాపం చేస్తు ఉంటే(Persistently Sinning Believer):-**

**A) శిక్ష(Punishment)**: 1) స్థానిక సంఘం నుండి బహిష్కరించుట(లేదా) వెలివేయుట-మత్తయి.(18:17)
2) శారీరక మరణం-1 కొరింథీ(11:30)

**B) పాపం చేయుటకు ఆటంకం(Prevention of Sin):**

1) దేవుని వాక్యం-కీర్తన(119:11) 2) క్రీస్తుయొక్క విజ్ఞాపణ-(హెబ్రీ.7:25) 3)పరిశుద్ధాత్మ అంత:నివాసం-(ఎఫెసి.1:13)

**VI) ఏదేనుతోట(Garden of Eden):-**

1) పాము(లేదా) సాతాను నిజం 2) ఆదాము మరియు హవ్వ నిజం 3) చెట్టు నిజం 4)పండు నిజం 5)శోధన నిజం 6) పాపంలో పడుట నిజం 7) పాపంలో నుండి విమోచించుటకు యేసు వచ్చెను నిజం 8) యేసు మన పాపముల కొరకు చనిపోయెను నిజం 9) యేసు త్వరగా వచ్చుచున్నాడు నిజం 10) యేసుని,నమ్ము రక్షణ పొందు.

# 6. సొటిరియాలజి (రక్షణను గూర్చిన శాస్త్రం)

**ఉపోద్ఘాతము:** ఈ లోకంలో జీవించే ప్రతి మనిషి ,ప్రతి దినం ఎన్నో అవసరతలు కలిగిఉన్నాడు. మనిషి యొక్క అవసరతల న్నింటిలో అత్యవసరమైనది రక్షణ. ఇది ఆధ్యాత్మికమైనది. అందుకే ఇంత గొప్ప రక్షణ నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము.

**క్రిష్టాలజీ:** యేసుక్రీస్తు ఏమి చేశాడు అనే విషయాలు భోదిస్తుంది.

1) నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటయు,ఆయన పనిని తుదముట్టించుటయు
నాకు ఆహారమైయున్నది-(యోహాను.4:24)

2) నేనునూ పనిచేయుచున్నాను-(యోహాను.5:17) 3)నీవు నాకిచ్చిన పనిని సంపూర్ణముగా నెరవేర్చితిని-(యోహాను.17:4)

**సొటిరియాలజి అనగా:** ఒక వ్యక్తిని ఆపదనుండి రక్షించుట అని సాదారణ అర్ధంగా చెప్పవచ్చు.
ఐతే రక్షణ విషయంలో ఒక పాపి నరకం నుండి కాపాడబడటంగా చెప్పవచ్చు.

**రక్షణ శాస్త్రం యొక్క పరిధి:** అపరాధం, శిక్ష, తీర్పు, కృప, ప్రత్యామ్నాయం, తృప్తి, ఆరోపణ, విడుదల, సమాధానము, ప్రాయశ్చిత్తం, మార్పు, పశ్చాత్తాపం, విశ్వాసం, క్షమాపణ, నూతనజన్మ,నీతిమంతులుగా తీర్చబడుట, పరిశుద్ధపరచబడుట, భద్రపరచబడుట(నిలకడ), మహిమపరచబడువరకు

## I ) పాపప్రాయశ్చిత్తం గురించి బైబిల్ భోద:(Scriptural Teaching on the Atonement):

**A)ప్రాయశ్చిత్తంలో ఇమిడియున్న అర్థాలు:1)ప్రాయశ్చిత్తం(Atonement):**పాపాన్నితొలగించి తిరిగి మనుష్యులను తనతో సరైన సంభందములోనికి తెచ్చుటకు దేవుడు ఏర్పరచిన పద్ధతే ప్రాయశ్చిత్తం-(1 యోహాను.2:2, 4:10)
పాపశిక్షను తప్పించుటకు పరిశుద్ధుడైన దేవుడు పాపాత్ముల పక్షంగా చేసిన
అర్పణగా చెప్పవచ్చు-(సంఖ్యా.15:30,31, లేవీ.4:1- 5:14)
దేవుని కృప,కరుణల మూలంగా తండ్రియైన దేవుడు, తన కుమారుడైన క్రీస్తు ద్వారా అందించిన
వరమే ప్రాయశ్చితము-(2 కొరింథీ.5:21, కొలస్సి.1:19-22, హెబ్రీ.10:3,4)

**2) తృప్తిపరచటం(Satisfaction):-**
యేసుక్రీస్తు తన జీవితం ద్వారా, మరణం ద్వారా తండ్రి యొక్క పరిశుద్ధమైన, నీతిమంతమైన,న్యాయమైన వ్యాజ్యములు నెరవేర్చినాడు.

యేసు మరణంలో :దేవుని యొక్క నీతిని నెరవేర్చాడు.
యేసు మరణంలో :పాపుల కొరకు ప్రాయశ్చిత్తం చేసెను.

**3) పాపపరిహారం(Expiation):-**యేసుక్రీస్తే మన పాపాలకు ప్రాయశ్చిత్తం,శాంతికరమైయున్నాడు-(1 యోహాను.2:2)

4) **సమాధానపరచుట(లేదా) ఐక్యపరచుట(Reconcilation):-** -(ఎఫెసి.2:13-16)

**5) ప్రత్యామ్నాయం(Substitution):-**
అనేకుల పాపాలకు బదులుగా,పరిశుద్ధుడైన యేసుక్రీస్తు ప్రాయశ్చిత్తంగా తన రక్తమును అర్పించెను.(మత్తయి.20:28, 26:28, రోమా.5:6,8,2కొరింథీ.5:14,గలతీ.3:13,14,హెబ్రీ.2:9,1పేతురు3:18)

**6) వెల చెల్లించుట(Ransom):-**
పాపపు చెర నుండి విడుదల చేయుటకు యేసు తన పరిశుద్ధ రక్తమును క్రయధనముగా (మూల్యంగా) చెల్లించెను-(మత్తయి.20:18, ఎఫెసి.1:7,హెబ్రీ.9:12)

**B)రక్షణకై దేవుని(త్రిత్వం) యొక్క ప్రణాళిక:**

తండ్రియైన దేవుడు :రక్షణ ప్రణాళిక చేసెను
కుమారుడైన దేవుడు :రక్షణ కార్యం జరిగించెను
పరిశుద్ధుడైన దేవుడు :రక్షణను ఒప్పింపజేసి, స్థిరపరచును.

**II)**TULIP: By Calvin in Synod of Dort,1618.

**1)**T for Total Depravity **(పూర్తి భ్రష్టత్వం) :** అనగా మనిషి తనను తాను రక్షించుకొనజాలని పరిస్థితిలో ఉన్నాడు.ఏ మంచి కార్యం చేసినా రక్షణ రాదు.(ఎఫెసి.2:4,5, కొలస్స.2:13-15)

**2)**U for Unconditional Election

**(షరతుల్లేని ఎన్నిక) :** ఒక పాపిని రక్షించుటకు దేవుడు ఎటువంటి షరతులను విధించలేదు మరియు పాపి యొక్క ఎటువంటి సహకారము కోరలేదు.(ఎఫెసి.1:4-7, రోమా.9:11-15)

**3)**L for Limited Atonement

**( ఏర్పరచబడిన వారికే పాపపరిహారం) :** ఒక పాపి రక్షించబడుట ఆకస్మికముగా జరిగేది కాదు. కానీ దేవుడు ముందుగానే తన కోసము నిర్ణయించుకొని... జగత్తు పునాది వేయబడక మునుపే క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.

క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తార్ధబలి,క్రయధనం ద్వారా తనవారిని విడిపించుట కొరకు దేవుడు ఉద్దేశించియున్నాడు-(యోహాను.1:29,3:16,6:37,14:15,17:9,రోమా.5:8,8:32, అ.కా.10:43,గలతీ.1:3,4, ఎఫెసి 5:25,1థెస్స.1:4,2 థెస్స.2:13,2 పేతురు.2:9)

**(4)** I for Irresistible

Grace**(అడ్డగింపశక్యముకాని కృప) :** పాపియైన మనిషి తనను తాను రక్షించుకోలేనప్పుడు, దేవుడు తన కృపను చూపాల్సి ఉంది. పాపి పొందనర్హుడుగా ఉన్ననూ దేవుడు తన ఇష్టాన్ని

బట్టి ఉదారంగా ఇచ్చే వరమే కృపగా చెప్పవచ్చు -(ఎఫెసి.2:8-9)

ఈ కృప దేవుడు ఏర్పరచుకున్న వారికే పరిమితం -యోహాను(6:65)

ఈ కృపను దేవుడు ఎన్నుకున్నవారెవరూ తిరస్కరించలేదు -యోహాను(6:44)

**దేవుని పిలుపు 2 రకములు:** (i) సాధారణమైనది(General )

(ii) సార్ధకమైనది(Special ) -(యోహాను.3:16,రోమా.8:30,11:29, 2తిమోతి.1:9, 1కొరింథీ.7:15-17)

దేవుని యొక్క కృప ఫలితమే పాపి యొక్క రక్షణ.

**(5)** P for Perseverance of Saints/ Eternal Security**(విశ్వాసి యొక్క స్థిరత్వం) :**

విశ్వాసులు నిత్యత్వం కొరకు రక్షింపబడ్డారు.(1పేతురు.1:5,హెబ్రీ.7:25,రోమా.8:32-39)

యేసునందు విశ్వాసముంచినవారు, నిత్యత్వము కొరకు ఆయనలో స్థిరంగా,నిలకడగా ఉండి భద్రపరచబడుదురు.

(యోహాను.6:37,39,44,45,65, 10:14,16, 11:51,52, 17:6,8,9,11,24)

(అ.కా.13:48, 18:10),(రోమా.8:29,30, 9:11,18,23, 10:20, 11:6,7),(ఎఫెసి.1:4,5),(2 థెస్స.2:13)

III) **మారుమనస్సు**(Conversion)**:-**

**నిర్వచనం:** ఒక పాపి మారుమనస్సు పొందటం అనగా తన వైపు నుండి,లోకం వైపు నుండి, పాపం నుండి విశ్వాసము, పశ్చాత్తాపము ద్వారా క్రీస్తు వైపు తిరగటం.

| | | |
|---|---|---|
| **అర్థం**: | మనస్సులో మార్పు(Change of mind ) | : మత్తయి(21:28,29) |
| | గుణములో మార్పు(Change of feelings) | : మత్తయి(18:13,15:21) |
| | ఉద్దేశ్యాలలో మార్పు(Change of Purpose ) | : లూకా(15:18,20) |
| | నడతలో మార్పు(Change of conduct) | : లూకా(19:1-10),అ.కా.(9:1-6,16:30-34) |

A)**పశ్చాత్తాపము:** పశ్చాత్తాపమనగా మనస్సులో ఏదో విచారం(లేదా)భావన కాదు.కానీ పాపి వ్యక్తిగతంగా తన పాపాల విషయమై హృదయంలోపూర్తిగా ఒప్పించబడి,బుద్ధి పూర్వకంగా విడిచిపెట్టాలి. (మార్కు.1:15,లూకా.13:2,అ.కా.17:30)

B) **విశ్వాసము**(Faith)**:-నిర్వచనం:**

పశ్చాత్తాపం దేవుని వైపు నడిపిస్తుంది.విశ్వాసం ప్రభువైన యేసుక్రీస్తు వైపు నడిపిస్తుంది.(యోహాను.10:30,అ.కా.20:21)

పశ్చాత్తాపం లేకుండా విశ్వాసం లేదు. విశ్వాసం లేకుండా విధేయత లేదు.(రోమా.6:16)
పశ్చాత్తాపం,విశ్వాసం ఈ రెండూ దేవుడిచ్చే బహుమానాలు.(అ.కా.5:31,11:18,ఎఫెసి.2:1,2)

IV) **తిరిగి జన్మించుట**(Regeneration)

**:-నిర్వచనం:** యేసునందు విశ్వాస ముంచుట ద్వారా దేవుడే ఒక పాపిని నూతన జన్మానుభవంలోనికి నడిపించును.
ఇది పరిశుద్ధాత్ముని క్రియ ద్వారా జరుగును.(యోహాను.1:12,13, 3:5,తీతుకు.3:5,1పేతురు 1:23-25),యాకోబు(1:18)

V)**నీతిమంతునిగా తీర్చబడుట**(Justification)**:- నిర్వచనం:**ఇది దేవుని యొక్క న్యాయపరమైన క్రియ.యేసునందు విశ్వాసముంచిన పాపి ఇక ఎన్నటికీ అపరాధిగా ఎంచబడక,శిక్షావిధి నుండి దాటి క్రీస్తునందు విమోచన ద్వారా ఉచితముగా నీతిమంతులుగా తీర్చబడుచున్నారు.(రోమా.3:23-25),దేవుని యొక్క నీతి మనిషికి ఆరోపించబడినది.

VI)**పరిశుద్ధపరచబడుట**(Sanctification)**:-నిర్వచనం:** పరిశుద్ధాత్ముడు,విశ్వాసిలో వాక్యము ద్వారా పనిచేసి,విశ్వాసిని పాపము నుండి,లోకమునుండి, సాతాను నుండి ప్రత్యేకించి పరిశుద్ధపరచును.
ఇది అనుదినం విశ్వాసి జీవితంలో జరిగే ప్రక్రియ.

**ముగింపు:** ఏ పాపము వల్ల మానవుడు దేవుని స్వరూపమును కోల్పోయెనో, ఆ పాపము నుండి యేసుక్రీస్తు నందు విశ్వాసము ద్వారా రక్షించబడి, తిరిగి దేవుని స్వరూపము(పోలిక)లోకి రూపాంతరం చెందాలని ఆ దేవుడు జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమ చేత క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.
(ఎఫెసి.1:4,5 1 కొరింథీ.15:49, ఫిలిప్పీ. 3:21, 1 యోహాను.3:1-3)

## 7. ఏంజిలాలజి(దేవదూతలను గూర్చిన శాస్త్రం)&డెమనాలజి(దురాత్మలను గూర్చిన శాస్త్రం)

**ఉపోద్ఘాతము:** దేవదూతలు-దేవుడు సృష్టించిన అసంఖ్యాకమైన పాప రహిత ,శక్తివంతమైన ఆత్మజీవులే కానీ సర్వశక్తులు కాదు. ఈ దూతలు తెలివి, వేగం కలిగి అత్యున్నతుడైన దేవునికి మహిమగల సేవకులుగాను,ఆయన విశ్వాసులకు సహాయకులుగాను ఉంటారు. వివిధ తరగతులుగా సృష్టించబడి, వారి నిజాయితీ పరిక్షింపబడగా తప్పినవారిని పడిపోయిన దేవదూతలుగా,మిగిలినవారు మంచి దూతలుగా ఉన్నారు. పడిపోయిన దూతలు తీర్పుతీర్చబడ్డారు.

**దూతల యొక్క ఉనికిని గూర్చిన వాస్తవాలు** (Facts of the existance of Angels):-

పాత నిబంధనలో : కీర్తన.68:17,104:4,దానియేలు.8:15-17.

క్రొత్త నిబంధనలో : మత్తయి13:41,18:10,26:53,మార్కు.8:38,13:32, యోహాను1:51,కొలస్స1:11

### I ) దూతల యొక్క లక్షణాలు(లేక) స్వభావం (The Nature of Angels):-

1) సృష్టింపబడిన జీవులు- కీర్తన.148:2-5,కొలస్స 1:16,1 పేతురు.3:22
2) నిత్యత్వం కలవి కావు. ఎందుకంటే వాటికి ప్రారంభం ఉంది. స్వయంభవులు కారు.ఎందుకంటే దేవునిపై ఆధారపడి ఉన్నాయి. పరిశుద్ధమైనవి. అయితే పరిమితులు ఉన్నాయి.
3) అదృశ్య రూపం గలవి. రక్తమాంసములు లేని జీవులు,వివాహం చేసుకొనజాలవు-(మత్తయి.22:30)
4) జ్ఞానము, చురుకుదనం కలిగి స్వేచ్ఛందంగా వ్యక్తిగత సేవకులుగా పని జరిగించును. (2 సమూ.14:20),(ప్రకటన.12:7,22:8,9)
5) దూతలకు మరణం లేదు. మానవాతీత జ్ఞానం గలవి-( 2 సమూ.14:17,20),(మత్తయి.24:36)
6) వేగం,శక్తి గలవి. అయితే వాటికి హద్దు ఉంది. సర్వశక్తి గలవి కావు- కీర్తన (103:20),మత్తయి28:3, 2పేతురు2:11,2 థెస్స.1:7,ప్రకటన:2:1-3,
7) దూతలు మహిమాన్వితమైన జీవులు- (లూకా9:26)
8) దూతలు వివిధ తరగతులు,వివిధ పనులు కలిగియున్నారు. ఉదాహరణకు: లూసీఫర్: క్వయర్ లీడర్-(యెహెజ్కేలు.28:13), గాబ్రియేలు:వార్తాహరుడు- (దాని.8:16 9:21) లూకా(1:19,26), మిఖాయేలు: యుద్ధశాలి-(దానియేలు.12:1,ప్రకటన.12:7)
9) దూతలు అసంఖ్యాకులుగా సృష్టించబడి, సమూహాలుగా ,సైన్యములుగా ఉన్నాయి- ప్రకటన.5:11,దానియేలు.7:10,ద్వితి.33:2,లూకా.20:36, 1 థెస్స.4:16, 1పేతురు. 3:22, కొలస్స.1:16, యూదా.9,1రాజులు.22:19,మత్తయి(25:41, 26:53),ప్రకటన.2:13.
10) దూతలు మిగిలిన హెూదాలు,యోగ్యతలు కలిగి ఉన్నాయి-(1 రాజులు.22:19, మత్తయి.25:41)

### II) దూతల యొక్క పరిచర్య(Ministry of Angels) :-

1)ప్రస్తుతం సంఘం భూమి మీద దేవున్ని ఆరాధించునట్లు, దేవదూతలు దేవుని సన్నిధిలో అనగా పరలోకంలో నిలబడి ఆయనను ఆరాధించును-(మత్తయి.18:10),హెబ్రీ.12:22, కీర్తన:89:7,
2)దేవుని పని(చేయుట) యందు ఆనందించును-(లూకా.15:10,యోబు.38:7)
3) దేవుని చిత్తమును జరిగించును-కీర్తన.(103:20)
4) దేశముల యొక్క వ్యవహారములు జరిగించుటలో దారి చూపును-(దానియేలు.10:10-14)
5) వ్యక్తిగతంగా విశ్వాసులను కాపాడును మరియు దారి చూపును-(అ.కా. 8:26,29),(హెబ్రీ.1:14), కీర్తన(91:11),దానియేలు(6:22).
6) దేవుని పిల్లలకు సేవచేయును,దేవుని సేవకులను కాపాడును,విడిపించును- (1 రాజులు.19:5-8),(దానియేలు.6:22),(ఆది.19:11),(మత్తయి.4:11),(లూకా.22:43),హెబ్రీ.1:14,అ.కా.5:19.
7) ప్రభువునందు నిద్రించిన దేవుని బిడ్డలను కాయును- (లూకా.16:22,24:22-24), యూదా(9)
8) యేసుక్రీస్తు రెండవరాకడలో ఆయనకు తోడుగా ఉండి, వెంటవచ్చును-(మత్తయి.25:31),(13:49)
9) శుభవార్తలను ప్రకటించును-(లూకా.1:11-19, 26-33, 2:9-14)

III) **సాతాను యొక్క అసలు స్థానం(పడద్రోయబడుటకు ముందు)**(Origional Position of Satan):-

1) దేవుడు సృష్టించిన జ్ఞానము గలిగిన వాటన్నింటిలో ఉన్నతమైన స్థానం ఇవ్వబడినది-(యెహెజ్కేలు28:12-16)

2) ప్రత్యేకమైన లక్షణాలు ,యోగ్యతలు కలిగి ఉన్నాడు-(యెహెజ్కేలు.28:14)

3) ఒక ప్రత్యేకమైన పని కొరకు అభిషేకించబడిన దూతగా చెప్పబడ్డాడు.

ఇచ్చిన అర్హతలు,ప్రత్యేకమైన లక్షణాలు ఉల్లంఘించి దేవుని రాజ్యము నుండి పడద్రోయబడిన సాతానుగా పిలువబడుతున్నాడు -(లూకా.10:18, మత్తయి.7:17,18)

A) **పడద్రోయబడుటకు కారణాలు**(Causes for fail):-

1) గర్వం- యెహెజ్కేలు(28:17),సామెతలు(16:18),1 తిమోతి(3:6)

2) తప్పుడు కోరిక (లేదా) ఆశ- యెషయా(14:12-14)

B) **సాతాను యొక్క ప్రస్తుత స్థానం: ప్రభుత్వం చేయు అధికారం**(Present Position of Satan):-.

1) వాయుమండల సంభందమైన అధిపతి-(ఎఫెసి2:2,6:12)

2) ఈ లోకాధికారి -(యోహాను.12:31,14:30,16:11)

3) ఈ యుగసంభందమైన దేవత- (2 కొరింథీ.4:4, రోమా.6:16)

| Name | Meaning | citation |
|---|---|---|
| Satan | Adversary | Mathew 4:10 |
| Devil | Slanderer | Mathew4:1 |
| Evilone | Intrinsically evil | John 17:15 |
| Great red dragon | Destructive Creature | Rev.12:3,7,9 |
| Serpant of old | Deceiver in Eden | Rev.12:9 |
| Abbadon | Destruction | Rev.9:11 |
| Appollyon | Destroyer | Rev.9:11 |
| Adversary | Opponent | 1 Peter 5:8 |
| Beelzebul | Lord of the fly | Mathew 12:24 |
| Belial | Worthless(Beliar) | 2corin.6:15 |
| God of this world | Contrlol Philosophy of world | 2 corin4:4 |
| Ruler of this world | Rules in world system | John 12:31 |
| Prince of the power of air | Control of unbelievers | Eph.2:2 |
| Enemy | Opponent | Mathew 13:28 |
| Tempter | Solicits people to Sin | Mathew 4:3 |
| Murderer | Leads people to eternal Death | John 8:44 |
| Liar | Perverts the Truth | John 8:44 |
| Accuser | Opposes believers before God | Rev.12:10 |

C) **ప్రస్తుతం సాతాను వశియించు స్థలం**(Present abode of Satan):-

సాతాను మరియు వాని యొక్క దూతలు ఇంకా నరకంలో పడద్రోయబడలేదు.కాని వాటి యొక్క మొదటి స్థాయి(లేదా) స్థానం కోల్పోయాయి. ప్రస్తుతం సాతానుడు ఒక స్థానానికి పరిమితం కాదు.

1) సాతానుకు పరలోకం వెళ్ళుటకు అధికారం ఉన్నది.-(యోబు.1:6,7 2:1,2),జెకర్యా(3:1)

2) సాతాను వాని దూతలు ఆకాశమండలంలో వశియించును- (ఎఫెసి.6:11,12)

3) సాతాను భూమిపై ఎంతో చురుకుగా పని కలిగి యున్నాడు-(యోబు.1:7, 1పేతురు. 5:8)

D) **సాతాను యొక్క భవిష్యత్తు(లేక) గమ్యస్థానం**(Future Destiny of Satan):-

1) యేసుక్రీస్తు సాతానును ఓడించి,నిత్యమరణమును(నరకము) విధించును.

2) సాతాను యొక్క తల పొడవబడుతుంది.

3) 7 సం.రాల శ్రమ కాలం తరువాత 1000 సం..లు అగాధములో బంధించబడును-(ప్రకటన.20:1-3)

4) చివరగా నరకములో పడద్రోయబడును-(ప్రకటన.20:10)

IV) **దురాత్మల యొక్క లక్షణాలు(లేక) స్వభావం:**

1) ఇవి ఎంతో తెలివి,జ్ఞానం గలవి. కానీ సర్వజ్ఞులు కాదు-(మత్తయి.8:29,31, లూకా.4:35,41, యకోబు 2:19)

2) ఇవి ఆత్మలు. ఒక సమయంలో ఒక చోటే ఉండగలవు. సర్వవ్యాప్తి కాదు-(మత్తయి.8:28-34, అ.కా.16:16)

3) ఇవి సంఖ్యలో అనేకములై ఉండి,గుంపు సమూహములుగా ఉన్నాయి-(మార్కు.5:9,1:23)

4) శక్తి గలవి కానీ సర్వశక్తి గలవి కావు-(మార్కు.5:3,4, 9:22, మత్తయి 9:32, 15:22, యోహాను 10:21)

5) విచక్షణా జ్ఞానం కలవి-(మార్కు 1:23, అ.కా.19:13-15),

6) శరీరాల్లో ప్రవేశించి మనుష్యులను వశపరచుకోగలవు-(మార్కు 5:8, మత్తయి.4:24)

7) శారీరకంగా,మానసికంగా భాదలకు,రోగాలకు గురిచేయగలవు-(లూకా.13:11,16),యోబు(1:12, 2:26, 2కొరింథీ.12:7-10)

8) మూగతనం కలుగజేయును-(మత్తయి. 9:32,33)

9) గ్రుడ్డతనం కలుగజేయును-(మత్తయి.12:22),2కొరింథీ(4:4, 11:3)

10) ఆత్మహత్యకు ప్రేరేపించును-మార్కు(9:22)

11) గాయములు చేయును.మానవాతీత శక్తిగలవి-మార్కు(9:18,5:5)

12) ప్రజలను,రాజ్యాలను మోసం చేయును-(మత్తయి13:19, ఎఫెసి.2:2,1 థెస్స.3:5, ప్రకటన.16:14)

V ) **సాతాను యొక్క క్రియలను ఎదుర్కొనుటలో విశ్వాసుల వైఖరి ఎలా ఉండాలి.**

1) క్రీస్తు సిలువలో చేసిన విమోచన కార్యం, ఆయన పరిశుద్ధ రక్తంను ఆశ్రయించు-హెబ్రీ.2:14

2) దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించు-(ఎఫెసి.6:11-18)

3) నిగ్రహం కలిగి ఉండి, అపవాదికి చోటియ్యకు-(ఎఫెసి4:27)

4) నిబ్బరమైన బుద్ధి, మెలకువ కలిగి ఉండు- 1 పేతురు (5:8)

5) దేవునికి లోబడియుండి,అపవాదిని ఎదిరించుము.అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును-(యాకోబు 4:7)

# 8. బిబ్లియాలజి (బైబిల్‌ను గూర్చిన శాస్త్రం)

**ఉపోద్ఘాతము:** ఈజిప్టులోని కైరోలో ఉన్న 'అల్-అజ్‌హర్' యూనివర్సిటీలో 21,000 మంది విధ్యార్థులుంటారు. ఆ యూనివర్సిటీలో చేరే ప్రతి విద్యార్థి ముస్లిమ్ లేఖనాలైన ఖురాన్‌ను తప్పనిసరిగా కంఠోపాటంగా అప్పగించాలి. ఆ ఖురాన్ క్రొత్త నిబంధనంత ఉంటుంది. దాన్ని అప్పగించటానికి 3 రోజులు పడుతుంది. క్రైస్తవ విశ్వాసులు (సంఘం) నేర్చుకొనవలసినదేమిటో దీనివల్ల స్పష్టమౌతున్నది.

**బైబిల్ యొక్క అర్థం:** బైబిల్ అనే పదం బిబ్లియాన్ అనే(ఏకవచనం) అనే గ్రీకు పదం నుండి వచ్చింది. అనగా పుస్తకం(లేక) చుట్ట(రోల్) అని అర్థం. కాల క్రమేనా లాటిన్ భాష మాట్లాడే క్రైస్తవులు పాత, క్రొత్త నిబంధన పుస్తకాలన్నిటికి బిబ్లియా(బహువచనం) అనే పదం వాడారు.

**లేఖనాల యొక్క అర్థం:** స్క్రిప్చర్స్(లేఖనాలు) అనే ఆంగ్లపదం వ్రాయుట అని అర్థం వచ్చే గ్రాఫే అను గ్రీకు పదం నుండి వచ్చింది. పాత నిబంధనలో ఈ లేఖనాలు ఎంతో ప్రాముఖ్యత (లేక) అధికారం కలిగి ఉన్నాయి.( 2 రాజులు.14:6), (ఎజ్రా3:2)

## I) బైబిల్ యొక్క దైవ ఆవిర్భావం (Divine origin of The Bible):-

### A) బైబిల్ యొక్క విశిష్టత:
బైబిల్‌లో దేవుని వాక్యం లేదు  గాని బైబిలే దేవుని వాక్యమైయున్నది. దేవుని వాక్యానికి దేవుడే మూలాధారం. దేవుడే రచయిత.

యెహోవా సెలవిచ్చెను-నిర్గమ.(14:1, 20:1),యిర్మియా(1:11),యెహెజ్కేలు(1:3) మొదలగునవి.

దేవుని వాక్యం గురించి సాక్ష్యాలు: పాత.నిబంధనలో మోషే,దావీదు,యిర్మియా,దానియేలు..మొదలగువారు.

క్రొత్తనిబంధనలో యేసుక్రీస్తు ,పౌలు..మొదలగువారు.

### B) బైబిల్ యొక్క పరంపర(లేదా) కొనసాగింపు (Continuity of The Bible):-
సుమారు 40 మంది 1500 సం.ల కాలంలో 3 ఖండాల నుండి వివిధ తరగతులకు చెందినవారు వ్రాసినా 66 పుస్తకాలలో ఒకే అంశం(లేదా) సారం కనిపిస్తుంది. ఏ పుస్తకం మరో పుస్తకంతో విభేదించదు.

**బైబిల్ ముఖ్యాశం:** యోహాను(5:39). **బైబిల్ యొక్క సారాంశం:**1 కొరింథీ(15:1-4)

యేసు సిలువలో పూర్తి చేసిన విమోచన కార్యం,తద్వారా విశ్వసించేవారికి కలిగే నిత్యజీవం.

### C) బైబిల్ యొక్క దైవ ప్రత్యక్షత(Divine Revelation of The Bible):-
**సాదారణ ప్రత్యక్షత:** అందరికి, అన్ని సమయాల్లో , అన్ని స్థలాల్లో.

1) సృష్టి ద్వారా-(కీర్తన.19:1-6, రోమా.1:18-21)
2) మనస్సాక్షి ద్వారా-(రోమా.2:14,15)
3) చరిత్ర ద్వారా(అనుగ్రహించుట, పోషించుట)- దానియేలు(2:21),అ.కా.(17:25,26)

**అసాధారణ ప్రత్యక్షత:** నిర్దిష్టమైన వ్యక్తులకు, నిర్దిష్ట సమయాల్లో. ఇప్పుడైతే కేవలం దేవుని యొక్క వాక్యము ద్వారా మాత్రమే.

1) కలలు-ఆది.(20:3,6),మత్తయి(2:12,13)
2) దర్శనాలు - యెషయా(1:1,6:1)
3) తియోఫనీస్ - ఆది.(16:7-14),నిర్గమ.(3:2-14)
4)దేవదూతలు - లూకా(20:10-11)
5) ప్రవక్తలు - జెకర్యా(1:1)
6) యేసుక్రీస్తు - యోహాను(1:14,18, 5:36,37,  14:16)
7) బైబిల్- హెబ్రీ.(1:1),2 తిమోతి( 3:16,17), 2 పేతురు(1:21).

## II) బైబిల్ యొక్క ప్రేరణ (Inspiration Revelation of The Bible):-

**A)నిర్వచనం:** దేవుని అధ్యక్షతలో బైబిల్ యొక్క మానవ రచయితలు తమ మాతృక భాషలో దేవుడు మానవునికి ఇచ్చిన సందేశాన్ని పరిశుద్ధాత్మ వలన ప్రేరేపించబడినవారై దోషరహితంగా వ్రాసిరి.(2పేతురు 1:21, 2 తిమోతి 3:16,17)

**వెర్బల్ ప్లీనరీ**: బైబిల్‌లోని ప్రతి పదం,భాగం,దానియొక్క ఆలోచన పూర్తిగా దేవుని నుండి కలిగినవే.

### B) బైబిల్ యొక్క దోషరాహిత్యం(లేదా) నిర్ధోషత్వం(Inerancy of The Bible):-
అనగా దేవుడు సత్యవంతుడు. దేవుడిచ్చిన వాక్యం కూడా సత్యమే. అయితే భాషాపరంగా కొన్ని తేడాలు,అంచనాలు.- 1కొరింథీ(10:18), నిర్గమ(25:9).

ఒకే సంఘటనలో ఇద్దరు రచయితలు రెండు కోణాల్లో భిన్నంగా చూపించడం మెదలలగునవి. దీనిలో భాగంగానే చూడాలి.

## III) బైబిల్ యొక్క ప్రామాణికత (లేదా) కొలమానం(Canonicity of The Bible):-

**నిర్వచనం:**గ్రీకు పదమైన 'కేనన్',హిబ్రూ పదమైన 'క్వానెహ్' నుండి వచ్చిన ఆంగ్ల పదమైన కేనన్ (కొలబద్ధ) అను అర్ధమును సూచించుచున్నది-గలతీ(6:16)

### A) కేనన్ యొక్క అవసరత (Need for the Canon):-

1) అన్ని తరాలలోని అందరు విశ్వాసులు పూర్తి బైబిల్‌ను (66 పుస్తకాలు) కలిగి ఉండుట కొరకు
2) అన్ని తరాలలోని అందరు విశ్వాసులు వ్రాత పూర్వకమైన బైబిల్‌ను కలిగి ఉండుట కొరకు
3) దేవుని వాక్యాన్ని భద్రపరచుట కొరకు మరియు అందరికి తెలియజేయుట కొరకు
4) ప్రజలందరూ దేవుని వాక్యము ప్రమాణికమైనదని తెలుసుకొనుట (లేదా) గ్రహించుట కొరకు

### B) పాత నిబంధన యొక్క ప్రామాణిక లక్షణాలు(Criteria of the O.T Canon):-

1) ప్రతి పుస్తకం దైవావేశం వలన కలిగనదేనా?
2) పరిశుద్ధాత్ముడు వ్రాయించాడనే నిదర్శన ఉందా?
3) క్రొత్త నిబంధనలో పాత నిబంధన వచనాలు ప్రస్తావించబడ్డాయా?
4) ప్రజల జీవితాల్లో చారిత్రాత్మక ధర్మశాస్త్రం కనిపిస్తుందా?
5) **కర్త మరియు క్రియ:** దేవుడు కర్త , బైబిల్ ప్రమాణీకరించబడటం క్రియ?
6) బాహ్య పరమైన ఋజువు: ప్రమాణికత విషయంలో దేవుని యొక్క అజమాయిషి?

### C) క్రొత్త నిబంధన యొక్క ప్రామాణిక లక్షణాలు(Criteria of the N.T Canon):-

1) అపోస్టలిటి : క్రొత్త నిబంధన పుస్తకం అపోస్తలుడు గానీ, అతనికి తెలిసిన వ్యక్తి గాని వ్రాసి ఉండాలి.
2) రిసెప్షన్ బై ది చర్చెస్: పుస్తకాలు ప్రపంచ వ్యాప్తంగా సంఘాల్లో స్వీకరించబడి ఉండాలి.
3) కన్సివ్‌టెన్సి: పాత నిబంధన భోదకు,క్రొత్త నిబంధన (అపోస్తలుల) భోదకు సంబంధము ఉండాలి.
4) రికగ్నిషన్ : ప్రతి పుస్తకం కేనన్ లోను, చర్చి ఫాదర్స్ యొక్క పట్టీ(లిస్ట్) లోను ఉండాలి.
5) ఇంటర్నల్: ప్రజలకు వివరించుటకు ప్రతి పుస్తకం తగిన భోద కలిగి ఉండాలి.

## IV) బైబిల్ యొక్క ప్రకాశ్యత(Illumination of the Bible):-

**నిర్వచనం:** ఇది పరిశుద్ధాత్ముని యొక్క పరిచర్యయై యున్నది. అనగా దేవునితో సరైన సంబంధం కలిగి ఉన్నవారు, దేవుని వాక్యం అవగాహన చేసుకొనుట ద్వారా ప్రకాశింపబడునట్లు పరిశుద్ధాత్ముడు విశ్వాసుల్లో పని చేస్తాడు.

ప్రత్యక్షత(**Revelation**): దేవుని యొక్క వర్తమానం తెలియజేయడం.

ప్రేరణ(**Inspiration**): దేవుని యొక్క వర్తమానం నమోదు చేయడం.

ప్రకాశ్యత(**Illumination**): దేవుని యొక్క వర్తమానం అర్ధం చేసుకోవడం-( 1కొరింథీ.2:9-13,యోహాను.14:26,16:13-15, రోమా.12:2, ఎఫెసి.4:23,1:18, కొలస్సి.1:9-10)

V) **మన బైబిల్ మనకు ఎలా వచ్చింది(How our BIble Came to us):-**

దేవుని మనస్సులో ఒక ఆలో చన

↓ ప్రత్యక్షత

మానవ రచయితల మనస్సులోనికి

↓ ప్రేరణ

మాత్రుకలో  గ్రీకు, హిబ్రూలో చేవ్రాత ప్రతులు

↓ ప్రమాణికత

ఒకే పుస్తకంగా 66 పుస్తకాల సేకరణ

↓ విమర్శ

ఆధునిక గ్రీకు, హిబ్రూ బైబిల్ వచ్చింది

↓ తర్జుమాలు

ఆంగ్ల భాషాంతరాలు

↓ వివరణలు

పఠించడం

↓ పరిశీలన

జీవితాల్లో క్రియ

↓ వాక్యం యొక్క  అన్వయింపు

ఇతరులకు
తెలియజేయడం

# 9) ఎక్లిషియాలజి (సంఘమును గూర్చిన శాస్త్రం)

**ఉపోద్ఘాతము:** యేసుక్రీస్తు దైవమానవునిగా,పాపుల రక్షకునిగా ఈ లోకానికి ఏతెంచి,మరణించి మూడవ దినాన తిరిగిలేచిన తరువాత ఈ భూమిపై 40 దినముల వరకు ఉండి తన శిష్యులకు,విశ్వాసులకు,10 సార్లు ప్రత్యక్షమై,ఆయన పునరుద్ధానమును గూర్చి అనేక ఋజువులను చూపి తన్నుతాను సజీవునిగా కనపరచుకొనెను. (అ.కా.11:3,లూకా.24:44-47). ఐతే ప్రస్తుత తరానికి యేసు పునరుద్ధానం గూర్చి బలమైన సాక్ష్యం,ఆయన స్వరక్తమిచ్చి కొన్న ఆయన పరిశుద్ధ సంఘం.

**సంఘం యొక్క నిర్వచనం:**

1.పెంతెకొస్తు దినము నుండి సంఘం ఎత్తబడు వరకు యూదుడని, అన్యుడని ఏ భేదము లేకుండా ప్రభువైన యేసుక్రీస్తులో పిలువబడిన విశ్వాసుల సమూహమే సంఘము.

2. యేసుక్రీస్తు నందు శాశ్వతమైన విశ్వాసుల సమూహమే సంఘము. ఈ సంఘం యేసుపై కట్టబడి,మిశ్రమ సంస్కృతుల మిళితమైన దేవుని యొక్క శాశ్వతమైన మహా కుటుంబం.

**I) సంఘం యొక్క స్వభావం(లేక) లక్షణాలు(Nature of the Church):-**

**1) సంఘం యొక్క మర్మం(Mystery of the Church):-**

**నిర్వచనం:** ఒకప్పుడు (పాతనిబంధనలో) మరుగుచేయబడినది, ఇప్పుడు (క్రొత్త నిబంధనలో) బయలుపరచబడినది.

**మర్మం యొక్క విషయం:** యేసుక్రీస్తు నందు యూదులు మరియు అన్యులు సమాన వారసత్వం కలిగి, వాగ్దానంలో పాలివారై యున్నారు.(ఎఫెసి.3:6-11)

**2) స్థానిక మరియు సార్వత్రిక సంఘం(Local & Universal Church):-**

A) **స్థానిక సంఘం:-** నిర్ణీత ప్రదేశంలో,నిర్దిష్టమైన విశ్వాసుల సమూహము,నియమితమైన పెద్దల పర్యవేక్షణలో వాక్య భోద, సహవాసం,రొట్టె విరుచుట,ప్రార్ధన చేయుట మొదలగు కార్యక్రమాలు జరిగించును.(అ.కా.2:42)
స్థానిక సంఘాలు అనేకం గలవు.ఇవి సార్వత్రిక సంఘంలో భాగమై ఉండును.ప్రతి విశ్వాసి స్థానిక సంఘంలో సభ్యుడై ఉంటాడు. ఈ విశ్వాసులను లెక్కించవచ్చును. దీనిలో అవిశ్వాసులు కూడా ఉంటారు. ఈ సంఘాలు దృశ్యమైనవి.

B) **సార్వత్రిక సంఘం:-** ప్రపంచ వ్యాప్తంగా యేసుక్రీస్తు నందు విశ్వాసులై ఉన్నవారంతా సార్వత్రిక సంఘంలో సభ్యులై ఉందురు. ఇది సంఖ్యాపరంగా ఒక్కటే.ఇది అదృశ్య రూపంలో ఉండును.దీనిలో సజీవులైన విశ్వాసులతో పాటు, యేసునందు నిద్రించిన విశ్వాసులు కూడా ఉన్నారు.విశ్వాసులను లెక్కించలేము
దీనికి యేసుక్రీస్తు శిరస్సుగా ఉన్నాడు-(ఎఫెసి. 1:22,23)వివిధ శాఖలకు చెందిన అన్ని స్థానిక సంఘాలు **(Except Cultic Churches)** సార్వత్రిక సంఘమునకు చెంది ఉంటాయి.

C) **సంఘం యొక్క రూపాలు (లేదా) పోలికలు(Figures of the Church):-**

అపోస్తలుడైన పౌలు సంఘమును ఈ క్రింది విధంగా 3 పోలికల్లో వివరించాడు.

**1)శరీరం(Body) :**సంఘం శరీరమైతే,క్రీస్తు శిరస్సుగా ఉన్నాడు.(ఎఫెసి.1:22,23).దీని యొక్క తాత్పర్యం ఏమనగా,

i ) సంఘంలోని యూదులు, అన్యులు పరిశుద్ధులుగా సహవాసము కలిగి ఉంటారు.(ఎఫెసి.3:6,1కొరింథీ12:12-27).

ii ) సంఘమనే శరీరంలో వివిధ అవయవాలైయున్న విశ్వాసులంతా ఐక్యత కలిగి ఉంటారు.

iii) శరీరం ఎదుగునట్లు సంఘం కూడా వర్ధిల్లేదిగా ఉంటుంది.
శరీరమనే సంఘం - సహవాసం,ఐక్యత,ఎదుగుదల సూచిస్తుంది.

**2) వధువు(Bride):-** క్రీస్తు వరుడు అయితే,సంఘం వధువైయున్నది.(ఎఫెసి.5:25-33)

i ) పరిశుద్ధమైన వధువు సంఘం,వరుడైన క్రీస్తుకు ప్రధానం చేయబడినది.(2 కొరింథీ.11:2,యెషయా.66:5)

ii ) క్రీస్తు సంఘమును ప్రేమించెను.(ఎఫెసి.5:25-33)

iii) సంఘము ఎత్తబడిన తరువాత మద్యాకాశంలో పెండ్లి జరుగును.(ప్రకటన.19:7)

iv) వధువు సంఘం పరిశుద్ధతకు,విధేయతకు,వరుడుకు చెందియుండుటను సూచిస్తుంది.

**3) ఇల్లు(లేక) కట్టడం(Building):-**

i) యేసుక్రీస్తు పునాది (లేక) మూలరాయైతే,సంఘం దానిపై కట్టబడుచున్న ఇల్లుగా ఉన్నది. (ఎఫెసి.2:19-22, 1 కొరింథీ.3:10-11)

ii)యేసుక్రీస్తు సంఘానికి మూలరాయైతే, విశ్వాసులు సజీవమైన రాళ్ళవలే ఉన్నారు-(1పేతురు.2:5,6 మత్తయి.16:18)

**II) సంఘంపై విచారణ(లేక) పరిపాలన(Administration of the Church):-**

క్రొత్తనిబంధనలోని స్థానిక సంఘంలో విశ్వాసుల క్షేమాభివృద్ధికై పనిచేయువారిని గూర్చి ప్రాధమికంగా 4 పదాలు సూచిస్తున్నాయి.

1) పెద్దలు -1 తిమోతి.(5:2),అ.కా.(4:5)(14:23)(15:2,4,6)

2) పైవిచారణాధికారులు - అ.కా.(20:28),1తిమోతి(3:2),తీతు(1:7)

3) కాపరులు - ఎఫెసి(4:13)

పై మూడు పదాలు ఒకదానికొకటి పర్యాయపదాలుగా వాడబడి ఒకే పనిని సూచిస్తున్నాయి. అనగా విశ్వాసులను దేవుని వాక్యం తో ఆత్మీయంగా పోషించి,సంరక్షించుట.

పోల్చి చూడుము: అ.కా(20:17) మరియు(20:28), తీతుకు(1:5) మరియు(1:7).

వీరికి ఉండాల్సిన అర్హతలు: 1 తిమోతి(3:1-7)

4) పరిచారకులు - అ.కా(6:1-7), రోమా(16:1),ఫిలిప్పి(4:2,3)

వీరిలో స్త్రీ, పురుషులు ఉంటారు. వీరు సంఘానికి పైవిచారణ చేయువారికి సహకారులుగా ఉంటారు.

వీరికి ఉండాల్సిన అర్హతలు: 1 తిమోతి(3:8-13).

**ముగింపు(లేక) సారాంశం:** స్థానిక సంఘంలో పై వాచారణ చేయువారు ఎప్పుడూ గుంపు నాయకత్వం కలిగి ఉండాలి. సంఘానికి ఒకే వ్యక్తి ఉండటం అనేది యేసుకు మాత్రమే చెందును. ఎందుకనగా సంఘానికి ఆయనే శిరస్సు మరియు యేసే ప్రధాన కాపరి.(ఎఫెసి.1:22,యోహాను.10:11, 1 పేతురు.5:4)

**III) సంఘం యొక్క రెండు నియమాలు(Ordinances of the Local Church):-**

**1) బాప్తిస్మము(Baptism):-**

ఆయా శాఖలకు చెందిన సంఘాల్లో ఆయా రీతులుగా బాప్తిస్మము ఇచ్చుచున్నారు. పసిపిల్లల బాప్తిస్మం,పెద్దల బాప్తిస్మం మొదలగునవి. ఐతే విశ్వాసుల బాప్తిస్మమునే బైబిల్ సమర్ధిస్తుంది. ఇది నీటిలో ముంచుట ద్వారా జరిగిస్తారు. బాప్తిస్మం, మారుమనస్సు తర్వాత అనగా ఒక పాపి యేసుక్రీస్తు నందు విశ్వాసముంచిన తర్వాతనే జరిగించాలి. బాప్తిస్మం ప్రభువు ఇచ్చిన ఆజ్ఞగా ఉన్నది. ఇది ఒక పాపి హృదయంలో, సువార్త వినుట వల్ల వచ్చిన మార్పుకు బహిరంగ సాక్ష్యము(లేక) సాదృశ్యమైయు న్నది. (మత్తయి.28:19, మార్కు 16:16, అ.కా.8:36-38, రోమా.6:1-6, కొలస్సి 2:12, 1 పేతురు.3:20,21)

**2) ప్రభువు బల్ల(లేదా) రొట్టె విరచుట(Lord's Table /Breaking of Bread):-**

యేసుక్రీస్తు దీనిని స్థాపించెను. ప్రభువు వచ్చువరకు ఇది కొనసాగుతుంది. (1కొరింథీ.11:23-26).ఇది ప్రాధమికంగా యేసుక్రీస్తు ను జ్ఞాపకము చేసుకొనుటకు నియమించబడినది-(లూకా.22:16). తర్వాత విశ్వాసుల యొక్క సహవాసమును ఐక్యతను (1 కొరింథీ.10:16,17) సూచించుటకు ఉద్దేశించబడినది. ఇది కేవలం ప్రభువు యొక్క శరీరముకు,రక్తముకు సూచన గా మాత్రమే ఉన్నది. ఐతే దీనిపై కొన్ని తప్పుడు సిద్దాంతాలు కలవు.

**IV)ప్రభువుబల్లలో పాల్గొనేవారు ఎవరు?ఎప్పుడు పాల్గోవాలి?(Participants & Periodicity of Lord's Table)**

ప్రభువుతోను, తోటి విశ్వాసులతోను సరైన వ్యక్తిగత సంభందం కల్గిన విశ్వాసులు మాత్రమే ప్రభువు బల్లలో పాల్గొనవలెను-(1కొరింథీ.11:17-32),(మత్తయి.5:21-26).

ప్రభువు బల్లలో పాల్గొనేరోజు, ప్రభువు దినమే.అనగా ప్రతి ఆదివారం.(1కొరింథీ.16:2, అ.కా.2:42,20:7)

# 10. ఎస్కటాలజి (కడవరి కాల సంఘతులను గూర్చిన శాస్త్రం)

**ఉపోద్ఘాతం:**దేవుని ప్రణాళిక ప్రకారం బైబిల్‌లోని సంఘటనలన్నీ 7 నిర్ధిష్టమైన కాలమానములుగా విభజించవచ్చు. ప్రతి కాలము తీర్పుతో ముగుస్తుంది. దేవుడు సృష్ట్యాది నుండి సృష్ట్యాంతము వరకు ఒక నిర్ధిష్టమైన ప్రణాళికను తయారుచేసి తన సార్వభౌమాధికారంతో అమలుచేయుచున్నాడు. దీన్ని ఏ వ్యక్తి అయినా,శక్తి అయినా అడ్డుకొనుట అసాధ్యము.

**7 కాలాలు(లేదా)సంఘటనలు మరియు 7 తీర్పులు:**

1) నిష్కల్మషకాలం- శాపం,మరణం
2) మనస్సాక్షి కాలం- ప్రపంచ జల ప్రళయం.
3) మానవ ప్రభుత్వ కాలం - భాషలు తారుమారు
4) వాగ్దాన కాలం - ఐగుప్తు బానిసత్వం
5) ధర్మశాస్త్రకాలం - యూదులు చెదరిపోవుట
6) కృపాకాలం(లేదా) సంఘకాలం - 7 సం. మహాశ్రమలు
7) క్రీస్తు వెయ్యేళ్ళకాలం- నిత్యనరకం

**I) సంఘము ఎత్తబడుట:**యోహాను(14:1-3),1కొరింథీ(15:51-53),1థెస్స(4:13-18),తీతుకు(2:12,13)

1 )సూచనలు లేవు.

2) ఆకస్మికం(1థెస్స.5:3), 2 పోలికలు(1 థెస్స.5:2,3)

క్రీస్తు రాకడలో 2 భాగాలు(లేక) ఘట్టాలు: 1) సంఘం ఎత్తబడుట 2) క్రీస్తు రెండవ రాకడ మత్తయి(24:29)

**సంఘం ఎలా ఉండాలి ?**

1) సిద్ధంగా, పరిశుద్ధంగా ఉండాలి -(1 థెస్స.5:6),(ఎఫెసి.5:27)

2) సువార్త ప్రకటించుచూ ఉండాలి -(మార్కు 15:16)

**II) క్రీస్తు న్యాయపీఠము,గొర్రెపిల్ల వివాహోత్సవం:**

1) మద్యాకాశంలో లెక్క అప్పగించాలి.
(2 కొరింథీ.5:10,రోమా.14:10,12, 1 కొరింథీ.9:24, 3:12,13 4:5, 1 యోహాను 2:28)

2) గొర్రెపిల్ల వివాహం.( ప్రకటన.19:7-10)

3) ప్రధానం: 2కొరింథీ.11:2

4)వధువు సంఘం:ఎఫెసి(5:23-53)

5) యేడేండ్ల శ్రమల తరువాత ,వెయ్యేళ్ళ పరిపాలనకు ముందు, విందు(భూమ్మీద):ప్రకటన 19:9, పిలువబడినవారు ధన్యులు.

6) సంఘం,శేషం,మొదటి పునరుద్ధానులు-ప్రకటన.7:4,9,14 20:4,5.

7) విందు అనేది దేవునితో తన ప్రజలు ఐక్యపరచబడినప్పుడు కలిగే మహిమ,ఆనందం,ఆశీర్వాదమునకు సూచన. హెబ్రీ.2:2,యూదా(24:2)

**III) యేడేండ్ల శ్రమల కాలము:**(దానియేలు 70 వారము), దానియేలు(9:24-27), మత్తయి(24:3-28),ప్రకటన 4 నుంచి 18 అధ్యాయాలు.

**ఎవరికి?** i) యూదులకు:- క్రీస్తును తిరస్కరించినందుకు,వారిని మరలా ఆయన వైపు త్రిప్పుటకు

ii) అన్యులకు:-దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయులను హింసించినందుకు.

1) క్రీస్తువిరోధి: ప్రకటన(13:1,19:20),మత్తయి(24:24)

2) అబద్ధ ప్రవక్త: ప్రకటన(13:11, 16:13, 19:20)

3) 666 ముద్ర: ప్రకటన(13:16-18)

4) ఇద్దరు సాక్షులు: ప్రకటన(11:3) 1,44,000

5) శేషం: ప్రకటన(7:4),జెకర్యా(13:69),రోమా(11:26),

6) (రక్షించబడిన అన్యులు. ప్రకటన(7:9,14)

**IV) క్రీస్తు యొక్క రెండవ రాకడ(భూమి పైకి):** జెకర్యా(14:1-5), మత్తయి(24:29-31),ప్రకటన(19:11)

1) హర్మెగిద్యోను యుద్ధము(ప్రకటన.16:14,15:19:11-21- యెషయా 24:5,6:జెకర్యా.12:2,3,9)

2)గొఱ్ఱెలు, మేకలు తీర్పు -(మత్తయి.25:31-46)

3)సాతాను 1000 సం..లు బంధించబడును -(ప్రకటన.20:2)

4)పాత నిబంధన పరిశుద్ధులు మరియు యేడేండ్ల శ్రమలలో హతసాక్షులైన పరిశుద్ధుల పునరుద్ధానం (యోబు. 19:25-27),(కీర్తన.16),(హొషెయ.13:14),(ప్రకటన.20:5)

**V ) క్రీస్తు వెయ్యేళ్ళ పరిపాలన(భూమ్మీద):** ప్రకటన.20:2-7,దానియేలు.2:44, 7:13,14, యెషయా(2:4)

1) యెరుషలేము ప్రపంచ రాజధాని -యెషయా(2:1-4)

2) నూతన యెరుషలేము దేవాలయం -జెకర్యా.6:12-15,

3)జంతు ప్రపంచం మారిపోతుంది - యెషయా(11:6-9 65:25)

4)ఎక్కువ ఆయుష్షు -యెషయా(65:20-22),జెకర్యా(8:4)

5)ప్రపంచ శాంతి, వృద్ధి -యెషయా(2:4),మలాకీ(4:1-4)

6)సాతాను విడుదల -ప్రకటన(20:7)

7))గోగు,మాగోగు యుద్ధం -ప్రకటన(20:8),ఆది.(10:2)

**VI) క్రీస్తు ధవళ మహాసింహాసన తీర్పు:** ప్రకటన.20:11-15.

1) పాపుల పునరుద్ధానం. ప్రకటన.20:12-15,మత్తయి.13:24-30,36-43.

2) నిత్య నరకం ప్రకటన(20:14)

**VII) నూతన ఆకాశము,నూతన భూమి(లేదా) నిత్యత్వం:** ప్రకటన. 21:1-2,4, 22-27.

1) ఆకాశము,భూమి గతించిపోవును - 2 పేతురు 3:7-12,రోమా(8:22)
యాకోబు నిచ్చెన - ఆది.(28:12),యోహాను(1:51)

2) నూతన యెరుషలేము దిగి వచ్చుచున్నది-ప్రకటన(21:2,3)

3) 7 వింతలు: ప్రకటన(21,22 అద్యాయాలు).

a) నూతన ఆకాశం b) నూతన భూమి c) నూతన యెరుషలేము d) నూతన జనములు

e) నూతన నది f) నూతన జీవవృక్షం g) నూతన సింహాసనము.

**దేవుని వాగ్ధానం: ప్రకటన(22:20,21)**

# PREPARATORY TALKS

## (సిద్ధపడి నేర్చుకొని అనుసరించవలసిన అంశాలు)

# <u>ముందుమాట</u>

Preparatory Talk అనగా సిద్ధపాటు కొరకైన సంగతి. అనగా మన ఆత్మీయ ఎదుగుదల లేక అభివృద్ధి కొరకు మనం ఎన్నో విషయాలను నేర్చుకొనవలసి ఉన్నది. విశ్వాసుల కొరకు మనం చేయవలసిన రివైవల్ మినిస్ట్రీవి షయాలు మరియు అవిశ్వాసుల కొరకు చేయవలసిన ఇవాంజిలిస్టిక్ మినిస్ట్రీ విషయాలు మనం నేర్చుకొని సిద్ధపడవలసి ఉన్నది. ఆ విధంగా మనలను సిద్ధపరచగల విషయాలే ఈ Preparatory Talks.

ఉదాహరణకు మనం ఆత్మీయంగా ఎదుగుట కొరకు ఉపయోగపడు Preparatory Talks ఏమిటంటే ఆరాధన, ప్రార్ధన, వాక్యధ్యానం, వాక్యాన్ని చదువుట, వాక్యాన్ని పఠించుట మొదలగునవి. అంతేకాకుండా నీతిమంతులుగా తీర్చబడుట, సాతాను శోధనలు, దేవుని పరీక్షలు అనునవి మనలను కరెక్ట్ గా సిద్ధపరచగలవని ఎంచి, వాటిని కూడా ప్రిపరేటరి టాక్స్‌లో చేర్చియున్నాము. అటు తర్వాత ఒక విశ్వాసి సంతృప్తికరమైనఅభివృద్ధి కొరకు ప్రభువు బల్ల , బాప్తిస్మము, ఆఫరింగ్స్ అనే వాటిమీద సరియైన అవగాహన కల్పించాలి అనెడి ఉద్దేశ్యంతో వాటిని కూడా Preparatory Talks లో చేర్చియున్నాము.

ఇకపోతే మన మినిస్ట్రీ విషయాలు. Revival Ministry మరియు Evangelistic Ministry లకు సంభందించిన విషయాలు ఏమనగా Methods and Areas of Revival Ministry మరియు Methods and Areas of Evangelistic Ministry అనే అంశాలను కూడా ప్రిపరేటరీ టాక్స్‌లో పెట్టుకొని, వీటిని గూర్చి నేర్పించ గలిగితే విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల విషయాల్లో మరియు వారు చేయాల్సిన పరిచర్యల విషయాల్లో చక్కగా సిద్ధపడగలరు.అందుకని ఈ PreparatoryTalks ద్వారా దేవుడుమనలను సిద్ధపరచును గాక.

***- బ్రదర్.టి.రూజ్వెల్ట్ గారు, కోదాడ***

# విశ్వాసులు సిద్ధపడి నేర్చుకొని అనుసరించవలసిన అంశాలు
# ( Preparatory Talks )

ఫాలోఅప్ రిట్రీట్ (1):

1)ప్రార్థన
2) వ్యక్తిగత బైబిల్ ధ్యానము
3) సహవాసము
4) వ్యక్తిగత సాక్ష్యము

ఫాలోఅప్ రిట్రీట్ (2):

1)నీతిమంతులుగా తీర్చబడుట
2) పరిశుద్ధపరచబడుట
3)మహిమపరచబడుట
4) రక్షణ నిశ్చయత

ఫాలోఅప్ రిట్రీట్ (3):

1) బాప్తిస్మము
2) ఆరాధన
3) ప్రభువు బల్ల
4) స్వేచ్ఛార్పణ

ఫాలోఅప్ రిట్రీట్ (4):

1) సమస్యలు
2) శ్రమలు
3) శోధనలు
4) పరీక్షలు

---

రివైవల్ రిట్రీట్ (1): బైబిల్ పఠన పద్ధతులు

1) బుక్ స్టడీ
2) టాపికల్ స్టడీ
3) క్యారెక్టర్ స్టడీ
4) జీనియోలాజికల్ , జియోగ్రాఫికల్ స్టడీస్

రివైవల్ రిట్రీట్ (2): స్వాభావికమైన తలాంతులు మరియు పరిశుద్ధాత్మ వరాలు

---

ట్రైనింగ్ రిట్రీట్ (1): సువార్తీకరణ పద్ధతులు

1) వ్యక్తిగత సువార్తీకరణ
2) గుంపు సువార్తీకరణ
3) సమూహ సువార్తీకరణ
4) అందరికీ సువార్తీకరణ

ట్రైనింగ్ రిట్రీట్ (2):

1) చేరుట
2) ప్రకటించుట
3) బోధించుట
4) తర్ఫీదు /శిక్షణ నిచ్చుట

# ప్రార్ధన(PRAYER )

**1. ప్రార్ధన అనగా నేమి?**

ఒక విశ్వాసి దేవునితో మాట్లాడుటను ప్రార్ధన అంటారు.

**2. ప్రార్ధన ఎందుకు చేయాలి?**

i) దేవుని ఆజ్ఞ కాబట్టి -1థెస్స(5:15), కొలస్సీ(4:2), రోమా(12:12)
ii) పాప క్షమాపణ కొరకు - రోమా.(10:13), 1యోహాను(1:9), రోమా(10:9)
iii) జ్ఞానం కొరకు - యాకోబు(1:5)
iv) ఆపత్కాల పరిస్థితులలో సహాయం కొరకు - కీర్తన(50:15), యాకోబు(5:13-15),మత్తయి(5:44)
v) శోదనలో ప్రవేశింపకుండుటకు - మత్తయి(26:41)
vi) దేవుని చిత్తమును తెలుసుకొనుటకు - రోమా(12:2),కొలస్సీ(4:12)
vii) విశ్వాస జీవితంలో అభివృద్ధి కొరకు - మార్కు(9:23,24),అ.కా(2:42)
viii) సుఖముగానూ, నెమ్మదిగానూ బ్రతుకు నిమిత్తము -1తిమోతి(2:1,2)
ix) సంఘక్షేమము కొరకు -ఫిలిప్పీ(1:6)
x) అవసరతల కొరకు - మత్తయి(7:7,8), యోహాను(15:7),యోహాను(16:24)

**3. ప్రార్ధనలోని రకములు:**

i) వ్యక్తిగత ప్రార్ధన - మత్తయి(6:5,6,8),మార్కు(1:35),మత్తయి(14:23),లూకా(6:12)
ii) కుటుంబ ప్రార్ధన- అ.కా(10:2,22,30)
iii) సహవాస ప్రార్ధన(తోటి విశ్వాసులతో మరియు కుటుంబంతో)-మత్తయి(18:19,20), దానియేలు(2:17,18)(12:5)

**4. ప్రార్ధనలో ఉండవలసిన అంశాలు ఏమిటి(లేదా) ఎవరి కొరకు ప్రార్ధన చేయాలి?**

వ్యక్తిగత పరమైన, కుటుంబ పరమైన, సంఘపరమైన మరియు సమాజపరమైన అంశాలు ప్రార్ధనలో ఉండాలి.

**5. ప్రార్ధన రోజులో ఎప్పుడు చేయవచ్చు?**

తెల్లవారు జామున-మార్కు(1:35) మధ్యాహ్నం-అ.కా(10:9) సాయంత్రం-అ.కా(16:25)

**6. ప్రార్ధన ఏవిధముగా చేయాలి?**

విశ్వాసముతో -యాకోబు(5:15) నిష్కపటమైన మనస్సుతో- 1యోహాను(3:21,22)
ఆసక్తితో- యాకోబు(5:17) దేవుని చిత్తానుసారముగా- యోహాను(14:14)

**7. ప్రార్ధన ఏవిధముగా చేయకూడదు(లేదా) దేవుడు ఎప్పుడు ప్రార్ధన వినడు?**

హృదయంలో పాపం ఉంచుకొని ప్రార్ధన చేయకూడదు - కీర్తన(66:18),యెషయా(59:12),యోహాను(9:31)
సందేహంతో ప్రార్ధన చేయకూడదు- యాకోబు(1:5-7)
గర్వ హృదయంతో ప్రార్ధన చేయకూడదు - లూకా(18:9-14)
స్వార్ధహృదయముతో ప్రార్ధన చేయకూడదు - యాకోబు(1:5-7), 1యోహాను(5:14)

**8. ప్రార్ధన ఎంతకాలం చేయాలి?**

చనిపోయే వరకు లేదా సంఘం ఎత్తబడేవరకు ప్రార్ధన చేస్తూనే ఉండాలి.

# ప్రార్థన - యేసుక్రీస్తు ప్రభువు వారి ప్రార్థనా జీవితం

## 1) వ్యక్తిగత ప్రార్థనా అనుభవం

- మార్కు(1:35) : ఆయన (యేసుక్రీస్తు ప్రభువు) పెందలకడనే లేచి యింకనూ చాలా చీకటి యుండగానే బయలు దేరి , అరణ్య ప్రదేశమునకు వెళ్ళి అక్కడ ప్రార్థన చేయుచుండెను.
- మార్కు(6:46) : వారిని వీడుకొలిపి ప్రార్థన చేయుటకు కొండకు వెళ్ళెను.
- మత్తయి(14:23) : ఆయన ఆ జనసమూహములను పంపివేసి, ప్రార్థన చేయుటకు ఏకాంతముగా కొండయెక్కి పోయి , సాయంకాలమైనప్పుడు ఒంటరిగా ఉండెను.
- లూకా(5:16) : ఆయన ప్రార్థన చేయుటకు అరణ్యములోనికి వెళ్ళుచుండెను.
- లూకా(6:12) : ఆయన ప్రార్థన చేయుటకు కొండకు వెళ్ళి, దేవుని ప్రార్థించుట యందు రాత్రి గడిపెను.
- లూకా(9:18) : ఒకప్పుడాయన ఒంటరిగా ప్రార్థన చేయుచుండగా ఆయన శిష్యులు ఆయనయొద్ద ఉండిరి

## 2) యేసుక్రీస్తు ప్రభువు వారు ప్రార్థించిన సంధర్భాలు

- మత్తయి(14:13-21): ప్రజలు ఆకలితో ఉన్నప్పుడు ( 19 వ-5రొట్టెలు, 2చేపలను పట్టుకొని ఆశీర్వదించెను)
- యోహా(11:17-44): లాజరు మరణించినప్పుడు( 41 వ- యేసు కన్నులు పైకెత్తి - తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను).
- మత్త(26:36-46) : గెత్సమనే తోటలో (39 వ - నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్ద నుండి తొలగిపోనిమ్ము అయిననూ నా యిష్టప్రకారము కాదు నీ చిత్తప్రకారమే కానిమ్మని ప్రార్థించెను)
- యోహా(17 వ అధ్యా): శిష్యుల కొరకు చేసిన ప్రార్థన(15 వ-దుష్టుని నుండి వారిని కాపాడుమని ప్రార్థించెను)
- లూకా(23:34) : సిలువపై వ్రేలాడుతూ ( తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను).
- హెబ్రీ(5:7): భూమి మీద ఉన్నంతకాలం ప్రార్థిస్తూనే ఉన్నారు.శరీర ధారియై యున్న దినములలో మహారోధనతోను, కన్నీళ్ళతోను తన్ను మరణమునుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి భయభక్తులు కలిగియున్నందున ఆయన అంగీకరింపబడెను
- యోహా(19:30) : జీవితం ప్రార్థనతోనే ముగింపు.
( సమాప్తమైనదని చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను).
- రోమా(8:34) : పరలోకంలో ఉండి మన కొరకు ప్రార్థిస్తున ప్రభువు.( దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మనకొరకు విజ్ఞాపనము కూడా చేయువాడునుబ ఆయనే).
- హెబ్రీ(7:25) : ఈయన(యేసుక్రీస్తు ప్రభువు) తన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారి పక్షమున విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు.

## 3) ప్రార్ధన గురించి ప్రభువు వారు చెప్పిన విషయాలు

- మత్తయి( 5:44) : మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించువారి కొరకు ప్రార్ధన చేయుడి.
- మత్తయి(6:5) : మీరు ప్రార్ధన చేయునప్పుడు వేషదారుల వలె ఉండవద్దు.
- మత్తయి (6:8) : మీరు మీ తండ్రిని అడుగక మునుపే మీకు అక్కరగా ఉన్నవేవో ఆయనకు తెలియును.
- మత్తయి(7:7) : అడుగుడి మీకియ్యబడును. వెదకుడి దొరకును. తట్టుడి మీకు తీయబడును.
- మత్తయి(9:22) : నీ విశ్వాసము నిన్ను బాగుపరచెననెను.
- మత్తయి(13:58) : వారి అవిశ్వాసమును బట్టి ఆయన అక్కడ అనేకమైన అద్భుతములు చేయలేదు.
- మత్తయి(19:26) : ఇది మనుష్యులకు అసాధ్యమే గాని, దేవునికి సమస్తము సాధ్యమని చెప్పెను.
- మత్తయి(21:22) : మీరు ప్రార్ధన చేయునప్పుడు వేటిని అడుగుదురో అవి దొరికినవని నమ్మిన యెడల, మీరు వాటినన్నింటిని పొందుదురనెను.
- మత్తయి(26:41) : మీరు శోధనలో ప్రవేశింపకుండునట్టు మెలకుళ కలిగి ప్రార్ధన చేయుడి.
- మార్కు(9:29) : ప్రార్ధన వలననే గాని మరి దేనివలనైనను ఈ విధమైనది వదలిపోవుట అసాధ్యమని వారితో చెప్పెను.
- యోహాను(15:7) : నా యందు మీరును, మీ యందు నామాటలును నిలిచియుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి. అది మీకనుగ్రహించబడును.
- లూకా(18:1) : మీరు విసుగక నిత్యము ప్రార్ధన చేయుచుండవలెను.
- లూకా(18:7) : దేవుడు తాను ఏర్పరచుకున్న వారు దివారాత్రులు మొరపెట్టుచుండగా వారికి న్యాయము తీర్చడా? ఆయన వారికి త్వరగా న్యాయము తీర్చును.
- లూకా(16:24) : మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి. మీకు దొరకును.
- లూకా(9:31) : దేవుడు పాపుల మనవి ఆలకింపడని యెరుగుదుము.

## 4) ముగింపు

- యేసుక్రీస్తు ప్రభువు వారు ఆయన భూమి మీద జీవించిన కాలంలో ఎక్కువ సమయం వ్యక్తిగత/ఏకాంత/ ఒంటరి ప్రార్ధన కలిగి యున్నారు.
- ప్రార్ధించే అనేక పద్ధతులలో వ్యక్తిగత ప్రార్ధన అత్యంత ప్రభావవంతమైనది.
- యేసుక్రీస్తు ప్రభువు వారు ఒక విషయాన్ని గురించి ప్రార్ధించేటప్పుడే ఆవిషయమై కృతజ్ఞతాస్తుతులు చెల్లించారు.
- బైబిల్ గ్రంధములో అనేకమంది ప్రార్ధనా వీరుల ఉన్నప్పటికీ యేసుప్రభువు వారి ప్రార్ధన మనకు మాదిరికరమైనది.

# ప్రార్ధనను గురించి అపోస్తలులు తెలియజేసిన విషయాలు

1) అ.కా(2:42) : వారు అపోస్తలుల భోద యందును, ప్రార్ధనయందును, సహవాసమందును, రొట్టె విరచుట యందును ఎడతెగక ఉండిరి.

2) అ.కా(12:5) : సంఘమయితే పేతురు కొరకు అత్యాసక్తితో ప్రార్ధన చేయుచుండెను.

3) రోమా(8:26) : ఏలయనగా యుక్తముగా ఏలాగు ప్రార్ధన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు.

4) రోమా(10:13) : ప్రభువు నామమును బట్టి ప్రార్ధన చేయువాడెవడో, వాడు రక్షింపబడును.

5) రోమా(12:12) : ప్రార్ధనయందు పట్టుదల కలిగి ఉండుడి.

6) ఎఫెసీ(6:18) : ఆత్మ వలన, ప్రతి సమయమందును, ప్రతి విధమైన ప్రార్ధనను, విజ్ఞాపనను చేయుచు, ఆ విషయమై పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపనము చేయుచు మెలకువగా ఉండుడి.

7) ఫిలిప్పీ(4:6) : దేనిని గూర్చియు చింతించకుడి గాని, ప్రతి విషయములోను ప్రార్ధన విజ్ఞాపనముల చేత, కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము, యేసుక్రీస్తు వలన మీ హృదయములకు, మీ తలంపులకు కావలి ఉండును.

8) కొలస్సీ(4:2) : ప్రార్ధనయందు నిలకడగా ఉండి, కృతజ్ఞత గలవారై దానియందు మెలకువగా ఉండుడి.

9) 1 థెస్స(5: 13) : యెడతెడక ప్రార్ధన చేయుడి.

10) 1తిమోతి(2:1-3) : మనము సుఖముగానూ, నెమ్మదిగానూ బ్రతుకు నిమిత్తము అన్నింటికంటే ముఖ్యముగా మనుష్యులందరికొరకును, రాజుల కొరకును, అధికారులందరి కొరకును విజ్ఞాపనములును, ప్రార్ధనలును, యాచనలును, కృతజ్ఞతాస్తుతులును చేయవలెనని హెచ్చరించుచున్నాను.

11) 1 తిమోతి(2:8) : ప్రతి స్థలమందు పురుషులు కోపమును, సంశయమును లేనివారై , పవిత్రమైన చేతులెత్తి ప్రార్ధన చేయవలెను.

12) హెబ్రీ(4:16) : మనము కనికరిపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము.

13) యాకోబు(1:6) : అతడు ఏ మాత్రమును సందేహింపక అడుగవలెను.

14) యాకోబు(4:2) : మీరు దేవుని అడుగనందున మీకేమియు దొరకదు.

15) యాకోబు(5:15) : విశ్వాస సహితమైన ప్రార్ధన, ఆ రోగిని స్వస్థపరచును.

16) యాకోబు(5:16) : నీతిమంతుని విజ్ఞాపన మన:పూర్వకమైనదై, బహు బలము గలదై ఉండును.

17) 1 పేతురు(3:12) : ప్రభువు కన్ను నీతిమంతుల మీదను, ఆయన చెవులు వారి ప్రార్ధనల వైపునను ఉన్నవి.

18) 1 పేతురు(5:7) : ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి.

19) 1యోహాను(3:21,22): మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయనకు ఇష్టమైనవి చేయుచున్నాము గనుక, మనమేమి అడిగినను అది ఆయన వలన మనకు దొరకును.

20) 1 యోహాను(5:14): ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే.

# బైబిల్ గ్రంధములోని అనేకమంది చేసిన ప్రార్ధనలు

| వ.సం. | ప్రార్ధించిన వ్యక్తులు | ప్రార్ధించిన విషయం | బైబిల్ రిఫరెన్స్ |
|---|---|---|---|
| 1) | అబ్రహాము | కరుణ కొరకు | ఆది.15:2,3 |
| 2) | అబ్రహాము | ఇష్మాయేలు కొరకు | ఆది.17:18 |
| 3) | అబ్రహాము | లోతు కొరకు | ఆది.18:23-32 |
| 4) | అబ్రహాము | అబీమెలెకు కొరకు | ఆది.20:17 |
| 5) | హాగరు | ఓదార్పు కొరకు | ఆది.21:14-20 |
| 6) | అబ్రహాము దాసుడు | నడిపింపు కొరకు | ఆది.24:12-14 |
| 7) | ఇస్సాకు | సంతానం కొరకు | ఆది.25:21 |
| 8) | రిబ్కా | జవాబు కొరకు | ఆది.25:22 |
| 9) | యాకోబు | ఏశావు నుండి రక్షణ కొరకు | ఆది.32:9-12 |
| 10) | ఇశ్రాయేలీయులు | విడుదల కొరకు | నిర్గమ.2:23 |
| 11) | మోషే | విడుదల కొరకు | నిర్గమ.8:12 |
| 12) | మోషే | నీటి కొరకు | నిర్గమ.15:25 |
| 13) | మోషే | ఇశ్రాయేలీయుల కొరకు | నిర్గమ.32:31,32 |
| 14) | మోషే | మిర్యాము కొరకు | సంఖ్యా.12:13 |
| 15) | మోషే | తదుపరి నాయకుని కొరకు | సంఖ్యా.27:15-17 |
| 16) | మోషే | వాగ్దాన దేశ వీక్షణం కొరకు | ద్వితీ.3:23-25 |
| 17) | యెహోషువ | సహాయం, కృప కొరకు | యెహో.7:7-9 |
| 18) | గిద్యోను | ఋజువు కొరకు | న్యాయా.6:36,37 |
| 19) | సమ్సోను | నీటి కొరకు | న్యాయా.15:18 |
| 20) | సమ్సోను | బలం కొరకు | న్యాయా.16:18 |
| 21) | హన్నా | కుమారుని కొరకు | 1 సమూ.1:10,11 |
| 22) | సమూయేలు | ఇశ్రాయేలీయుల విజయం కొరకు | 1 సమూ.7:9 |
| 23) | దావీదు | సహాయం కొరకు | 1 సమూ.23:10-12 |
| 24) | దావీదు | నడిపింపు కొరకు | 2 సమూ.2:1 |
| 25) | దావీదు | ఆశీర్వాదం కొరకు | 2 సమూ.7:18-29 |
| 26) | సొలోమోను | జ్ఞానం కొరకు | 1 రాజులు. 3:6-9 |
| 27) | ఏలియా | విధవరాలి కుమారుని కొరకు | 1 రాజులు.17:20,21 |
| 28) | ఏలియా | బయలు ప్రవక్తలపై విజయం | 1 రాజులు.18:36,37 |
| 29) | ఎలీషా | పనివాని కొరకు | 2 రాజులు.6:17-20 |
| 30) | యెహోయాహాజు | విజయం కొరకు | 2 రాజులు.13:4 |
| 31) | హిజ్కియా | శత్రువుపై విజయం కొరకు | 2 రాజులు.19:15-19 |
| 32) | హిజ్కియా | స్వస్థత కొరకు | 2 రాజులు. 20:2,3 |

| | | | |
|---|---|---|---|
| 33) | యబ్బేజు | ఆశీర్వాదం కొరకు | 1 దిన. 4:10 |
| 34) | రూబేనీయులు | విజయం కొరకు | 1 దిన.5:20 |
| 35) | అబీయా సైన్యం | విజయం కొరకు | 2 దిన. 13:14 |
| 36) | ఆసా | విజయం కొరకు | 2 దిన.14:11 |
| 37) | యెహోషాపాతు | విజయం కొరకు | 2 దిన.18:31 |
| 38) | యెహోషాపాతు | సంరక్షణ కొరకు | 2 దిన.20:5-12 |
| 39) | యాజకులు | ఆశీర్వాదం కొరకు | 2 దిన.30:27 |
| 40) | మనష్షే | విడుదల కొరకు | 2 దిన.33:12,13 |
| 41) | ఎజ్రా | క్షమాపణ కొరకు | ఎజ్రా.9:6-15 |
| 42) | నెహెమ్యా | యూదుల కొరకు | నెహె.1:4-11 |
| 43) | యిర్మియా | కృప కొరకు | యిర్మి.14:7 |
| 44) | యెహెజ్కేలు | పరిశుద్ధత కొరకు | యెహె. 4:14 |
| 45) | దానియేలు | జ్ఞానం కొరకు | దాని.2:20-23 |
| 46) | దానియేలు | యూదుల కొరకు | దాని.9:4-19 |
| 47) | యోనా | కాపుదల కొరకు | యోనా. 2:1-9 |
| 48) | హబక్కూకు | న్యాయం కొరకు | హబ.1:2-4 |
| 49) | హబక్కూకు | విడుదల కొరకు | హబ.3:2-9 |
| 50) | కుష్ఠరోగి | స్వస్థత కొరకు | మత్త.8:2 |
| 51) | శతాధిపతి | దాసుని స్వస్థత కొరకు | మత్త.8:5-9 |
| 52) | ఇద్దరు గ్రుడ్డివారు | దృష్టి కొరకు | మత్త.9:27 |
| 53) | కనాను స్త్రీ | కుమార్తె స్వస్థత కొరకు | మత్త.15:21,22 |
| 54) | ఇద్దరు గ్రుడ్డివారు | దృష్టి కొరకు | మత్త.20ం30,31 |
| 55) | యాయీరు | కుమార్తె స్వస్థత కొరకు | మార్కు.5:23 |
| 56) | బర్తిలోమయి | దృష్టి కొరకు | మార్కు.10:7 |
| 57) | 10 మంది కుష్ఠరోగులు | స్వస్థత కొరకు | లూకా.17:13 |
| 58) | సుంకరి | క్షమాపణ కొరకు | లూకా. 18:13 |
| 59) | సిలువలో దొంగ | రక్షణ కొరకు | లూకా.23:42 |
| 60) | పేతురు | దొర్కాను బ్రతికించటం కొరకు | అ.కా.9:40 |
| 61) | సంఘం | పేతురు కొరకు | అ.కా.12:5,12 |
| 62) | పౌలు | పొప్లి తండ్రి కొరకు | అ.కా.28:8 |

# వ్యక్తిగత బైబిల్ ధ్యానము( PERSONAL BIBLE MEDITATION )

**1. వ్యక్తిగత బైబిల్ ధ్యానము అనగా నేమి?**

వ్యక్తిగతంగా ప్రశాంతమైన వాతావరణంలో ఒక నిర్ధిష్టమైన సమయంలో మనసును కేంద్రీకరించి దేవుని యొక్క స్వరాన్ని వినులాగున వాక్యాన్ని చదువుటను వ్యక్తిగత బైబిల్ ధ్యానము అంటారు.

**2. వ్యక్తిగత బైబిల్ ధ్యానమును ఎందుకు చేయాలి?**

i) దేవుని జ్ఞానం, తెలివి, మరియు వివేకము కొరకు -హోషెయ.(4:6),కీర్తన(119:130, 119:104)

ii) చక్కని ప్రవర్తన కొరకు -యెహోషువ(1:8)

iii) మంచి మార్గములో నడుచుకొనుటకొనుట కొరకు -కీర్తన(119:17)

iv) సత్యమును తెలుసుకొనుటకు -కీర్తన(119:112)

v) భాదలలో నెమ్మది కొరకు , సంతోషముగా ఉండుటకు-కీర్తన(119:50), కీర్తన(119:42, 119:103)

vi) పాపమునకు దూరముగా ఉండుటకు -కీర్తన(119:9,11)

vii ధన్యకరమైన జీవితమును జీవించుటకు -కీర్తన(1:2,3), ప్రకటన(1:3)

**3. వ్యక్తిగత బైబిల్ ధ్యానమును ఏవిధంగా చేయాలి?**

బైబిల్‌లో ఉన్న 66 బుక్స్‌లో ఏదో ఒక బుక్‌ను ఎంపిక చేసుకోవాలి. ( యోహాను సువార్త అయితే మంచిది) ఎంపిక చేసుకున్న బుక్‌లో మొదటి అధ్యాయం నుండి ప్రారంభించాలి.

ఒక పేరాగ్రాఫ్ లేదా 10 వచనాలను నెమ్మదిగా రెండు లేదా మూడు సార్లు నెమ్మదిగా చదవాలి.

చదువుతున్నప్పుడు దేవుడు ఏ విషయాల గురించి మనతో మాట్లాడుతున్నాడో శ్రద్ధగా ఆలకించాలి.

దేవుడు మాట్లాడుతున్నప్పుడు ఆ విషయాలను ఒక నోట్‌బుక్‌లో వ్రాసుకోవాలి.

**4. వ్యక్తిగత బైబిల్ ధ్యానము ద్వారా మనము అన్వయించుకోవలసిన విషయాలు ఏమిటి?**

i) దేవుడు ఏమైయున్నాడు? ఆయన **గుణలక్షణాలు** ఏమైనా ఉన్నాయా?

ii) ఒప్పుకోవలసిన **పాపం** లేదా **సరిచేసుకోవలసిన విషయాలు** ఏమైనా ఉన్నాయా?

iii) దేవుడు ఇస్తున్న **ఆజ్ఞ** ఏమైనా కలదా?

iv) దేవుడు ఇస్తున్న **వాగ్ధానం** ఏమైనా కలదా?

v) దేవుడు ఇస్తున్న **హెచ్చరికలు** ఏమైనా ఉన్నాయా?

vi) నేర్చుకున్న **క్రొత్త విషయాలు** లేదా అనుసరించవలసిన **మాదిరి** ఏమైనా కలదా?

**5. వ్యక్తిగత బైబిల్ ధ్యానమును ఎప్పుడు చేయాలి?**

ప్రతిరోజు ధ్యానించాలి - సామెతలు(8:34), ప్రతి ఉదయం ధ్యానించాలి - కీర్తన(63:1)

**6. వ్యక్తిగత బైబిల్ ధ్యానమును ఎంత సమయం చేయాలి?**

ప్రతి రోజు ఉదయం 15 నుండి 20 నిమిషాలు ధ్యానించవచ్చు.

మనం చేసే బైబిల్ ధ్యానం మనకు ఉపయోగకరంగా,ఆయన దృష్టికి ఇష్టంగాఉండాలి. కీర్తన(104:34)

**7. వ్యక్తిగత బైబిల్ ధ్యానమును ఎప్పటి వరకు చేయాలి?**

మనం చనిపోయే వరకు లేదా యేసుక్రీస్తు రెండవ రాకడలో వచ్చు వరకు బైబిల్‌ను ధ్యానించాలి?

# దేవుని వాక్యము

## I) దేవుని వాక్యమునకు గల మరికొన్ని పేర్లు:

| | |
|---|---|
| 1) ధర్మశాస్త్రము | : ద్వితీ(31:25,26), మత్త(5:18) |
| 2) పరిశుద్ధ లేఖనం | : రోమా(1:2-7), 2 తిమోతి(3:16,17) |
| 3) జీవ వాక్యం | : అ.కా(7:38), ఫిలిప్పీ(2:16), హెబ్రీ(4:12), గలతీ(3:21) |
| 4) ప్రవచన వాక్యం | : ప్రక(1:3) |
| 5) సత్య వాక్యం | : 2 తిమో(2:15), యోహా(17:17), కీర్తన(119:43) |
| 6) సమాధాన వాక్యం | : 2 కొరింథీ(5:19) |
| 7) క్రీస్తు వాక్యం | : కొలస్సీ(3:16), 1 పేతురు(2:3) |
| 8) దేవుని వాక్యం | : లూకా(11:28), హెబ్రీ(4:12) |
| 9) కృపావాక్యము | : అ.కా(14:3)(20:32) |
| 10) వాక్యము | : యోహాను(17:14) |

## II) దేవుని వాక్యమునకు పోలికలు:

| | |
|---|---|
| 1) నీరు | : కీర్తన(1:1-4), ఎఫెసీ(5:27) |
| 2) ఖడ్గము | : ఎఫెసీ(6:17), హెబ్రీ(4:12) |
| 3) అద్దము | : యాకోబు(1:23) |
| 4) దీపము | : కీర్త(119:105) |
| 5) విత్తనము | : 1 పేతురు(1:23) |
| 6) పాలు | : 1 పేతురు(2:2) |
| 7) రొట్టె | : యోహాను(6:51) |
| 8) తేనె | : కీర్త(19:10) |
| 9) సుత్తి | : యిర్మియా(23:29) |
| 10) అగ్ని | : యిర్మియా(20:9) |

## III) <u>దేవుని వాక్యము యొక్క లక్షణాలు:</u>

1) దైవావేశము వలన కలిగినవి : పరిశుద్ధాత్మ ప్రేరేపణ వలన కలిగినవి

వ్రాసిన రచయితలందరూ ప్రేరేపించబడ్డారు - 2 పేతురు(1:21)

వ్రాయబడిన గ్రంధాలన్నీ ప్రేరేపించబడెను - 2 తిమో(3:16)

వ్రాయబడిన పదాలన్నీ ప్రేరేపించబడెను - 1కొరిం(2:13), మత్త(4:4)

2) కీర్తన(19: 7-10) :

యధార్థమైనవి - ప్రాణమును తెప్పరిల్లజేయును.
నమ్మదగినవి - జ్ఞానము పుట్టించును
నిర్దోషమైనవి - హృదయమును సంతోషపరచును
నిర్మలమైనవి - కన్నులకు వెలుగిచ్చును
పవిత్రమైనవి - నిత్యము నిలుచును
సత్యమైనవి, న్యాయమైనవి, బంగారు కంటెను కోరదగినవి,
జుంటి తేనె ధారల కంటే మధురమైనవి.

3) లోపరహితమైనవి : 2 సమూ(7:28), ద్వితీ(18:21,22),కీర్తన(119:43,160), యోహ(17:17), 1తిమో(5:22)

4) పరిశుద్ధమైనవి : 2 తిమో(3:15), హెబ్రీ(12:14),1 థెస్స(4:5),1 తిమో(5:22)

5) నాశనము/అంతముకాలేనివి : యెష(40:8, 55:11, 59:21), మత్త(5:18), లూకా(16:7), యోహా(10:35)

## IV) <u>దేవుని వాక్యమును ఏవిధంగా ధ్యానించాలి?</u>

1) నెహెమ్యా(8:8) : దేవుని గ్రంధమును **<u>స్పష్టముగా</u>** చదివిరి.

2) కీర్తన(119:18) : ఆశ్చర్యమైన సంగతులు చూచునట్లు నా కన్నులు తెరువుము. ( **<u>ప్రార్థనాపూర్వకంగా</u>** )

3) కీర్తన(119:74) : నీ వాక్యము మీద నేను ఆశపెట్టుకొనియున్నాను. ( **<u>ఆశతో, ఆసక్తితో</u>** )

4) కీర్తన(119:97) : నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియమైనది.( <u>ఇష్టంగా</u> )

5) సామె(2:4) : వెండిని వెదకినట్లు.....దాచబడిన ధనమును వెదకినట్లు...చదవాలి.

6) కొలస్సీ(3:16) : క్రీస్తు వాక్యము మీలో **<u>సమృద్ధిగా</u>** నివశింపనియ్యుడి. ( హృదయంలో సమృద్ధిగా ఉండేలా చదవాలి)

## V) <u>దేవుని వాక్యమును ఎప్పుడు ధ్యానించాలి?</u>

1) కీర్తన(119:48) : నీవిచ్చిన వాక్యము ధ్యానించుటకై నా కన్నులు రాత్రిజాములు కాకమునుపే తెరచుకొందును.( **<u>వేకువజామున</u>** )

2) కీర్త(55:17) : సాయంకాలమున, ఉదయమున, మధ్యాహ్నమున నేను ధ్యానించుదును.

3) అ.కా(17:11) : **<u>ప్రతిదినము</u>** ధ్యానించవలెను. సామె(8:34), కీర్త(63:1)

4) కీర్త(1:2,3) : దివారాత్రములు ధ్యానించువాడు ధన్యుడు.

5) ద్వితీ(17:22) : తాను **<u>బ్రతుకు దినములన్నిటను</u>** యెహోవా గ్రంధమును చదువుచుండవలెను.

## VI) <u>దేవుని వాక్యమును ధ్యానించుట వలనే కలిగే ఉపయోగాలు/లాభాలు/మేలులు</u>

1) కీర్తన(119:9) : నడతను శుద్ధి చేస్తుంది.

2) కీర్తన(119:11) : పాపము చేయకుండా ఆపుతుంది(పరిశుద్ధతను కలిగిస్తుంది)

3) కీర్తన(119:24) : హృదయమునకు సంతోషమిస్తుంది.(కీర్తన.119:42,77)

4) కీర్తన(119:38) : దేవుని యెడల భయము పుట్టిస్తుంది.( కీర్తన.119:111)

5) కీర్తన(119:50) : బ్రతికిస్తుంది.

6) కీర్తన(119:52) : ఓదార్పును కలిగిస్తుంది.

7) కీర్తన(119:99,100) : విశేష జ్ఞానము కలిగిస్తుంది.

8)కీర్తన(119:105) : పాదములకు దీపముగా, త్రోవకు వెలుగుగా ఉంటుంది.

9) కీర్తన(119:133) : అడుగులు/ ప్రవర్తన స్థిరపరుస్తుంది.

10) కీర్తన(119:165,50) : నెమ్మది కలిగిస్తుంది.

11) కీర్త(1:3) : జీవితాన్ని ధన్యం చేస్తుంది( ప్రక.1:3, కీర్త.119:1 )

12) సామె(3:2) : దీర్ఘాయువును, సుఖజీవముతో గడుపు సం॥లను దయచేస్తుంది.

13) సామె(3:23,26) : కాలు చిక్కబడకుండా, తొట్రిల్లకుండా చేస్తుంది.(సామె.4:12)

14) సామె(4:22) : సర్వ శరీరమునకు ఆరోగ్యము కలిగిస్తుంది.

| | |
|---|---|
| 15)యాకోబు(1:21) | : ఆత్మలను రక్షిస్తుంది. |
| 16) 1 తిమోతి(3:15) | : శక్తిని దయచేస్తుంది. |
| 17) యోహా(17:17) | : సత్యమును తెలుపుతుంది.(కీర్తన.119:112) |
| 18) 2 కొరింథీ(5:19) | : సమాధాన పరుస్తుంది. |
| 19) హెబ్రీ(4:12) | : హృదయము యొక్క తలంపులను శోధించి, సరిచేస్తుంది. |
| 20) 1 యోహా(1:1) | : జీవింపజేస్తుంది. |

## VII) దేవుని వాక్యము పట్ల మన భాద్యత:

| | |
|---|---|
| 1) చదవాలి | : ద్వితీ(17:19),(31:11) |
| 2) ధ్యానించాలి | : కీర్త(1:2), హెబ్రీ(1:8) |
| 3) పఠించాలి | : ఎజ్రా(7:10), అ.కా(17:10-12) |
| 4) సంపాదించాలి | : యోబు(23:12), సామె(3:13) |
| 5) భద్రపరచుకోవాలి | : సామె(3:2,3), కీర్త(119:11) |
| 6) విధేయత చూపాలి | : యోహా(14:23,24), 1 యోహా(2:3) |
| 7) గైకొనాలి/నడవాలి | : కీర్త(119:9,105) |
| 8) నేర్పాలి /భోదించాలి | : 1 తిమో(4:11-13), ఎజ్రా(7:10) |

# <u>సహోవాసము( FELLOWSHIP )</u>

**1. సహోవాసము అనగా నేమి?**

ప్రభువైన యేసుక్రీస్తు నామములో రక్షణ పొందిన వారందరినీ కలిపి సంఘము అంటారు. విశ్వాసుల సమూహమే సంఘము. మారుమనస్సు పొందిన విశ్వాసుల మధ్య ఉండే సంభందాన్ని సహవాసం అంటారు.

- ప్రతిరోజు వక్తిగతంగా దేవుని ఆరాధిస్తూ, ప్రతి ఆదివారం విశ్వాసులందూ కలసి దేవుణ్ణి ఆరాధించాలి.
- విశ్వాసి తన జీవితంలో జరిగిన రక్షణ కార్యాన్ని గురించి సాక్ష్యమిస్తూ బాప్తిస్మము తీసుకోవాలి.
- ప్రభువు మన కొరకు కలువరి సిలువలో తన ప్రాణాన్ని అర్పించాడు. ఆయన త్యాగాన్ని జ్ఞానపకము చేసుకుంటూ, ప్రభువు శరీరానికి సాదృశ్యముగా ఉన్న రొట్టెలోను, రక్తానికి సాదృశ్యముగా ఉన్న ద్రాక్షారసములోనూ ప్రతి విశ్వాసి పాలుపొంపులు పొందాలి. ఈ కార్యక్రమాలన్నీ సంఘంలోనే జరుగుతాయి.

కాబట్టి **మారుమనస్సు పొందిన ప్రతి ఒక్కరూ సంఘానికి తప్పనిసరిగా వెళ్ళాలి.**

ఇది దేవుని ఆజ్ఞ.( హెబ్రీ.10:24), అపోస్తలుల కార్యములు(2:47).

**2. సహవాసము ఒక విశ్వాసికి ఎందుకు కావాలి?**

i) విశ్వాసులు అందరూ కలసి ప్రార్థన చేసుకొనుట కొరకు - అపోస్తలుల కార్యములు(2:42), యాకోబు(5:16)

ii) విశ్వాసులు అందరూ కలసి వాక్యాన్ని ధ్యానించుట కొరకు -అపోస్తలుల కార్యములు (2:42)

iii) విశ్వాసులు ఒకరినొకరు ఆదరించుకొనుటకు - 1 థెస్సలో.(4:18).

iv) విశ్వాసులు ఒకరినొకరు ప్రోత్సహించుకొనుటకు - (హెబ్రీ.10:24,25)

v) విశ్వాసులు ఒకరినొకరు హెచ్చరించుకొనుటకు -ఎఫెసీ(5:19)

vi) విశ్వాసులు ఒకరికొకరు సహాయం చేసుకొనుటకు - అపోస్తలుల కార్యములు(2:45,46)

**3. సహోవాసంలో ఉండకూడనివి ఏమిటి?**

i) కుల భేదాలు ఉండకూడదు. పేద, ధనిక తేడాలు ఉండకూడదు.

ii) అన్నీ నాకే తెలుసు అని ఏ ఒక్కరూ అనుకోకూడదు.

iii) ) అన్నీ నేనే చేయాలి అని అనుకోకూడదు.

iv) తోటి విశ్వాసులను తక్కువ చేసి మాట్లాడకూడదు.

v ) తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు.

vi) ఏమి జరిగిందో తెలుసుకోకుండా ఒకరి మీద నేరం మోపకూడదు, అపార్థం చేసుకోకూడదు.

**4. సహోవాసం లేకపోతే కలిగే నష్టాలు ఏమిటి?**

i) ఆత్మీయంగా అభివృద్ధి పొందలేరు. దేవుని బిడ్డల సహవాసంలో ఉండే ఆనందాన్ని కోల్పోతారు.

ii) ఒంటరిగా ఉంటూ, నాకెవరూ లేరు అనే భాద కలిగి ఉంటారు.

iii) అంతకు మునుపు విన్న వాక్యాల వలన ప్రయోజనం ఉండదు.

iv) ఏదైనా సమస్య వచ్చినప్పుడు సరైన పరిష్కారం చూపేవారు, ఆదరించేవారు ఉండరు.

v) దేవుని సహోవాసానికి, దేవుని బిడ్డల సహవాసానికి ఎవరయితే దూరమవుతారో వారు పాపానికి దగ్గరవుతారు.

vi) సహవాసానికి దూరముగా ఉండే వారిని సాతానుడు పాపం చేసే విధముగా ప్రేరేపిస్తాడు.

# వ్యక్తిగత సాక్ష్యము ( PERSONAL WITNESS )

**1. వ్యక్తిగత సాక్ష్యము అనగా నేమి?**

ప్రభువు ఒక వ్యక్తి జీవితంలో జరిగిన రక్షణ కార్యాన్ని గురించి ప్రభువు పక్షముగా ఆ వ్యక్తి అవిశ్వాసులకు వివరించుటను వ్యక్తిగత సాక్ష్యము అంటారు.

- విశ్వాసి తాను పొందిన అనుభవాన్ని లేక అనుభూతిని తెలియపర్చుట
- విశ్వాసి తనలో జరిగిన రక్షణ కార్యాన్ని ఒప్పుకొనుట.

**2. వ్యక్తిగత సాక్ష్యము ఎవరు చెప్పాలి?**

ప్రతి విశ్వాసి తప్పని సరిగా తన రక్షణ సాక్ష్యమును చెప్పాలి.

**3. వ్యక్తిగత సాక్ష్యమును ఎందుకు చెప్పాలి ?**

i) ఇది దేవుని ఆజ్ఞ కాబట్టి - లూకా(24:48)

ii) ఇది విశ్వాసి భాద్యత -అ.కా(26:16-18, 19, 23), మత్తయి(16:19), 1 యోహాను(1:7,8)

iii) మన కుటుంబములో,బంధువులలో, సమాజములో ఉన్న వారి రక్షణ నిమిత్తము-యూదా(1:23)

**4. వ్యక్తిగత సాక్ష్యమును ఏవిధముగా చెప్పాలి?** 10 నిమిషాలలో క్లుప్తంగా, స్పష్టంగా చెప్పాలి.

i) మారుమనస్సు పొందక మునుపు ఏవిధంగా ఉన్నారు? ( 3 నిమిషాలు )

ii) మారుమనస్సు పొందిన విధానం ఏమిటి? ( 4 నిమిషాలు )

iii) మారుమనస్సు పొందిన తరువాత స్థితి ఏవిధంగా ఉన్నది? ( 3 నిమిషాలు )

**5. వ్యక్తిగత సాక్ష్యమును ఎక్కడ చెప్పాలి?**

ఇంటిలో, బంధువులకు, స్నేహితులకు, సమాజంలో ఉన్నవారికి - అ.కా.(1:8),(10:24).

**6. వ్యక్తిగత సాక్ష్యమిచ్చువారికి ఉండవలసిన లక్షణాలు ఏమిటి?**

i) ఆసక్తితో ఉండాలి - తీతుకు(2:14), 1కొరింధీ(14:39)

ii) సంతోషముతో ఉండాలి - ఫిలిప్పీ(2:18)

iii) సిగ్గుపడకుండా ఉండాలి. - రోమా(1:16), 2 తిమోతి(2:8,15).

iv) పాపం చేయకుండా ఉండాలి - రోమా(2:21-23).

v) భయపడకుండా ఉండాలి - 2 తిమోతి(1:7), లూకా(12:4,12)

**7. బైబిల్ గ్రంధములో తమ వ్యక్తిగత సాక్ష్యమును తెలియజేసినవారు:**

i) పుట్టు గ్రుడ్డివాడు - (యోహాను.9:1-38)

ii) సమరయ స్త్రీ -హొ(యోహాను.4:39-42,4:1-28)

iii) అపవిత్రాత్మ పట్టిన వ్యకి - (మార్కు.5:1-26)

iv) శతాధిపతి - (మత్తయి.27:54)

v) శిష్యులు - (1 యోహాను.1:1-3)

vi) పౌలు -( అ.కా.26:16-23)

**8. ఎప్పటి వరకు విశ్వాసులు తమ వ్యక్తిగత సాక్ష్యం చెప్పాలి?**

మనం బ్రతికి ఉన్నంత వరకు - (2 తిమోతి.4:6,7)

యేసుక్రీస్తు రెండవ రాకడలో వచ్చు వరకు -(2 పేతురు.3:11,12)

# Parts in Salvation

Introduction: రక్షణలోని భాగాలు:

1. నీతిమంతునిగా తీర్చబడుట (పాపశిక్ష నుండి విడుదల) - (Justification)
2. పరిశుద్ధపరచబడుట (పాపశక్తి నుండి కాపుదల) - (Sanctification)
3. విమోచించబడుట (పాపసన్నిధి నుండి విమోచన) - (Glorification)

## 1 పాపశిక్ష నుండి విడుదల - (Justification):

### I. The Nature of God (దేవుని స్వభావం):

యిర్మీయా.23:6, 33:16, ఎజ్రా.9:5- దేవుడు నీతిమండు. నీతిన్యాయములు జరిగించువాడు.

నిర్గమ.23:7 - నేను దుష్టుని నిర్దోషిగా ఎంచను.

యెష.5:22-23 - దుష్టుడుని, నీతిమంతుడని, నీతిమంతుడిని దుష్టుడని తీర్పుతీర్చువానికి శ్రమ.

ద్వితీ.25:1- నీతిమంతుని నీతిమంతుడని, దోషిని దోషియని తీర్పుతీర్చవలెను.

### II. The Nature of Man (మానవుని స్వభావం)

రోమా.3:9- యూదులు, గ్రీకులు, అందరూ పాపం చేసినవారే.

రోమా.3:23- ఏ భేదమును లేదు, అందరునూ పాపం చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు.

రోమా.3:19- సర్వలోకం దేవుని శిక్షకు పాత్రమైయున్నది.

లూకా.16:15, లూకా.18:9- కొంతమంది మనుష్యుల యెదుట నీతిమంతులమని అనిపించుకొందురు.

రోమా.2:13- ధర్మశాస్త్రము వినువారు దేవుని దృష్టికి నీతిమంతులు కారు గాని ధర్మశాస్త్ర ప్రకారము ప్రవర్తించువారే నీతిమంతులుగా ఎంచబడుదురు.

### III. Solution (పరిష్కారం):

వాక్యమైయున్న యేసుక్రీస్తు మానవ శరీర ఆకారంలో జన్మించి, ధర్మశాస్త్రం ప్రకారం సంపూర్ణమైన జీవితం ఆ నీతిని తనయందు విశ్వాసముంచిన వారకి వరముగా ఇచ్చుచున్నాడు. రోమా.8:3-4

**నిర్వచనం:** నీతిమంతునిగా తీర్చబడుట క్షమించబడుటకంటే విశేషమైనది.

ఒక పాపి యేసుక్రీస్తు యొక్క నీతిని ధరించినప్పుడు ఆయన నీతిని బట్టి తండ్రయైన దేవుడు పాపిని పాపిగా చూడక నీతిమంతునిగా చూచుచున్నాడు.

### A. దేవుడు మనలకు ఎందుకు నీతిమంతులుగా తీర్చాలనుకున్నాడు?

2 కొరింథీ.5:21-మనమాయన యందు దేవుని నీతియగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసం పాపముగా చేయబడెను.

1 కొరింథీ.1:31- దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును, నీతియు(Justification),
పరిశుద్ధతము(Sanctification), విమోచనమునాయెను(Glorification).

రోమా.6:18,22 - పాపము నుండి విడిపింపబడి(Justification) దేవునికి దాసులైతిరి. ఇందుకు దేవునికి స్తోత్రము.
- ఇప్పుడు పాపము నుండి విమోచింపబడి(Glorification) దేవునికి దాసులైనందున పరిశుద్ధత (Sanctification) కలుగుటయే మీకు ఫలము. దాని అంతము నిత్యజీవము.

## B. నీతిమంతునిగా తీర్చబడుటకు సాధనములు:

**1. దేవుడు:** రోమా.8:33- నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే.

1 యోహాను.1:9 - మనము మన పాపములను ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేసియున్నారు

రోమా.6:23 - పాపము వలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము, మన ప్రభువైన క్రీస్తునందు నిత్యజీవము.

మార్కు.2:7- దేవుడొక్కడే తప్ప పాపములను క్షమించగలవారెవరునూ లేరు.

లూకా.7:49- పాపములు క్షమించుచున్న ఇతడు ఎవరు?

మార్కు.2:5 - (పక్షవాయువు గల వ్యక్తి), లూకా.7:48(పాపాత్మురాలైన స్త్రీ) - నీ పాపములు క్షమించబడియున్నవి.

**2. యేసుక్రీస్తు రక్తం:**

మత్తయి.26:28- పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందించబడుతున్న నిబంధన రక్తం.

ఎఫెసీ.1:7, కొలస్సీ.1:14- ఆయన రక్తం వలన మన అపరాధములకు క్షమాపణ కలిగియున్నది.

హెబ్రీ.9:14 - నిత్యుడగు ఆత్మ ద్వారా తన్ను తాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తుయొక్క రక్తము, నిర్జీవ క్రియలను విడిచి జీవము గల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షినఎంతో యెక్కువగా శుద్ధిచేయును.

రోమా.5:9 - కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి తప్పించబడుదుము.

**3. విశ్వాసం:**

అ.కా.13:39 - మీరు ధర్మశాస్త్రము వలన ఏ విషయములో నీతిమంతులుగా తీర్చబడలేకపోతిరో , విశ్వసించు ప్రతివాడును ఈయన వలన నీతిమంతులుగా తీర్చబడును.

రోమా.3:26 - దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచు నిమిత్తం తాను నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను.

రోమా.3:28 - కాగా ధర్మశాస్త్రసంబంధమైన క్రియలు లేకుండా విశ్వాసము వలననే మనుష్యులు నీతిమంతులముగా తీర్చబడుచున్నారని నమ్ముచున్నాము.

రోమా.3:30 - దేవుడు ఒక్కడే, గనుక సున్నతి గలవారిని విశ్వాసమూలముగాను, సున్నతి లేని వారిని విశ్వాసము ద్వారాను నీతిమంతులనుగా తీర్చును.

రోమా.4:3 - అబ్రహాము దేవునిని నమ్మెను అది అతనికి నీతిగా ఎంచబడెను.

రోమా.4:5 - భక్తిహీనుని నీతిమంతునిగా తీర్చువానియందు విశ్వాసముంచు వానికి దాని విశ్వాసం నీతిగా ఎంచబడుచున్నది.

రోమా.4:7,8 - కాగా ధర్మశాస్త్రసంబంధమైన క్రియలు లేకుండా విశ్వాసము వలననే మనుష్యులు నీతిమంతులముగా తీర్చబడుచున్నారని నమ్ముచున్నాము.

రోమా.5:1 - కాబట్టి మనము విశ్వాసము మూలముగా మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము.

రోమా.10:9 - యేసుప్రభువని నీవు నీ నోటితో ఒప్పుకొని, దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెనని నీవు నీ హృదయమందు విశ్వసించిన యెడల రక్షించబడుదువు.

గలతీ.3:24 - మనము విశ్వాసమూలమున నీతిమంతులమని తీర్చబడునట్లు క్రీస్తునొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను.

ఎఫెసీ.2:8,9 - మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే.

ఫిలిప్పీ.3:9 - ధర్మశాస్త్రము వలననైన నానీతిని గాక, విశ్వాసమును బట్టి దేవుడు అనుగ్రహించు నీతిని సంపాదించుకున్నాను

హెబ్రీ.11:1 -విశ్వాసం నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి ఉన్నవనుటకు ఋజువునైయున్నది.

హెబ్రీ.11:4 - హేబేలు విశ్వాసమును బట్టి నీతిమంతుడని సాక్ష్యము పొందెను.

హబ.2:4 - నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును.

హెబ్రీ.8:12 - నేను వారి దోషము విషయమై దయగలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనని ప్రభువు సెలవిచ్చుచున్నాడు.

**4. దేవుని కృప వలన:**

రోమా.3:24 - నమ్మువారు కృపచేతనే క్రీస్తు యేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు.

రోమా.5:2 - ఆయన ద్వారా మనము విశ్వాసము వలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై, అందులో నిలచియుండి దేవునిమ మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయపడుచున్నాము.

ఎఫెసీ.2:8,9 - మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే.

తీతుకు.3:7 - మనమాయన కృప వలన నీతిమంతులముగా తీర్చబడియున్నాము.

## C. నీతిమంతునిగా తీర్చబడ్డాము అనుటకు ఆధారాలు :

మత్తయి.7:17 - ప్రతిమంచి చెట్టు మంచి ఫలములు ఫలించును, పనికిమాలిన చెట్టు కాని ఫలములు ఫలించును.

మత్తయి.7:20 - కాబట్టి మీరు వారి ఫలముల వలన వారిని తెలిసికొందురు.

మత్తయి.12:37 - నీ మాటలను బట్టి నీతిమంతుడవని తీర్పునొందుదువు. నీ మాటలనుబట్టియే అపరాధివని తీర్పునొందుదువు.

యాకోబు.2:21 - ప్రాణము లేని శరీరమెలాగు మృతమో అలాగే క్రియలు లేని విశ్వాసము మృతము.

ఎఫెసీ.2:10, 1తిమోతి.2:6, తీతుకు.3:8, అ.కా.9:36- నీతిమంతునిగా తీర్చబడిన వారు సత్క్రియలు చేస్తారు.

నీతిమంతునిగా తీర్చబడిన వారు మాటల్లో, చూపులలో, క్రియలలో, ప్రవర్తనలో చాలా ప్రత్యేకంగా ఉంటారు.

లోకంలో మారుమనస్సు పొందని అవిశ్వాసులకు మరియు వీరికి చాలా తేడాలుంటాయి.

## D. నీతిమంతునిగా తీర్చబడుట వలన లాభాలు ఏమిటి?

యోహాను.1:12 - తన్ను ఎందరంగీకరించిరో వారందరికీ దేవుని పిల్లలయ్యే అధికారం అనుగ్రహించెను.

రోమా.5:1 - కాబట్టి మనము విశ్వాసము మూలముగా మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము.

ఎఫెసీ.1:13 - మీరును సత్యవాక్యమును అనగా మీ రక్షణ సువార్తను విని దేవుని యందు విశ్వాసముంచి వాగ్ధానము చేయబడిన ఆత్మ చేత ముద్రించబడితిరి.

రోమా.5:2 - ఆయన ద్వారా మనము విశ్వాసము వలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై.

ఎఫెసీ.2:13 - అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తుయేసునందు క్రీస్తు రక్తము వలన సమీపస్థులైయున్నారు

ఎఫెసీ.2:12 - మునుపు దేవుడు లేని ప్రజలు ఇప్పుడు నిజదేవుని ప్రజలు.

1 పేతురు.2:9- మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు.

కొలస్సీ.1:13 - ఆయన మనలను ప్రస్తుత అంధకార సంబంధమైన అధికారంలో నుండి విడుదల చేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులుగా చేసెను.

# పరిశుద్ధపరచబడుట (పాపశక్తి నుండి కాపుదల) - Sanctification

## I. పరిచయం :

నిర్వచనం: ఒక విశ్వాసి తన స్వభావాన్ని, అలవాట్లను, ప్రవర్తనను దేవుని శక్తితో (లేదా) సహాయంతో మార్చుకొనుచూ, పాపాని కి

దూరమవుతూ, దేవునికి దగ్గరవుతూ ఉండే ప్రక్రియను పరిశుద్ధపరచబడుట అంటారు.

పరిశుద్ధపరచబడుట అనేది నీతిమంతునిగా తీర్పు పొందిన జీవితం యొక్క ఫలితాన్ని చూపుతుంది.

## II. విశ్వాసి ఎందుకు పరిశుద్ధముగా జీవించాలి?

### 1. దేవుని ఆజ్ఞ:

1 పేతురు.1:14,16 - నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి. మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడు గనుక మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి.

యాకోబు.4:8 -పాపులారా,మీ చేతులను శుభ్రము చేసికొనుడి. ద్విమనస్కులారా, మీ హృదయములను పరిశుద్ధపరచుకొనుడి.

1తిమోతి.6:14 -మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షమగు వరకు నీవు నిష్కళంకముగాను, అనింద్యముగానూ ఉండవలెను.

ఫిలిప్పీ.2:14 -మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య, నిరపరాధులును నిష్కళంకులును అనింధ్యులునై ఉండుడి.

### 2. దేవుని చిత్తం:

1 థెస్స.4:5 -కామాభిలాషయందు కాక, పరిశుద్ధతయందును ఘనతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది ఎరిగియుండుటయే దేవుని చిత్తము.

1 థెస్స.4:7 -పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెను గాని అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు.

1 కొరింథీ.1:2 -క్రీస్తుయేసు నందు పరిశుద్ధపరచబడిన వారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారు.

### 3. దేవుని హెచ్చరిక:

2 పేతురు.3:10 -జీవమును ప్రేమించి మంచి దినములు చూడగోరువాడు చెడ్డదాని పలుకకుండ తన పెదవులను కాచుకొనవలెను.

2 తిమోతి.2:16 -అపవిత్రమైన వట్టి మాటలకు విముఖుడవైయుండుము.

2 తిమోతి.2:19 -ప్రభువు నామమును ఒప్పుకొను ప్రతివాడును దుర్నీతి నుండి తొలగిపోవలెను.

1 తిమోతి.5:22 -పరుల పాపములో పాలివాడవై యుండకుము. నీవు పవిత్రుడవుగా ఉండునట్లు చూచుకొనుము.

### 4. దేవుని పని చేయుటకు అర్హత:

2 తిమోతి.2:21 -ఎవడైనను తనను తాను ప్రత్యక్షపరచుకొనిన యెడల వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును.

### 5. దేవునిని పరలోకంలో చూచుటకు అర్హత:

మత్తయి.5:8 -హృదయశుద్ధి గలవారు ధన్యులు. వారు దేవుని చూచెదరు.

హెబ్రీ.12:14 -పరిశుద్ధత లేకుండా ఎవరునూ ప్రభువును చూడలేరు.

## III. పరిశుద్ధపరచబడుటలోని మూడు విధములు:

### 1. స్థానమును బట్టి పరిశుద్ధత(Positional Sanctification) :

(ఇది మారుమనస్సు పొందిన వెంటనే జరిగినది.)

1 కొరింథీ.1:2,31 -క్రీస్తు యేసునందు పరిశుద్ధపరచబడినవారై అని ఉన్నది. పరిశుద్ధులుగా చేయువాడు పరిశుద్ధాత్మ దేవుడు.

హెబ్రీ.10:10 -యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారే అర్పించబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము

1 కొరింథీ.6:11 -ప్రభువైన యేసుక్రీస్తు నామమున మీరు ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి.

2 థెస్స.2:13 -ఆత్మ మిమ్మును పరిశుద్ధపరచుట వలనను, మీరు నమ్ముట వలనను, రక్షణ పొందుటకు దేవుడు ఆది నుండి మిమ్ములను ఏర్పరచుకొనెను.

### 2. అనుదిన జీవితంలో పరిశుద్ధునిగా చేయబడుట(Progressive and practical Sanctification) :

(ఇది ప్రతిదినం విశ్వాసి జీవితంలో జరుగుతూ ఉంటుంది.)

2 కొరింథీ.7:1 -దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తిచేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము.

1 కొరింథీ.1:14,15 -నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి.

ఫిలిప్పీ.3:12 -నేను ఇదివరికే గెలిచితిననియైనను, ఇదివరికే సంపూర్ణసిద్ధి పొందితిననియైనను నేను అనుకొనుట లేదు గాని నేను గురియొద్దకు పరిగెత్తుచున్నాను.

2 కొరింథీ.2:18 -మనము ప్రభువు యొక్క మహిమను అద్దము వలె ప్రతిఫలింపజేయుచు, మహిమ నుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము.

2 కొరింథీ.4:16 -మా బాహ్య పురుషుడు కృశించుచున్ననూ, అంతరంగ పురుషుడు దినదినము నూతన పరచుచున్నాడు.

1 కొరింథీ.1:8 -మన ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మీరు నిరపరాధులైయుండునట్లు ఆయన మిమ్మును అంతము వరకు స్థిరపరచును.

రోమా.8:14 -దేవుని ఆత్మచేత ఎందరు నడిపించబడుదురో వారందరూ దేవుని కుమారులైయుందురు.

రోమా.7:18 -నా శరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును. మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగుచున్నది. గానీ , దానిని చేయుట నాకు కలుగుట లేదు. కారణం నేను పాపనియమమునకు దాసుడనైయున్నాను.

రోమా.8:5 - శరీరానుసారులు శరీరవిషయముల మీద మనస్సు నుంతురు.
ఆత్మానుసారులు ఆత్మీయ విషయముల మీద మనస్సు నుంతురు.

## <u>3. సంపూర్ణముగా పరిశుద్ధపరచుట (Complete or Ultimate Sanctification) :</u>

(ఇది మరణం తర్వాత విశ్వాసికి వచ్చే స్థితి)

కొలస్సీ.1:22 -తన సన్నిదిని పరిశుద్ధులుగాను, <u>నిర్దోషులుగాను</u>, నిరపరాధులుగాను నిలువబెట్టుటకు....

1 థెస్స.5:23 -సమాధానకర్తయగు దేవుడే మిమ్మును <u>సంపూర్ణముగా పరిశుద్ధపరచబడును</u> గాక.

యూదా.1:24 -తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును <u>నిర్దోషులనుగా</u> నిలవబెట్టును.

ఫిలిప్పీ.3:21 -సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తిని బట్టి ఆయన మన దీన శరీరమును తన మహిమ గల శరీరమునకు <u>సమరూపము</u> గలదానిగా మార్చును.

1యోహాను.3:2 -మనము దేవుని పిల్లలమై ఉన్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు <u>ఆయన ఉన్నట్టుగానే</u> ఆయనను చూతుము గనుక <u>ఆయనను పోలియుందుమని</u> ఎరుగుదుము.

## IV. <u>పరిశుద్ధముగా జీవించుటకు ఏమి చేయాలి?</u>

మత్తయి.26:41 -మీరు శోదనలో పడిపోకుండునట్లు మెలకువ కలిగి <u>ప్రార్ధన</u> చేయుడి.

కీర్తన.119:11 - నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయంలో నీ <u>వాక్యము</u> ఉంచుకొని యున్నాను.

2 తిమోతి.2:22 - నీ యౌవచ్ఛలనుండి పారిపొమ్ము. పవిత్ర హృదయులై <u>ప్రభువునకు ప్రార్ధన చేయువారితో</u> (విశ్వాసులతో సహవాసం) కూడ నీతిని,విశ్వాసమును, ప్రేమను సమాధానమును వెంటాడుము.

రోమా.6:6 - మనమికను పాపమునకు దాసులము కాకుంటకు పాపశరీరము నిరర్ధకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడా <u>సిలువవేయబడెనని</u> (మరణించెను)యెరుగుదుము.

రోమా.6:11 - పాపము విషయమై <u>మృతులుగా</u>నూ, దేవుని విషయమై క్రీస్తుయేసునందు సజీవులుగానూ, మిమ్మును మీరే ఎంచుకొనుడి.

రోమా.6:13 -మీ అవయువములను <u>నీతి సాధనములుగా</u> దేవునికి అప్పగించుకొనుడి.

రోమా.6:16 - దేవుని <u>నీతికి</u> విధేయులై ఉండుడి. మీరు దేనికి విధేయులై ఉంటారో దానికి దాసులు.

## V. నీతిమంతునిగా తీర్చబడుటకు , పరిశుద్ధపరచబడుటకు మద్య ఉన్నపోలికలు మరియు తేడాలు:

| వ.సం. | నీతిమంతులుగా తీర్చబడుట | పరిశుద్ధపరచబడుట |
|---|---|---|
| 1. | ఇది మన స్థానమునకు సంభందిచినది | ఇది మన స్థితికి సంభందించినది. |
| 2. | ఇది దేవుడు మన కొరకు చేయునది. | ఇది దేవుడు మనలో చేయునది. |
| 3. | ఇది ఒక్క సారి జరుగు కార్యము. | ఇది కాలక్రమమున జరుగు కార్యము. |
| 4. | ఇది మనలను సురక్షితముగా ఉంచును. | ఇది మనలకు ఆరోగ్యముగా ఉంచును. |
| 5. | ఇది పాపము వలన వచ్చు శిక్షను తీసివేయును | ఇది పాపము యొక్క శక్తి నుండి కాపాడును. |
| 6. | క్రీస్తు మరణము మనలను నీతిమంతులుగా చేసినది. | |

క్రీస్తుతో మరణించుట వలన పరిశుద్ధులమైయున్నాము.

## VI. ముగింపు:

- పరిశుద్ధతయందును,ఘనతయందును తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అదిఎరిగియుండుటయే దేవుని చిత్తము. (1 థెస్స.4:5)
- పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెను గాని అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు.(1 థెస్స.4:7)
- విశ్వాస ప్రేమల కవచము, రక్షణ నిరీక్షణయను శిరస్త్రాణమును ధరించుకొందము.(1 థెస్స.5:8,9, రోమా.8:24)
- సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచునుగాక. మీ ఆత్మయు, జీవమును, శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక. (1 థెస్స.5:23,24, హెబ్రీ.5:10)

# <u>రక్షణ నిశ్చయత (Assurance of Salvation)</u>

I. **<u>నిర్వచనం:</u>** ఒక వ్యక్తి యేసుక్రీస్తుని స్వంత రక్షకునిగా అంగీకరించిన తరువాత కచ్చితముగా నేను రక్షించబడ్డాను, ఒకవేళ ఈ క్షణములో చనిపోతే పరలోకంలో ఉంటాను అనే నమ్మకాన్ని రక్షణ నిశ్చయత అంటారు.

## II. <u>రక్షణ నిశ్చయత లేకపోవుటకు కారణాలు:</u>

<u>1. సాతాను ప్రణాళిక:</u> సాతాను మోసం చేస్తాడు. మారమనస్సు పొందిన వారిని పొందలేదని చెబుతాడు. సాతాను ఏర్పరచబడిన వారిని సయితము మోసం చేస్తాడు.

1 కొరింథీ.6:9 - మోసపోకుడి.

గలతీ.6:7 - మోసపోకుడి.

2 కొరింథీ.11:3 - సర్పము తన కుయుక్తి చేత హవ్వను మోసపరచినట్లు, క్రీస్తు సరళతనుండియు పవిత్రత నుండియుఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను.

ఎఫెసీ.4:30 - మీరు విమోచన దినము వరకు ముద్రించబడియున్నారు.

ద్వితీ.32:4 - దేవుని కార్యములన్నీ సంపూర్ణములు

<u>2. సాతానుడు భ్రమ పరచుట:</u> మారుమనస్సు పొందని వారిని మీరు పొందారు అని చెబుతుంటాడు.

1 యోహాను.4:6 - సత్యమైన ఆత్మయేదో భ్రమపరచు ఆత్మయేదో తెలుసుకొనుడి.

<u>3. మారుమనస్సు పొందిన ఆ సమయమును మరచిపోవుట.</u>

<u>4. పాపముతో పోరాడుట.</u> పదే పదే పాపం చేస్తున్నప్పుడు నేను మారుమనస్సు పొందానా లేదా అనే అనుమానం వస్తుంది. మారుమనస్సు పొందిన విధానం మరచిపోవటం.

<u>5. తప్పుడు సిద్ధాంతాల భోద వలన:</u> నీవు మారమనస్సు పొందానని నీవు చెప్పలేవు. ఎందుకంటే నీవు వినుచున్నది దేవుని వాక్యం కాదు.

<u>6. వాక్యభాగాలను సరిగా అర్థంచేసుకోలేక పోవటం:</u>

మత్తయి.22:29- మీరు లేఖనములను గాని దేవుని శక్తిని గాని మీరు ఎరుగకయే పొరబడుచున్నారు.

నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును నమ్మని వారిని శిక్ష విధించబడును.

ఇంకా బాప్తిస్మము పొందలేదు కదా. నేను రక్షణ పొందలేదు అని అనుకుంటారు.

## III. రక్షణ నిశ్చయతకు ఆధారాలు:

**1. దేవుని వాక్యం:**

కొలస్సీ.1:13 - ఆయన మనలను ప్రస్తుత అంధకారసంభందమైన అధికారంలో నుండి విడుదల చేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను.

ఫిలిప్పీ.1:6 - ఈ సత్క్రియను ఆరంభించినవాడు యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాము

కీర్తన.103:12 - నీ పాపములను తూర్పుకు, పడమరకు ఎంత దూరమో అంత దూరపరచియున్నాను.

హెబ్రీ.10:17 - వారి పాపములను వారి అతిక్రమములను ఇంకనూ ఎన్నటికినీ జ్ఞాపకము చేసికొనను.

యెషయా.38:17 - నీ వీపు వెనుకతట్టు నా పాపములిన్నియు నీవు పారవేసితివి.

యెషయా.43:25 - నీ పాపములను నేను జ్ఞాపకము చేసికొనను.

రోమా.8:1 - ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి యే శిక్షావిధియు లేదు.

**2. యేసుక్రీస్తు యొక్క వాగ్దానం:**

యోహాను.1:12 - తనను ఎందరంగీకరించిరో వారందరికీ తన పిల్లలయ్యే అధికారం అనుగ్రహించెను.

యోహాను.3:16 - నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.

యోహాను.3:36 - దేవుని కుమారుని యందు విశ్వాసముంచు వాడే నిత్యజీవము గలవాడు.

యోహాను.5 - మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడు.

యోహాను.17:11 - నీవు నాకు అనుగ్రహించిన వారిని నీ నామమందు కాపాడుము.

యోహాను.10:28 - నేను వాటికి నిత్యజీవము నిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికినీ నశింపవు. ఎవడును వాటిని నా చేతిలో నుండి అపహరింపడు.

**3. పరిశుద్ధాత్మ దేవుని సాక్ష్యం:**

రోమా.8:26 - మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో సాక్ష్యము చెప్పుచున్నాడు.

గలతీ4:6 -తన కుమారుని యొక్క ఆత్మను మీ హృదయంలోనికి పంపెను.

1 యోహాను.4:13 - ఆయన తన ఆత్మలో పాలు దయచేసియున్నాడు.

1 యోహాను.3:24 - ఆయన మన యందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మ మూలముగా తెలిసికొనుచున్నాము.

**4. విశ్వాసి ప్రవర్తన:**

1 యోహాను.4:13 - మనము దేవునియందున్నాము.

2 కొరింథీ,5:17 - ఎవడైననూ క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి. పాతవి గతించెను. ఇవిగో క్రొత్తవాయెను.

1 యోహాను.3:8 - పాపము చేయువాడు అపవాది సంబంధి.

1 యోహాను.5:18 - దేవుని మూలముగా పుట్టినవాడు తన్ను తాను భద్రము చేసికొనును.

1 యోహాను.2:29 - ఆయన నీతిమంతుడని మీరెరిగియున్న యెడల నీతిని జరిగించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టియున్నాడని యెరుగుదురు.

1 యోహాను.2:3 - మనమాయన ఆజ్ఞలను, దీనివలననే ఆయనను ఎరిగియున్నామని తెలిసికొందుము.

**5. దేవుని ప్రేమ నీలో కనబడుట:**

మనుష్యులను స్వార్థం లేకుండా ప్రేమించుట ఎవరి వల్ల కాదు. ఇది దేవునితోనే సాధ్యం.

మత్తయి.7:12 - మనుష్యులు మీకు ఏమి చేయవలెనని కోరుదురో మీరునూ వారికి అలాగుననే చేయుడి.

గలతీ.5:14 - ధర్మశాస్త్రమంతయు నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూర్ణమైయున్నది.

మత్తయి.22:39 - నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించవలెను.

1 యోహాను.3:14 - ప్రేమ లేనివాడు మరణమందు నిలిచియున్నాడు. తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు. ఏ నరహంతకునియందనూ నిత్యజీవముండదు.

# బాప్తిస్మము ( BAPTISM )

**I) <u>నిర్వచనం:-</u>** విశ్వాసి తనలో జరిగిన రక్షణ కార్యాన్ని గూర్చి బహిరంగంగా సాక్ష్యమిచ్చుటను బాప్తిస్మము అంటారు. **BAPTISM** అనే పదము **BAPTIZO** అనే గ్రీకు పదమునుండి వచ్చినది. **BAPTIZO** అనగా ముంచుట అని అర్థము.

## II) బాప్తిస్మము ఎందుకు తీసుకోవాలి?

(1) ఇది దేవుని ఆజ్ఞ - ( మత్తయి.28:19) (2) క్రీస్తు మాదిరిగా ఉన్నారు - ( మత్తయి.3:15,16)
(3) అపోస్తలులు మాదిరిగా ఉన్నారు - ( అ.కా.2:19)

## III) బాప్తిస్మము ఎవరు తీసుకోవాలి?

మారుమనస్సు పొంది అనగా యేసుక్రీస్తు యెదుట తన పాపములను ఒప్పుకొన్న ప్రతి విశ్వాసి తప్పనిసరిగా బాప్పిస్మము తీసుకోవాలి.

## IV) బాప్తిస్మము ఎప్పుడు తీసుకోవాలి?

మారుమనస్సు పొందిన వెంటనే తీసుకోవాలి. ఒకటి లేదా రెండు సంవత్సరాలు ఆగవలసిన అవసరం లేదు. సంఘం మరియు తోటి విశ్వాసుల వీలును బట్టి ఎప్పుడైనా తీసుకోవచ్చు.

## V) బాప్తిస్మము ఎలా తీసుకోవాలి?

సంఘం మరియు తోటి విశ్వాసుల సమక్షంలో తనలో జరిగిన రక్షణ కార్యాన్ని తెలియజేయాలి. బలవంతముగా కాక ఇష్టపూర్వకముగానే తీసుకోవాలి. తన ఇష్టాన్ని అక్కడ ఉన్న సంఘానికి తెలియజేయాలి.

## VI) బాప్తిస్మమునకు మరియు రక్షణకు గల తేడాలు ఏమిటి?

(1) ఒక వ్యక్తి ఏదో ఒక మీటింగ్‌లోనో, రిట్రీట్‌లోనో తన పాపములను ఒప్పుకొని ఉంటారు. ఎవరయితే పాపములను ఒప్పుకున్నారో వారు చెప్పే వరకు ఇతరులకు వారు రక్షణ పొందారని తెలియదు. అంటే రక్షణ అనేది ఒక వ్యక్తి జీవితంలో రహస్యముగా జరుగుతుంది. కానీ బాప్తిస్మము ద్వారా రక్షణ విషయం సంఘమంతటికీ తెలుస్తుంది.

(2) బాప్తిస్మము మరియు రక్షణ రెండూ ఒకటి కాదు. రక్షణ పొందిన తరువాత మాత్రమే బాప్తిస్మము తీసుకోవాలి. (అ.కా.2:38),(మత్తయి.3:6),(అ.కా.2:41, 8:35,36, 18:8)

(3) రక్షణ పొందిన వారి స్వభావం మరియు అలవాట్లు మారతాయి. రక్షణ పొందకుండా బాప్తిస్మము పొందిన మాత్రాన స్వభావం, అలవాట్లు మారవు. రక్షణకు ముందు ఉన్న బాప్తిస్మము వలన ఉపయోగం లేదు.

(4) ఒక వ్యక్తిని పరలోకానికి తీసుకువెళ్ళేది బాప్తిస్మము కాదు. పాపములు ఒప్పుకొనకుండా బాప్తిస్మము తీసుకున్నవారు పరలోకానికి వెళ్ళరు. (యోహాను.17:3, 3:16),(అ.కా.15:9)

(5) రక్షణ పొందినప్పుడే పరిశుద్ధాత్మ దేవుడు విశ్వాసి హృదయంలోనికి వచ్చేశాడు. అంతేకాని బాప్తిస్మము పొందే వరకు పరిశుద్ధాత్మదేవుడు విశ్వాసి హృదయంలోనికి రాకుండా ఉండడు. మరలా పరిశుద్ధాత్ముని కొరకు కనిపెట్టవలసిన అవసరం లేదు. (అ.కా.10:43), (యోహాను.16:8),(అ.కా.18:14-24)

# ఆరాధన ( Worship )

## I) ఆరాధన అంటే ఏమిటి?

దేవుని యొక్క గుణలక్షణాలను బట్టి ఆయనను మాటల ద్వారా, పాటల ద్వారా, పొగుడుటను ఆయనను మహిమపరచుటను ఆరాధన అంటారు. మ్రొక్కుట, నమస్కారము చేయుట, సాగిలపడుట, పూజించుట, మహిమపరచుట, ఘనపరచుట, హెచ్చించుట, కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట ఇవన్నీ ఆరాధనకు మారుగా బైబిల్‌లో వాడబడ్డాయి.

## II) ఎవరిని ఆరాధించాలి? ఎవరు ఆరాధించాలి?

(1) సృష్టికర్తను ఆరాధించాలి - ( రోమా.1:23)
(2) అన్నింటికంటె ముందుగా ఉన్న వానిని ఆరాధించాలి - (కొలస్సి1:16,17)
(3) వర్తమాన భూతకాలములలో వుండు వానిని ఆరాధించాలి - (ప్రకటన11:17)
- అనగా నిజదేవుడైన యేసుక్రీస్తును ఆరాధించాలి. (మత్తయి4:10), (కీర్తన96:4)
- మారుమనస్సు పొంది పరిశుద్ధ జీవితాన్ని జీవిస్తున్న ప్రతి విశ్వాసి దేవుణ్ణి ఆరాధించాలి.

## III) ఎందుకు ఆరాధించాలి?

(1) ఇది ఆజ్ఞ కాబట్టి - (నిర్గమ.20:4), (మత్తయి.22:37-40), (మత్తయి. 22:37-40),(1తిమోతి. 2:2)
(2) ఇది దేవునికి బహుప్రీతికరమైన పని - కీర్తన(96:8,9)
(3) ఆది సంఘస్తులు ఆరాధించారు కాబట్టి - (అ.కా.2:42)
(4) దేవుడు దూతల వలన ఆరాధించబడుతున్నారు.
అయితే మన ద్వారా ఆయన ఆరాధించబడాలని కోరుకుంటున్నాడు. ( యెషయా.6:3),(యెషయా.43:7)

## IV) ఎలా ఆరాధించాలి?

(1) దేవుడు ఏమైయున్నాడో ఆయన లక్షణాలను అర్థంచేసుకోవాలి.
ఉదా:-దయాళుడు ( 2దిన.7:3 ), నిత్యము ఉండేవాడు (యెషయా9:6)
పవిత్రుడు, నిర్దోషియు, నిష్కల్మషుడు పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడు (హెబ్రీ7:26)
(2) దేవుడు ఆయనకున్న లక్షణాలను బట్టి మనకేమి చేశాడో అర్థంచేసుకోవాలి.
(3) దేవుడు ఆత్మ గనుక ఆత్మతోను, సత్యముతోను ఆరాధించాలి (యోహను4:24)
(4) క్రమముగానూ, మర్యాదగానూ ఆరాధించాలి (1 కొరింథీ.14:33)

## V) ఏది ఆరాధన కాదు?

గట్టిగా అరవటం, గట్టిగా చప్పట్లు కొట్టడం, గంతులు వేయటం, భాషలు మాట్లాడటం ఆరాధన కాదు.

## VI) సంఘ ఆరాధనలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి?

(1) ఆరాధనలో ధీర్ఘ ప్రార్థనలు చేయకూడదు. అందరూ ఒకేసారి గట్టిగా ఆరాధించకూడదు.
(2) సమయాన్ని బట్టి ఒకరి తరువాత మరొకరు కొంత సమయం ఆరాధించాలి.
(3) అందరికీ వినిపించే విధంగా, స్పష్టంగా ఆరాధించాలి. మిగిలినవారు మనసులో ఏకీభవించాలి.
(4) దేవుడు దయచేసిన రక్షణను బట్టి సంతోషంతో ఆరాధించాలే కాని ఆరాధన మధ్యలో ఏడ్వకూడదు.
(5) ఆరాధన చివరలో అడిగివేడుకొనుచున్నాము తండ్రీ అని అనకూడదు. ఈ స్తుతి ఆరాధన యేసుక్రీస్తు నామములో సమర్పించుకొనుచున్నాము తండ్రీ అని అనాలి. అడిగేది ప్రార్థన, సమర్పించుకునేది ఆరాధన.

## VII) ఎప్పటి వరకు ఆరాధించాలి?

ప్రతిరోజు వ్యక్తిగతంగానూ, ప్రతి ఆదివారం సంఘంతో కలసి
మరణించే వరకు లేదా సంఘం ఎత్తబడేవరకు ఇంత గొప్ప రక్షణను దయచేసిన దేవుణ్ణి ఆరాధించాలి.

# రొట్టె(BREAD) మరియు ద్రాక్షారసము (WINE)

## I) ఉపోద్ఘాతం:

యేసుక్రీస్తు ప్రభువు వారు తన యొక్క చివరి దినాలలో ఈ రొట్టె మరియు ద్రాక్షారసమును తన శిష్యులకు పంచిపెట్టారు. దీనిని ప్రభువు బల్ల, ప్రభురాత్రి భోజనం, ప్రభు సంస్కారము అని కూడా పిలుస్తున్నారు. అయితే యేసుక్రీస్తు ప్రభువు వారు తన శరీరమునకు సాదృశ్యముగా రొట్టెను, తన రక్తమునకు సాదృశ్యముగా ద్రాక్షరసమును పంచిపెట్టారు.

## II) ఎందుకు రొట్టె మరియు ద్రాక్షారసమును తీసుకోవాలి?

(1) ఇది దేవుని ఆజ్ఞ - లూకా(22:19)

(2) దేవుడు మనకోసం సిలువలో చేసిన కార్యాన్ని జ్ఞాపకము చేసుకొనుటకు-

(3) అపోస్తలులు మాదిరిగా ఉన్నారు - (అ.కా.2:42) (4) పౌలుగారు కూడా ఆచరించాడు - (అ.కా.20:7)

## III) ఎప్పుడు ఈ కార్యక్రమమును ఆచరించాలి?

(1) ప్రతిదినము - (అ.కా.2:46) (2) ప్రతి ఆదివారమున -(20:7)

- జనవరి 1వ తేదీన, 6 నెలల కొకసారి, 3 నెలల కొకసారి, నెలలోని మొదటి వారంలో మాత్రమే తీసుకుంటే సరిపోదు. ప్రతివారం దేవునిని జ్ఞాపకము చేసుకొనవలసినదే.

## IV) ఎవరు రొట్టె మరియు ద్రాక్షారసమును తీసుకోవాలి?

(1) మారుమనస్సు పొందినవారు - (అ.కా.2:42) (2) పరిశుద్ధముగా ఉన్నవారు - (1 కొరింథీ.11:28,29)

(3) ప్రతిదినము తనను తాను భద్రము చేసుకొనుచున్నవారు- (1యోహాను.5:18)

## V) తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి?

(1) రొట్టె ప్రభువు శరీరమని మరియు ద్రాక్షారసము ఆయన రక్తమని వివేచింపక తీసుకోకూడదు.

(2) పాపం చేస్తూ దేవునితో సహవాసం లేకుండా తీసుకోకూడదు.

(3) తోటి విశ్వాసులతోనూ, ఇతరులతో సమాధానము లేకుండా తీసుకోకూడదు.

(4) ఒకవేళ తీసుకోకపోతే మీరెందుకు తీసుకోలేదని అడుగుతారేమోనని తీసుకోకూడదు.

(5) వివాహ సంభందమైన కార్యక్రమాలలో దీనిని ఆచరింపకూడదు.

(6) ఒకే గ్లాసును నోటికి అంటించుకుంటూ ద్రాక్షారసమును తీసుకోకూడదు.

(7) రొట్టెను నిజంగానే దేవుని శరీరమని, ద్రాక్షారసము నిజంగానే ఆయన రక్తమని అనుకోకూడదు. ఇవి కేవలం సాదృశ్యం మాత్రమే.

(8) సిద్ధపడి వచ్చిన వారు తమ చేతిని స్పష్టముగా చూపించాలి.

(9) చిన్న పిల్లలు, మారుమనస్సు పొందనివారు తీసుకోకూడదు.

## VI) ఎప్పటి వరకు రొట్టె మరియు ద్రాక్షారసమును తీసుకోవాలి?

ప్రతి ఆదివారం సంఘంతో కలసి మరణించే వరకు లేదా సంఘం ఎత్తబడేవరకు మన కొరకు తన ప్రాణాన్ని సమర్పించిన దేవుణ్ణి జ్ఞాపకము చేసుకొనుచూ రొట్టె మరియు ద్రాక్షారసమును తీసుకోవాలి.

# స్వేచ్ఛార్పణ ( Freewill Offering ) లేక ఇచ్చుట ( Giving )

## I) ఉపోద్ఘాతం:

(1) వ్యక్తిగత అతిశయంతో, లోక గౌరవం కొరకు కాకుండా దేవుని మహిమార్థమై మన తోటివారి మేలు కొరకు ఇచ్చేదిగా ఉండాలి.

(2) మరియు మన మేలు కొరకు ఇతరులు ఇచ్చినప్పుడు కూడా అంగీకరించాలి. దీనినే ఇచ్చి పుచ్చుకొనుట ( Give & Take ) అంటారు.

(3) ప్రభువు కొరకు ఇచ్చే దానిని ప్రభువు నుండి పొందుకుంటాం. ఇది బ్యాంక్‌లో డిపాజిట్ చేయుట లాంటిదే. ఉదా: పేద విధవరాలి స్వేచ్ఛార్పణ. (మార్కు.$12^{41-44}$ )

(4) ఇది ఒకరి అవసరతలు ఒకరు తీర్చుకొనుట కొరకు, ఒకరి భారాన్ని ఒకరు భరించుట కొరకు, అవసరతలలో పాలుపంచుకొనుట కొరకు, ఒకరిని ఒకరు పురిగొల్పుకొనుట కొరకు.

(5) అంటే మనలో ఉన్న దేవుని ప్రేమను క్రియారూపంలో చూపించుట అన్నమాట. దీనినే దేవుని సేవ అంటారు. దీని కొరకే దేవుని సంఘాలుంటాయి.

## II) ఈ స్వేచ్ఛార్పణ అంటే ఏమిటి?

ఇతరుల కొరకు దేవుని సేవార్థమై క్రీస్తు ప్రేమను క్రియారూపంలో చూపిస్తూ, ఇష్టపూర్వకంగా, స్వేచ్ఛగా, సంతోషంగా ఇచ్చేదానిని " స్వేచ్ఛార్పణ" అంటారు.

## III) మనం ఎందుకు ఇవ్వాలి?

దేవుడు సృష్టించిన ప్రజలందరికీ, ఆయన యొక్క ప్రీతికరమైన సేవ జరగాలి గనుక.

## IV) ఏవిధంగా ఇవ్వాలి?

| | | |
|---|---|---|
| (1) రహస్యంగా ఇవ్వాలి | - | ( మత్తయి.$6^{3}$),(లూకా.$18^{12}$ ) |
| (2) స్వేచ్ఛగా ( volunteer గా) మనంతట మనమే ఇవ్వాలి | - | ( 2కొరింథీ.$8^{2-4}$ ) |
| (3) సిద్ధమనస్సుతో ఇవ్వాలి | - | ( 2 కొరింథీ.$8^{12}$ ) |
| (4) నిశ్చయించుకొనిన ప్రకారం ఇవ్వాలి | - | ( 2 కొరింథీ.$9^{7}$ ) |
| (5) ఉత్సాహంగా ఇవ్వాలి | - | ( 2 కొరింథీ.$9^{7}$ ) |

## V) ఎంత ఇవ్వాలి?

| | |
|---|---|
| (1) కలిమి కొలదీ | - (2 కొరింథీ.$8^{12}$ ) |
| (2) వర్ధిల్లిన కొలదీ | - (1 కొరింథీ.$16^{2}$ ) |
| (3) సామర్థ్యం కంటే ఎక్కువగా | - (2 కొరింథీ.$8^{4}$ ) |
| (4) శక్తికి మించి కాకుండా ( దేవునికి ప్రీతికరంగా ) | - (2 కొరింథీ.$8^{12}$ ) |
| (5) కొలత, క్షమాపణ | - (లూకా.$6^{38}$ ) |
| (6) విత్తనం | - (2 కొరింథీ.$9^{10}$ ) |
| (7) కనీసం పదియవ భాగం | - (మలాకీ.$3^{10}$ ) |
| - వాటిని మానక వీటిని చేయాలి | - (మత్తయి.$23^{23}$ ) |
| - పరిసయ్యుడు మరియు సుంకరి ప్రార్థనలు | - (లూకా.$8^{12}$) |

## VI ) ఎన్ని సార్లు ఇవ్వాలి?

(1) ప్రతి ఆదివారం (తన యొద్ద నిలువ ఉంచుకొని) - (1 కొరింథీ.16[2])

(2) మాటిమాటికి (అవసరమైనప్పుడల్లా) - ( ఫిలిప్పీ. 4[16])

## VII) ఏ విధంగా ఇవ్వకూడదు?

(1) సణుగుడుతో కాక - (2కొరింథీ.9[7])

(2) బలవంతముగా కాక - (2కొరింథీ.9[7])

## VIII) ఎవరికి? ఎక్కడ ఇవ్వాలి?

(1) ఆరాధనలో

(2) సహవాసపు మీటింగ్‌లో

(3) మిషనరీ సేవా సంస్థలకు

(4) అవసరములో ఉన్న వ్యక్తులకు ( హెబ్రీ.13[16], లూకా.12[33], రోమా.12[8] )

(5) అందరి ప్రయోజనార్థమై నిర్మించు నిర్మాణాలు లేక రిపేర్లకు

(6) కొందరిని బహుమతులతో పురికొల్పుట కొరకు

## IX) ఈ స్వేచ్ఛార్పణలు ఎన్ని రకాలు?

(1) ఎల్లప్పుడూ క్రమంగా ( Routine / Regular గా) తప్పనిసరిగా ( Compulsary గా) ఇచ్చేవి

[ ప్రతిదినం/ప్రతి ఆదివారం/ప్రతి నెల/ప్రతి సంవత్సరం]

(2)అప్పుడప్పుడు(Occational గా)ఇచ్చేవి/ఇవ్వగలిగితే(Optional గా)ఇచ్చే ప్రత్యేకార్పణలు(Special Offerings)

- కృతజ్ఞతార్పణలు [ Thanlksgiving Offerings ]
- ప్రతిష్టతార్పణలు- కట్టడల కొరకు, రిపేర్ల కొరకు.
- అత్యవసర సర్వీసుల కొరకు (ఆకలిదప్పులు, మెడికల్, ఫీజులు, అప్పులు, సర్దుబాట్లు మొదలగునవి)

## X) ఉత్తమమైన ప్రతి కార్యము చేయుటకు - (2 కొరింథీ.9:8)

మనంగాని, ఇతరులుగాని.

# విశ్వాసులు ఎదుర్కొనే 4 రకాల పరిస్థితులు (4Ts)

## ×) విశ్వాసులు సాదారణముగా 4 రకాల పరిస్థితులను ఎదుర్కొంటారు

1) సమస్యలు (Troubles) 2) శ్రమలు (Trials)

3) శోధనలు ( Temptations) 4) పరీక్షలు ( Tests )

**1)** **సమస్యలు ( TROUBLES) :** ప్రతి మనిషి, ప్రతి విశ్వాసి ఏదో ఒక సమస్యల గుండా వెళుతుంటారు.

కారణం : ఆవేశపూరిత నిర్ణయాలు, అనాలోచిత నిర్ణయాలు

అప్పుడు పరిస్థితి : దు:ఖం, బాధ, దిక్కుతోచని పరిస్థితి.

**ఏమి చేయాలి?** : దేవుని సహాయంతో సమస్యలను అధిగమించాలి.

సామె(3:5) : నీ స్వబుద్ధి మీద ఆధారపడక నీ పూర్ణ హృదయముతో దేవునిపై నమ్మకముంచుము.

కీర్త(34:19) : నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు.వాటన్నింటిలో నుండి ఆయన విడిపించును.

కీర్త(55:22) : నీ భారము యెహోవా మీద మోపుము. ఆయనే నిన్ను ఆదుకొనును.

**2)** **శ్రమలు ( TRIALS):**

కారణం : ఇతరులు, దేవుని నమ్మని వారు, మతోన్మాదులు

అప్పుడు పరిస్థితి : హేళన పొందుట, అవమానించబడుట, నిందించుట.

**ఏమి చేయాలి?** దేవుని సహాయంతో శ్రమలను సహించాలి/తట్టుకోవాలి.

మత్త(5:44) : మిమ్మును హింసించువారి కొరకు ప్రార్ధన చేయుడి.

1పేతురు(4:12) : మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమను గూర్చి.....వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి.

1థెస్స(3:4) : శ్రమలను అనుభవించుటకు మనము నియమింపబడిన వారమని మీరెరుగుదురు.

మత్త(5:11) : నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి , హింసించి..... చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి. పరలోకమందు మీ ఫలము అధికమగును.

**3)** **శోధనలు (TEMPTATIONS):**

కారణం : సాతానుడు/అపవాది

అప్పుడు పరిస్థితి : చెడు ఆలోచనలు, చెడు కోరికలు, అబద్ధములు, అపరాధ భావం.

**ఏమి చేయాలి?** : దేవుని సహాయంతో శోధనలను జయించాలి.

మత్త.(26:41) : మీరు శోదనలో ప్రవేశింపకుండునట్లు మెలకువ కలిగి **ప్రార్థన** చేయుడి.

కీర్త(.119:11) : నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయంలో నీ **వాక్యము** ఉంచుకొనియున్నాను.

**4)** **పరీక్షలు(TESTS):**

కారణం : దేవుడు ( విశ్వాస జీవితంలో అభివృద్ధి , ఆశీర్వాదం పొందుట కొరకు పరీక్షిస్తాడు)

అప్పుడు పరిస్థితి : అన్నింటినీ కోల్పోవుట, అన్నీ దూరమవుట.

**ఏమి చేయాలి?** : దేవుని సహాయంతో పరీక్షలలో ఉత్తీర్ణులవ్వాలి/పాసవ్వాలి.

1పేతురు(1:7) : నశించుపోవుచున్న సువర్ణము అగ్ని పరీక్ష వలన శుద్ధపరచబడుచున్నది గదా. దాని కంటే అమూల్యమైన మీ విశ్వాసము.......పరీక్షకు నిలిచినదై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును, మహిమయు, ఘనతయు కలుగుటకు కారణమగును.

యాకోబు(1:2,3): మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి........అది మహానందమని ఎంచుకొనుడి.

# **Temptations (శోధనలు)**

## I. నిర్వచనం:

1. క్రీస్తు బోధలకు వ్యతిరరేఖంగా నడవాలను **ప్రేరణ**
2. తెలిసి కూడా తప్పు చేయాలనే **దుష్ట కోరిక.**
3. సత్యమార్గము నుండి చెడుమార్గమునకు మళ్ళించే **ఆకర్షణ.**
4. పరిస్థితులను ఆధారం చేసుకొని మనిషిలో కలిగే **చెడ్డ కదలిక.**
5. మనిషిలో ఉన్న శారీరక స్వభావాన్ని బయటకు లాగే **ఒత్తిడి.**
6. ఆశించినది పొందుటకు అవలంభించే **తప్పుడు మార్గం.**
7. దేవుని చిత్తానికి బయట ఉన్న విషయాన్ని పొందాలనే **దురాశ.**
8. పాపం చేయటానికి సాతాను నుండి వచ్చే ఒక **చెడ్డ ఆలోచన.**

## II. శోధనలు ఎవరికి వస్తాయి?

మారుమనస్సు పొందిన **ప్రతి విశ్వాసికి** శోధనలు వస్తాయి. ఎందుకంటే సాతానుడు యేసుక్రీస్తునే శోదించాడు. కాబట్టి ఒక వ్యక్తి క్రీస్తును అంగీకరించిన దగ్గరనుంచి చనిపోయే వరకు ప్రతిదినము శోధనలు వస్తూనే ఉంటాయి కాకపోతే (**లూకా.4:13**) మధ్య మధ్యలో కొంతకాలం రాకపోవచ్చు.

## III. శోదనలు గుర్తించటం ఎలా? శోదనలో మనం ఉన్నామా లేదా అనేది ఏ విధంగా తెలుస్తుంది?

వేరొక నియమము నా అవయువములలో ఉన్నట్లు నాకు కనబడుచున్నది. ( రోమా.7:23 )

1. క్రీస్తును స్వరక్షకునిగా అంగీకరించిన మొదటి దినాల్లో వేటికి దూరమయ్యామో, ఇప్పుడు వాటికి దగ్గర కావాలనిపించటం - **దురభిమానాలు, చెడు సంభందాలు.**
2. క్రైస్తవ జీవిత ఆరంభ దినాల్లో ఏయే విషయాలలో భయపడ్డామో, ఇప్పుడు వాటిని చూస్తున్నా, భయం తగ్గిపోవంటం - **అశ్లీల దృశ్యాలు, సినిమాలు.**
3. ఒకప్పుడు అసహ్యించుకున్న విషయాల్లో, ఇప్పుడు ఆనందం వెదకాలనిపిస్తుండటం- **విందులు, విలాసాలు, పార్టీలు.**
4. ఉన్నవాటితో తృప్తి పడకుండా, ఇంకా మరెన్నో కావాలని కోరుకోవటం-**మితిమీరిన అభరణాలు, అలంకారాలు.**
5. మనస్సులో దోషారోపణను అణచి వేసుకుంటూ, పైకి సమర్ధించుకోవటానికి ప్రయత్నిస్తుండటం- **తప్పుడు లెక్కలు, సాక్ష్యాలు.**
6. మోసపుచ్చే ధోరణికి, నటనకు ఇష్టపడుతున్నట్లయితే- **ఇష్టంలేని పలకరింపులు.**
7. తోటి క్రైస్తవుల నుండి నీ జీవితాన్ని రహస్యంగా ఉంచుకోవాలే దృక్పధం- **చెత్తపుస్తకాలు, చెడు స్నేహాలు**
8. దేవుని కంటే మనుష్యులకే ప్రధమస్థానం ఇస్తుండటం - **అయ్యగారి మాటే వేదం.**
9. క్రీస్తు భోదలకు వ్యతిరేకంగా మనస్సు లాగటం- **అవిశ్వాసులతో వివాహం.**
10. తగ్గించుకోకుండా పోగడ్తలు, మెచ్చుకోలులు కోరుకోవటం.

## IV. శోధనలకు ఉండే శక్తి ఎంత?

1 కొరింథీ.10:12,13 -సాదారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవించదు
.

అంతేగాకుండా శోధనలో సహింపగలుగుటకు, తప్పించుకొను మార్గమును దేవుడు కలుగజేస్తాడు.

కాబట్టి:- శోదనలు రావటం సర్వసాధారణమైన విషయం
శోదనలు ప్రతిరోజు ఎదురౌతాయి.
శోదనలు జయింపబడేవి.
శోదనలో నుండి బయటపడే మార్గం ఎప్పుడూ ఉంటుంది. నీవు ఇష్టపడితే.

## V. శోదనలకు లొంగిపోతే విశ్వాసి ఎదుర్కొనవలసిన నష్టాలు:

1. విశ్వాసి హృదయంలో ఉన్న పరిశుద్ధాత్మ దేవుడు దు:ఖపడతాడు ( ఎఫెసీ.4:30, హెబ్రీ.10:38)
2. విశ్వాసి పాపం చేస్తున్నాడు అంటే యేసుక్రీస్తును బాహాటముగా సిలువవేస్తూ అవమానపరచుచున్నాడు.(హెబ్రీ.6:6)
3. మొదటి స్థితి కంటే కడవరి స్థితి చెడ్డదగును. (2 పేతురు.2:20, మత్తయి.12:44)
4. దేవుని చేత పశువులుగా (కుక్క,పంది) పిలువబడుతున్న పరిస్థితి.(2పేతురు.2:22)
5. దేవుని కోపానికి పాత్రులమవుతాము.(కీర్తన.1:12, 7:11,12)
6. దేవుని ఉగ్రతకు పాత్రులమవుతాము.(ఎఫెసీ.2:4)
7. దేవునితో ఉన్న సహవాసం, సంభందం తెగిపోతుంది. (సామె.1:28)
8. ప్రార్ధన చేయాలనిపించదు, చేసినా ఆయన వినడు.(యోహాను.9:31, యెషయా.59:2,3)
9. పైకి నవ్వుతూ ఉన్నా, లోపల అపరాధభావంతో కృంగిపోతారు. (కీర్తన.51:11)
10. అందరికీ తెలిసిపోతుందనే భయం.
11. సిగ్గుపడతాడు. ఛ అలా చేయకుండా ఉండాల్సింది అనుకుంటాడు.
12. అవమానంతో ఎదురుగా ఉన్న విశ్వాసుల మద్య తలదించుకుంటాడు.
13. తలదించుకోక పోయినా, మనస్ఫూర్తిగా మాట్లాడలేరు.
14. దేవునికి నమ్మక ద్రోహం, నమ్మిన విశ్వాసులకు నమ్మకద్రోహం చేస్తున్నాననే భాద రోజు రోజుకు ఎక్కువయిపోతుంది
.
15. దేవుని శిక్షను అనుభవిస్తూ ఉంటారు. చిన్న తప్పు చేసినా ఎక్కువగా శిక్షిస్తాడు.
16. చాలా సమయం వృధా అవుతుంది.
17. దేవుడు తన ద్వారా చేయించుకోవాలనుకున్న పని ఆగిపోతుంది.
18. తాను చేయాల్సిన పని తన కళ్ళముందు వేరే వారు చేస్తుంటే, అయ్యో, ఎంత పని చేశాను అని కుమిలిపోతారు.
19. దేవుడు మరలా వెంటనే అవకాశాలు ఇవ్వడు.
20. దేవుని శిక్ష అతనితో ఆగదు. ఒక వ్యక్తి చేసిన తప్పు కుంటుంబం మీద కూడా ప్రభావం చూపుతుంది.

## VI. శోదనలను ఏవిధంగా జయించవచ్చు?

1. మీరు శోదనలో ప్రవేశింపకుండునట్లు మెలకువ కలిగి **ప్రార్థన** చేయుడి.(మత్తయి.26:41)
2. నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయంలో నీ **వాక్యము** ఉంచుకొనియున్నాను. (కీర్తన.119:11)
3. యౌవనుడా! నీ యౌవ్వనేచ్ఛల నుండి **పారిపొమ్ము**.
4. ప్రభువునకు ప్రార్థన చేయువారితో కూడా విశ్వాసమును, ప్రేమను, సమాధానమును వెంటాడుము (తోటి విశ్వాసుల **సహవాసం**లో ఉండు.)(2 తిమోతి.2:22)
5. మీరు దేవుని ఆలయమైయున్నారనియు **దేవుని ఆత్మ** మీలో నివసించుచున్నాడనియ మీరెరుగరా! (పరిశుద్ధాత్మ దేవుడు నీలో ఉన్నాడు. జాగ్రత్త.)1కొరింథీ.3:16
6. సహింపగలుగుటకు శోదనలో కూడా **తప్పించుకొను మార్గము**ను కలుగజేయును. (శోదన సమయంలో ప రిశుద్ధాత్మ దేవుడు ఇచ్చే సూచనలను తెలుసుకోవాలి)1 కొరింథీ.10:13
7. దేవుడిచ్చు **సర్వాంగకవచమును** ధరించాలి.(ఎఫెసీ.6:11)
8. అపవాదికి **చోటియ్యకుడి.**(ఎఫెసీ.4:27)
9. విశ్వాసమందు **స్థిరులై** ఉండుడి.(1 పేతురు.5:9)
10. దేవునికి **లోబడియుండుడి**.అపవాదిని **ఎదిరించుడి**.అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును. (యాకోబు.4:7)

**ముగింపు:**

- దేవుని కోరిక ఆశ ఏమిటంటే తన బిడ్డలమైన మనము కూడా ఈ భూమి మీద బ్రతికినంతకాలం అపవాదిని ఏడిపిస్తూ, ఓడిస్తూ, శోదనలను జయించి, చనిపోయిన తరువాత ఆయనతో ఎల్లప్పుడు ఉండాలనేదే. (రోమా.16:20, ప్రకటన.3:21)
- అందుకే సాతాను తంత్రములను ఎరిగినవారమై, సుళువుగా చిక్కులపెట్టు పాపమును విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తము దానిని కొనసాగించువాడనైన **యేసువైపు చూచుచు** మన ఎదుట ఉంచబడిన పరుగుపందెములో ఓపికతో పరిగెత్తుదము. (హెబ్రీ.12:2)

# వ్యక్తిగత బైబిల్ పఠన(Personal Bible Study)

**I) నిర్వచనం:** ఒక నిర్ణీత సమయం, స్థలాన్ని ఎన్నుకొని ఒక నిర్ధిష్టమైన ధ్యేయంతో క్రమమైన పఠనా పద్ధతుల ద్వారా బైబిల్‌ను అధ్యయనం చేయటమే "వ్యక్తిగత బైబిల్ పఠన".

**II)ఎందుకు:**
క్రైస్తవ జీవనానికి (ద్వితి.8:3)
జ్ఞానం కొరకు(కీర్తన.19:7)
పాపాన్ని జయించుటకు(కీర్తన.119:9,11)
మంచి చెడుల విచక్షణకు(హెబ్రీ.4:12)
ఉపదేశించుటకు(2తిమోతి.3:17)
క్రీస్తును ప్రకటించుటకు(2 తిమోతి.2:26)
తప్పుడు భోదలనెదిరించుటకు(తీతు.1:9)

**III) ఎంపిక:** బైబిల్‌ను అధ్యయనం చేయుటకు ఒక పుస్తకాన్ని కాని, ఒక వాక్యభాగాన్ని కాని, ఒక పాత్రను గాని, ఒక అంశాన్నిగాని ముందుగా ఎంపిక చేసుకోవాలి. ఆ తరువాత పైన పేర్కొన్న మూడు స్థాయిల్లో ఒక క్రమ పద్ధతిలో అధ్యయనం చేయాలి.

**IV) రకాలు:**
**1)** ఒక గ్రంథాన్ని పఠించుట ( Book Study )
2) ఒక అంశాన్ని పఠించుట ( Topical Study )
3) ఒక వ్యక్తి జీవిత చరిత్రను పఠించుట ( Biographical / Character Study )
4) ఒక స్థలాన్ని గురించి పఠించుట ( Geographical Study )
5) ఒక వంశాన్ని గురించి పఠించుట ( Geneological Study )
6) ఒక పదాన్ని గురించి పఠించుట ( Word Study )

**V) ఏమి కావాలి:** బైబిల్(తెలుగు,ఇంగ్లీష్),బైబిల్ డిక్షనరీ, స్టడీ బైబిల్, బైబిల్ వ్యాఖ్యానం, కంకార్డెన్సు బైబిల్, నోట్‌బుక్, కలర్ పెన్నులు.

**VI)ఎంత సమయం:** కనీసం రెండు గంటలు.

# <u>1) ఒక గ్రంధాన్ని పఠించుట ( Book Study )</u>

వ్యక్తిగతంగా ఒక గ్రంధాన్ని పఠించుటలో ప్రధానంగా 3 భాగాలున్నాయి.

1) పరిశీలన(Observation )
2) వివరణ(Interpretation )
3) అన్వయింపు(Application)

**<u>1) పరిశీలన(Observation):</u>**ఎంపిక చేసుకున్న వాక్యభాగాన్ని పరిశీలించుటకు మొత్తం 6 ప్రశ్నలు వేసుకోవాలి. అవి(5 Ws + 1 H )

- **ఎవరు:** పుస్తక రచయిత ఎవరు.ఎవరికి రాస్తున్నాడు. ప్రధాన పాత్రలేవి.etc.
- **ఎక్కడ:** సంఘటనా స్థలం ఎక్కడ. పట్టణాలు, నగరాలు, సామ్రాజ్యాలకు చెందిన Ref.
- **ఎప్పుడు:** సమయం,దినం,మాసం,సంవత్సరం తెలియజేసే రిఫరెన్సులు ఉన్నాయా.
- **ఏమిటి:** ఏ సంఘటనలు, సన్నివేశాలు,జరుగుతున్నాయి. ఏ పదాలు,భావనలు కీలకమైనవి.
- **ఎందుకు:** ఉద్దేశ్యానికి సంభందించిన వచనాలు,హేతువులు, వివరణలు కనిపిస్తున్నాయా.
- **ఎలా:** పత్రికా, పద్యమా, ఉపమానమా, బోధా, అలంకారాలు, సన్నివేశం ఎలా ఉంది.

**<u>పరిశీలనకు పది మార్గాలు:</u>**

1)ఆలోచనా పూర్వకంగా చదవండి
2)పదే పదే చదవండి
3)సహనంతో చదవండి
4)ఎంపిక చేసుకోని చదవండి
5)ప్రార్ధనా పూర్వకంగా చదవండి
6)ఊహా పరిమను ఉపయోగించి చదవండి
7)ధ్యానిస్తూ చదవండి
8)ఉద్దేశ్యపూర్వకంగా చదవండి
9)సత్యాన్నిసొంతం చేసుకుంటూ చదవండి
10)సూక్ష్మ దృష్టితో చదవండి

**<u>2) వివరణ( Interpretation):</u>**

ఇది చాలా ముఖ్యమైన, కష్టమైన పద్ధతి. ఎందుకు ఎలా అనే ప్రశ్నలు ఉపయోగించి సంధర్భాన్ని గుర్తించి, భాషా వ్యాకరణ,లిటరల్ మరియు చారిత్రక వ్యాకరణ పద్ధతి ఉపయోగించాలి.
లిటరల్ ఇంటర్ప్రెటేషన్: రచనలో ఉన్నది ఉన్నట్లు తీసుకోవాలి.అనగా వాస్తవ రూపాన్ని వాస్తవంగా అలంకారాన్ని అలంకారంగానే అర్ధంచేసుకోవాలి. రచన ఏ రూపంలో ఉన్నదో అనగా పద్యమా, గద్యమా, అలంకారమా, చరిత్రా, పత్రికలా,ఉపమానాలా, ప్రవచనమా etc .తెలుసుకోవాలి. ( Scripture must Interprete Scripture.)

**3) <u>అన్వయింపు(Application ):</u> (యాకోబు.1:21-25). ఈ క్రింది ప్రశ్నలు ఉపయోగించుకోలి.**

- దేవుని గుణ లక్షణాలు ఏమైనా ఉన్నాయా?
- ఒప్పుకోవలసిన పాపం/ సరిచేసుకోవలసిన విషయం ఏదైనా ఉన్నదా?
- విధేయత చూపుటకు ఆజ్ఞ ఏమైనా ఉన్నదా?
- స్వతంత్రించుకొనుటకు వాగ్ధానం ఏదైనా ఉన్నదా?
- కంఠత పెట్టుటకు కీలక వచనం ఏదైనా ఉన్నదా?
- ఆత్మీయ జీవితాన్ని సరిదిద్దుకొనుటకు హెచ్చరికలు ఏమైనా ఉన్నాయా?
- అనుసరిచవలసిన మాదిరి ఏమైనా కలదా ?

# Model Book Study - ఓబద్యా గ్రంథము

## 1) పరిశీలన(Observation):

- ఎవరు ? ఎదోమీయులు,ఇశ్రాయేలీయులు,ఓబద్యా, దేవుడు
- ఎప్పుడు ? చెరకు మునుపు, క్రీ.పూ. 853 - 841
- ఎక్కడ ? ఎదోము దేశం, ఎదోము దేశ రాజధాని పెట్రా నగరం
- ఏమిటి ? న్యాయ తీర్పు
- ఎందుకు ? ఎదోమీయులు ఇశ్రాయేలీయులకు చేసిన అన్యాయానికి బదులుగా
- ఎలా ? నీవు (ఎదోమీయులు ) చేసినట్టే...

## 2) వివరణ(Interpretation ):

- ఎదోమీయులు ఎవరు ? ఇశ్రాయేలీయులు ఎవరు?
  జ) ఆది.36 వ అధ్యా , (36 : 8, 36 : 43), ఆది.25 వ అధ్యా. ( 25 : 23,26 )
- ఎదోమీయులకు ,ఇశ్రాయేలీయులకు మద్య ఉన్న సంభందం ఏమిటి? జ)ఆది. 25 : 24,25
- ఎదోమీయులు, ఇశ్రాయేలీయులపై కక్ష పెంచుకొనుటకు గల కారణాలు ఏమిటి?
  జ) జేష్ఠత్వమును(ఆది.25:31), ఆశీర్వాదాలను దొంగిలించుట, (ఆది.27:35) .
- ఎదోమీయులు, ఇశ్రాయేలీయులకు చేసిన ద్రోహం ఏమిటి? జ) ఓబద్యా.11- 16 వచనాలు
- దేవుడు ఏవిధంగా ఎదోమీయులను శిక్షిస్తానని చెప్పెను?జ) ఓబద్యా. 1 - 10 వచనాలు

## 3) అన్వయింపు(Application):

- దేవుని గుణ లక్షణాలు ఏమైనా ఉన్నాయా?
- ఒప్పుకోవలసిన పాపం/ సరిచేసుకోవలసిన విషయం ఏదైనా ఉన్నదా?
- విధేయత చూపుటకు ఆజ్ఞ ఏమైనా ఉన్నదా?
- స్వతంత్రించుకొనుటకు వాగ్దానం ఏదైనా ఉన్నదా?
- కంఠత పెట్టుటకు కీలక వచనం ఏదైనా ఉన్నదా?
- ఆత్మీయ జీవితాన్ని సరిదిద్దుకొనుటకు హెచ్చరికలు ఏమైనా ఉన్నాయా?
- అనుసరిచవలసిన మాదిరి ఏమైనా కలదా ?

# Model Topical Study - పరిశుద్ధపరచుట

## VII. పరిచయం :

నిర్వచనం: ఒక విశ్వాసి తన స్వభావాన్ని, అలవాట్లను, ప్రవర్తనను దేవుని శక్తితో (లేదా) సహాయంతో మార్చుకొనుచూ, పాపాని కి

దూరమవుతూ, దేవునికి దగ్గరవుతూ ఉండే ప్రక్రియను పరిశుద్ధపరచబడుట అంటారు.

పరిశుద్ధపరచబడుట అనేది నీతిమంతునిగా తీర్పు పొందిన జీవితం యొక్క ఫలితాన్ని చూపుతుంది.

## VIII. విశ్వాసి ఎందుకు పరిశుద్ధముగా జీవించాలి?

1. దేవుని ఆజ్ఞ:

1 పేతురు.1:14,16 - నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి. మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడు గనుక మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి.

యాకోబు.4:8 -పాపులారా,మీ చేతులను శుభ్రము చేసికొనుడి. ద్విమనస్కులారా, మీ హృదయములను పరిశుద్ధపరచుకొనుడి.

2. దేవుని చిత్తం:

1 థెస్స.4:5 -కామాభిలాషయందు కాక, పరిశుద్ధతయందును ఘనతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది ఎరిగియుండుటయే దేవుని చిత్తము.

1 థెస్స.4:7 -పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెను గాని అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు.

3. దేవుని హెచ్చరిక:

2 పేతురు.3:10 -జీవమును ప్రేమించి మంచి దినములు చూడగోరువాడు చెడ్డదాని పలుకకుండ తన పెదవులను కాచుకొనవలెను.

2 తిమోతి.2:16 -అపవిత్రమైన వట్టి మాటలకు విముఖుడవైయుండుము.

4. దేవుని పని చేయుటకు అర్హత:

2 తిమోతి.2:21 -ఎవడైనను తనను తాను ప్రత్యక్షపరచుకొనిన యెడల వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును.

5. దేవునిని పరలోకంలో చూచుటకు అర్హత:

మత్తయి.5:8 -హృదయశుద్ధి గలవారు ధన్యులు. వారు దేవుని చూచెదరు.

హెబ్రీ.12:14 -పరిశుద్ధత లేకుండా ఎవరునూ ప్రభువును చూడలేరు.

## IX. పరిశుద్ధపరచబడుటలోని మూడు విధములు:

1. స్థానమును బట్టి పరిశుద్ధత(Positional Sanctification) :

(ఇది మారుమనస్సు పొందిన వెంటనే జరిగినది.)

1 కొరింథీ.1:2,31 -క్రీస్తు యేసునందు పరిశుద్ధపరచబడినవారై అని ఉన్నది. పరిశుద్ధులుగా చేయువాడు పరిశుద్ధాత్మ దేవుడు

. హెబ్రీ.10:10 -యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారే అర్పించబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము

2. అనుదిన జీవితంలో పరిశుద్ధునిగా చేయబడుట(Progressive and practical Sanctification) :

(ఇది ప్రతిదినం విశ్వాసి జీవితంలో జరుగుతూ ఉంటుంది.)

2 కొరింథీ.7:1 -దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తిచేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము.

1 కొరింథీ.1:14,15 -నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి.

ఫిలిప్పీ.3:12 -నేను ఇదివరికే గెలిచితిననియైనను, ఇదివరికే సంపూర్ణసిద్ధి పొందితిననియైనను నేను అనుకొనుట లేదు గాని నేను గురియొద్దకు పరిగెత్తుచున్నాను.

2 కొరింథీ.2:18 -మనము ప్రభువు యొక్క మహిమను అద్దము వలె ప్రతిఫలింపజేయుచు, మహిమ నుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము.

3. సంపూర్ణముగా పరిశుద్ధపరచుట (Complete or Ultimate Sanctification) :

(ఇది మరణం తర్వాత విశ్వాసికి వచ్చే స్థితి)

కొలస్సీ.1:22 -తన సన్నిదిని పరిశుద్ధులుగాను, నిర్దోషులుగాను, నిరపరాధులుగాను నిలువబెట్టుటకు....

ఫిలిప్పీ.3:21 -సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తిని బట్టి ఆయన మన దీన శరీరమును తన మహిమ గల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును.

1యోహాను.3:2 -మనము దేవుని పిల్లలమై ఉన్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన ఉన్నట్టుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని ఎరుగుదుము.

## X. పరిశుద్ధముగా జీవించుటకు ఏమి చేయాలి?

మత్తయి.26:41 -మీరు శోదనలో పడిపోకుండునట్లు మెలకువ కలిగి ప్రార్థన చేయుడి.

కీర్తన.119:11 - నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయంలో నీ వాక్యము ఉంచుకొని యున్నాను.

2 తిమోతి.2:22 - నీ యౌవచ్ఛలనుండి పారిపొమ్ము. పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితో (విశ్వాసులతో సహవాసం) కూడ నీతిని,విశ్వాసమును, ప్రేమను సమాధానమును వెంటాడుము.

రోమా.6:11 - పాపము విషయమై మృతులుగానూ, దేవుని విషయమై క్రీస్తుయేసునందు సజీవులుగానూ, మిమ్మును మీరే ఎంచుకొనుడి.

రోమా.6:13 -మీ అవయువములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుకొనుడి.

రోమా.6:16 - దేవుని నీతికి విధేయులై ఉండుడి. మీరు దేనికి విధేయులై ఉంటారో దానికి దాసులు.

# Model Biographical /Character Study

# ( సమూయేలు జీవిత చరిత్ర )

**మూలవాక్యం:** 1 సమూ(3:10): తాను సెలవిచ్చిన మాట గైకొనుట వలన యెహోవా సంతోషించును.

## 1) జననం మరియు బాల్యం: (1 నుండి 3 అధ్యాయాలు)

- ❖ తల్లిదండ్రులు : హాన్నా మరియు ఎల్కానా
- ❖ హన్నా ప్రార్థనా ఫలితం సమూయేలు జననం : (1:1-20)
- ❖ హన్నా కుమారుణ్ణి దేవునికి సమర్పించుట : (1: 11-28, 2: 1-10)
- ❖ సమూయేలు దేవుని సన్నిధిలో ఎదుగుట : (2:11-21,26)

## 2) సమూయేలు మరియు యాజకుడైన ఏలీ: (1 నుండి 3 అధ్యాయాలు)

- ❖ యాజకునికి సేవ చేసిన బాలుడు : ( 2:11,18, 3:11)
- ❖ మంచి శిక్షణ తీసుకున్న విద్యార్థి : ( 2:26)
- ❖ ఏలీ కుటుంబం మీదకు రాబోవుతున్న శిక్షను ప్రకటించిన ప్రవక్త : ( 3: 11 -18)

## 3) సమూయేలు మరియు ఇశ్రాయేలీయుల ప్రజలు : (4 - 8 అధ్యాయాలు)

- ❖ ఇశ్రాయేలీయులకు ప్రవక్తగా స్థిరపడుట : (3:19- 21)
- ❖ ఇశ్రాయేలీయులకు ఫిలిష్తీయులపై ఓటమి, ఏలీ కుమారుల మరణం : (4 :1-22)
- ❖ సమూయేలు ప్రార్థన, ఫిలిష్తీయులపై ఇశ్రాయేలీయులకు విజయం : (7: 2-17)
- ❖ ఇశ్రాయేలీయులు రాజు కావాలని అడుగుట : (8:1-22)

## 4) సమూయేలు మరియు సౌలు రాజు: (9 - 15 )

- ❖ సమూయేలు సౌలును కనుగొని అభిషేకించుట : (9:1 - 10:1)
- ❖ సమూయేలు సౌలును రాజుగా ప్రకటించుట : (10: 2-27)
- ❖ రాజైన తరువాత సౌలు అవిధేయత : ( 15:1-9)
- ❖ సౌలుకు రాబోవుతున్న శిక్ష ప్రకటించుట : ( 15:10-35)

## 5) సమూయేలు మరియు దావీదు

- ❖ దేవుడు సమూయేలును దావీదు నొద్దకు పంపించుట : (16:1-4)
- ❖ సౌలునకు ప్రతిగా దావీదును రాజుగా అభిషేకించుట : (16:5-13)

## 6) <u>సమూయేలు కలిగియున్న మంచి లక్షణాలు:</u>

- ❖ మంచి పరిచారకుడు : ( 2:11)
- ❖ దేవుని దయ, మనుష్యుల దయను పొందిన వ్యక్తి : ( 2:21, 26)
- ❖ దేవుని పిలుపును అర్ధంచేసుకొని, లోబడిన వ్యక్తి : ( 3:10 )
- ❖ దేవుని తోడు కలిగి ప్రవక్తగా స్థిరపరచబడిన వ్యక్తి : ( 3: 19,21)
- ❖ ఇశ్రాయేలీయులను విగ్రహారాధన నుండి దేవుని వైపునకు త్రిప్పిన వ్యక్తి : ( 7:2-4 )
- ❖ ఎవరికీ అన్యాయం చేయని వ్యక్తి : (12:3-5 )
- ❖ ఎవరినీ భాదపెట్టని వ్యక్తి : (12:3-5 )
- ❖ ఎవరి దగ్గర ఏమీ ఆశించని వ్యక్తి : (12:3-5 )
- ❖ దేవుణ్ణి సేవించుట తప్పనిసరి అని భోధించిన వ్యక్తి : (12: 24,25 )

## 7) <u>సమూయేలు మరణం</u>:

- ❖ సాదారణ మరణం : 1 సమూ(25:1, 28:3)

**8) <u>ముగింపు:</u>** సమూయేలు పరిశుద్ధుడు,మంచి విశ్వాసి,మచ్చలేని విశ్వాసి, మాదిరికరమైన విశ్వాసి,

# స్వాభావికమైన తలాంతులు మరియు పరిశుద్ధాత్మ వరాలు
# ( Natural Talents and spiritual Gifts)

## A) ఉపోద్ఘాతం (Introduction)

1) జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకు భూమికి ప్రభువై యున్నాడు.(అ.కా.17:34)
2) తల్లి గర్భంలో దేవుడు మనలను రూపించక మునపే మనల్ని ఎరిగియున్నాడు. మరియు పని కొరకు ప్రతిష్ఠించి యున్నాడు. (యిర్మి.1:5).
3) దేవుడు ముందుగా సిద్ధపరచి సత్క్రియలు చేయుటకై మనము క్రీస్తుయేసు నందు సృష్టింపబడినవారై, ఆయన చేసిన పనియైయున్నాము.(ఎఫెసి.2:10)
4) మనం జిగట మన్ను, దేవుడు మన కుమ్మరి మనమందరం ఆయన చేతిపని(యెష.64:8).
5) మనలను దేవుడు తన అరచేతుల మీదనే చెక్కియున్నాను.(యెష.49:16)
6) సమస్తమును లోపరచుకొని, మన దీన శరీరాల్ని మార్చగల్గిన శక్తి దేవునికి గలదు.(ఫిలిప్పీ.3:21)
7) దేవుడు మనకు మేలు చేస్తూ, తన్ను గూర్చిన సాక్ష్యాన్ని శాశ్వతంగా నిలుపుకొంటున్నాడు.(అ.కా.14:17)
8) సేవ చేయుటకవసరమైన సామార్ధ్యాన్ని దేవుడే అనుగ్రహిస్తాడు.( 1పేతురు. 4:11)
9) మనల్ని ఆయనే పుట్టించాడు(కీర్త.100:3). మనము ఆయన పాలించు ప్రజలము, ఆయన మేపు గొఱ్ఱెలము. (కీర్త. 95:6)
10) తన దయాసంకల్పము నెరవేరుటకై మనలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే.(పిలిప్పీ.2:13)

## B) ప్రధాన భాగం (Body)

### 1) స్వాభావికమైన తలాంతులు /సామర్థ్యములు / నైపుణ్యాలు
### ( Natural Talents / Abilities / Skills )

1) పుట్టిన ప్రతి ఒక్కనికి తలాంతులుంటాయి. మరియు క్రీస్తులోనికి తిరిగి పుట్టిన ప్రతి ఒక్కరికి పరిశుద్ధాత్మ వరాలుంటాయి. సర్వసాదారణంగా తలాంతులే పరిశుద్దాత్మ ద్వారా వరాలుగా మార్చబడతాయి.
2) తలాంతులు - బ్రతుకుదెరువు కొరకు మరియు సమాజ సేవ కొరకు.
   వరాలు - ఆత్మీయ జీవితం కొరకు మరియు క్రైస్తవ సంఘ సేవ కొరకు ఉపయోగించుటకు దేవుడే అందరికీ అనుగ్రహిస్తున్నాడు.
3) వీటిని మనంతట మనం కానీ ఇతరుల ద్వారా గాని తెలుసుకొన్నప్పుడే మన జీవితాలు సార్థకమవుతాయి.

### 2) పరిశుద్ధాత్మ వరాలు / కృపా వరాలు / ఆత్మీయ వరాలు
### ( Gifts of Holy Spirit/Gifts of Grace/ Spiritual Gifts )

1) తలాంతులు - బ్రతుకుదెరువు కొరకు మరియు సమాజ సేవ కొరకు.
   వరాలు - ఆత్మీయ జీవితం కొరకు మరియు క్రైస్తవ సంఘ సేవ కొరకు ఉపయోగించుటకు దేవుడే అందరికీ అనుగ్రహిస్తున్నాడు.

(ఎ) రోమా.12:3-8 (7)

1) ప్రవచించుట
2) పరిచర్య చేయుట
3) బోధించుట(ఉపదేశించుట)
4) హెచ్చరించుట
5) పంచిపెట్టుట
6) పై విచారణ చేయుట( నాయకత్వం)
7) కరుణ చూపుట

(బి) 1కొరింథీ.12:4-11 (9-1 = 8)

1) బుద్ధి వాక్యం
2) జ్ఞాన వాక్యం
3) విశ్వాసం
4) స్వస్థపరచుట
5) అద్భుత కార్యములు చేయుట
   - ప్రవచించుట
6) ఆత్మల వివేచన
7) నానావిధ భాషలు మాట్లాడుట
8) భాషలకు అర్థం చెప్పుట

(సి) 1 పేతురు.4:10 ( 1 )

1) ఒకనికొకడు ఉపచారము చేయుట

(డి) 1 కొరింథీ.12:31 (8-6 = 2 )

1) అపోస్తలిక్ పరిచర్య
   -ప్రవచించుట
   -బోధించుట
   - అద్భుతములు చేయుట
   - స్వస్థపరచుట
2) ఉపకారములు చేయుట
   - ప్రభుత్వము చేయుట
   - నానా విధ భాషలు మాట్లాడుట

(ఇ) ఎఫెసీ. 4:13 (5-3 = 2 )

   - అపోస్తలిక్ పరిచర్య
   - ప్రవచించుట
1) సువార్త పని చేయుట
2) కాపరి పని చేయుట
   - ఉపదేశించుట

( 7+8 + 1 +2 +2 = 20 వరాలు)

### 3) పరిశుద్ధాత్మ వరములను గూర్చిన ముఖ్య విషయాలు

1) ప్రతి విశ్వాసికి వరం లేక వరాలు ఉంటాయి.
   (రోమా.12:3, 1కొరింథీ. 12:7,11, ఎఫెసీ. 4:7, 1పేతురు.4:10)
2) ప్రతి ఒక్కరికీ వేర్వేరు వరాలుంటాయి.
   (రోమా.12:4,6, 1కొరింథీ.12:4-6, 1పేతురు.4:10)
3) వరాలు వ్యక్తిగత ప్రయోజనం కొరకు కాదు గాని అందరి ప్రయోజనం కొరకు ఇవ్వబడ్డాయి(ఉపయోగించాలి).
   ( 1కొరింథీ.12:7, 1పేతురు.4:10)
4) వరాలు - సంఘాభివృద్ధి కొరకు ఇవ్వబడ్డాయి(ఉపయోగించాలి).
   (రోమా.12:5, 1కొరింథీ.14:4, ఎఫెసీ.4:13)
5) దేవుని మహిమపరచుటకై ఈ వరాలను వాడాలి.(1 పేతురు.4:11)
6) ప్రతీ వరానికి ఒక ప్రత్యేకత ఉన్నది.(1కొరింథీ.12:4-26)
7) వరాలు దేవుని పనిలో వాటిని ఉపయోగించుటకు ఇవ్వబడును.
   (రోమా.12:5, 1పేతురు.4:10)
8) వరాలు దేవుని సార్వభౌమిక జ్ఞానంతో ఇవ్వబడును.
   (రోమా.12:3, 1కొరింథీ.12:4,11,28, ఎఫెసీ.4:7-10, 1పేతురు.4:10)
9) వరాలు శరీరంలోని భాగాల వలె ఉన్నవి.
   (రోమా.12:3, 1కొరింథీ.12:12- 27, ఎఫెసీ.4:16)
10) రక్షణ అనునది పై అన్ని వరాల కంటే మిన్న అయినది.
   ( 1కొరింథీ.12:31, లూకా.10:20, ఎఫెసీ.2:8)

## B) ముగింపు (Conclusion)

( మనలో ఉన్న వరాలను మనం ఏవిధముగా తెలిసికొని ఉపయోగించగలం?)

1) ప్రార్ధనలో ప్రభువును అడుగవలయును.( 1కొరింథీ.12:6,11)
2) ఏ పని యెడల మనలో ఆశ ఉన్నదో గ్రహించవలయును. (1కొరింథీ.12:31, 14:1)
3) ఇప్పటికే ఏ పనిలో నిమగ్నమై యున్నామో దానిని గుర్తించాలి.(రోమా.12:3)
4) మనలో ఉన్న వరాలేమిటి? అని మన తోటి విశ్వాసులను, సీనియర్స్‌ను అడిగి తెలిసికొనవచ్చును.
   ( 1తిమోతి. 4:14, 2 తిమోతి.1 :6)
5) మన ప్రస్తుత పరిచర్యలో మన వరాలను సాధకం చేయడం ద్వారా రూఢిపర్చబడతాయి. ( రోమా.12:6)

# సువార్తీకరణ ( EVANGELISM )

**I) ప్రశ్న: సువార్తీకరణ అంటే ఏమిటి?**

**జవాబు:** నిర్వచనం:-యేసుక్రీస్తును గూర్చిన సువార్తను విశ్వాసులు అవిశ్వాసులకు - అందించుటను "సువార్తీకరణ" అంటారు.

**II) ప్రశ్న: మనం ఎందుకు ఈ సువార్తను చేయాలి?**

**జవాబు:** ఇది దేవుని ఆజ్ఞ కాబట్టి - మార్కు 16[15], మత్తయి 28[19]

**III) ప్రశ్న: ఈ సువార్తీకరణ వలన కలిగే లాభం ఏమిటి?**

**జవాబు:** ప్రభువైన యేసుక్రీస్తు నందు విశ్వాసముంచి,ఆయన ద్వారా నిత్యజీవమును సంపాదించుకొనవచ్చును - యోహాను.3[16,17],5[24],రోమా.1[16,17]

**IV ) ప్రశ్న: సువార్తీకరణ జరుగకపోతే కలిగే నష్టం ఏమిటి?**

**జవాబు:**

1) మనుష్యులు పాపంలోనే ఉండి చనిపోతారు - యోహాను.8[24]
2) పాపము వలన వచ్చు జీతము మరణము - రోమా6[23],ప్రకటన.21[8]
3) నాశనం - యోహాను.3[15,16]
4) తీర్పు - యోహాను.5[24,29],ప్రకటన.20[12-15]

**V ) ప్రశ్న: ఈ సువార్తీకరణ యొక్క ప్రాముఖ్య పద్ధతులేవి?**

**జవాబు:**
1) వ్యక్తిగత సువార్తీకరణ (Personal Evangelism)
2) గుంపు సువార్తీకరణ (Group Evangelism)
3) సమూహ సువార్తీకరణ (Mass Evangelism)
4) అందరికీ సువార్తీకరణ (All Evangelism)

## A) వ్యక్తిగత సువార్తీకరణ ( PERSONAL EVANGELISM )

**I) ప్రశ్న: వ్యక్తిగత సువార్తీకరణ అంటే ఏమిటి?**

**జవాబు:** ఒక విశ్వాసి,ఒక అవిశ్వాసికి, యేసుక్రీస్తుని గూర్చిన సువార్తను అందించుటను "వ్యక్తిగత సువార్తీకరణ" అంటారు.

**ఉదాహరణలు:** యేసుక్రీస్తు ఒక్కొక్కరితో మాట్లాడుట.

1) సమరయ స్త్రీతో యేసుక్రీస్తు మాట్లాడుట - యోహాను.4[4-30]
2) ఫిలిప్పు నపుంసకునితో మాట్లాడుట -హొఅ.కా.8[26-39]
3) యేసు నికోదేముతో మాట్లాడుట - యోహాను3[1-11]
4) యేసు అధికారితో మాట్లాడుట - లూకా18[18-27]
5) యేసు జక్కయ్యతో మాట్లాడుట - లూకా.19[1-10]

**II) ప్రశ్న: ఈ వ్యక్తిగత సువార్తీకరణ చేయువారికి ఉండవలసిన లక్షణాలు ఏమిటి?**

**జవాబు:**

1) ప్రార్ధనాపరులై ఉండాలి.

2) బైబిల్ స్టూడెంట్ అయి ఉండాలి.

3) ఆత్మయందు తీవ్రత కలిగి ఉండాలి.

**III) ప్రశ్న: వ్యక్తిగత సువార్తీకరణకు ఉన్న ఉపయోగాలు ఏమిటి?**

**జవాబు:**

1) ఎవరి సహాయం లేకుండా, ఏ విశ్వాసి అయినా, ఏ సమయములోనైనా,ఏ స్థలములోనైనా ఈ వ్యక్తిగత సువార్తీకరణ చేయవచ్చును.

2) ఖర్చు లేని ప్రభావవంతమైన పద్ధతి

**IV ) ప్రశ్న: ఈ వ్యక్తిగత సువార్తీకరణ చేయువారికి ఉండవలసిన లక్షణాలు ఏమిటి?**

**జవాబు:**

1) ప్రార్ధనాపరులై ఉండాలి.

2) బైబిల్ స్టూడెంట్ అయి ఉండాలి.

3) ఆత్మయందు తీవ్రత కలిగి ఉండాలి.

4) నశించిపోతున్న వారి యెడల జాలిగల హృదయాన్ని కలిగి ఉండాలి.

5) పిరికితనం, సిగ్గులేకుండా, ధైర్యవంతులై ఉండాలి.

6) బైబిల్ సత్యాన్ని పూర్తిగా గ్రహించినవారై ఉండాలి.

7) మెళకువ, ఆతురతను కలిగిఉండి అవకాశం కొరకు కనిపెట్టుకొని అది దొరికినప్పుడు వినియోగించువారై ఉండాలి.

**IV ) ప్రశ్న: విశ్వాసి ఎదుటి వ్యక్తిని ఏవిధంగా పరిశీలించి తెలుసుకొని సువార్త చెప్పాలి?**

**జవాబు:** మొదట ఏదైనా అంశానికి సంబంధించిన సంభాషణతో ప్రారంభించాలి.

1) ఎదుటి వ్యక్తి విశ్వాసియా లేక అవిశ్వాసియా అనే విషయం తెలుసుకోవాలి.

2) ఎదుటి వ్యక్తి నాస్తికుడా లేక ఆస్తికుడా అనే విషయం తెలుసుకోవాలి.

3) ఎదుటి వ్యక్తి దేవుళ్ళను నమ్ముతాడా లేక ఒకే దేవుణ్ణి నమ్ముతాడా అనే విషయం తెలుసుకోవాలి.

4) ఎదుటి వ్యక్తి క్రీస్తు అంటే అయిష్టుడా లేక ఇష్టుడా అనే విషయం తెలుసుకోవాలి.

5) ఎదుటి వ్యక్తి సత్యాన్వేషియా లేక తప్పించుకొనువాడా అనే విషయం తెలుసుకోవాలి.

**V ) ప్రశ్న: ఏ సత్యాన్ని సువార్తలో అందించాలి?**

**జవాబు:**

1) దేవుని యొక్క సార్వభౌమాధికారాన్ని, ఆయన గుణగణాల్ని, పరిశుద్ధతను, ప్రేమ, వాత్సల్యం మరియు ప్రణాళికను గూర్చి వివరించాలి.

2) పాపం యొక్క ఉనికి, స్థితిగతులను గూర్చి, పాపము వలన వచ్చే ప్రతిఫలాలు,నాశనం(నరకం) గురించి వివరించాలి.

3) క్రీస్తు సిలువ త్యాగం,పాప పరిహారం గురించి వివరించాలి.

4) మనిషి పొందాల్సిన మారుమనస్సు,పాపక్షమాపణను గురించి వివరించాలి.

**VI ) ప్రశ్న: వ్యక్తిగత సువార్తీకరణలో తీసుకొనవలసిన జాగ్రత్తలు ఏమిటి?**

**జవాబు:**

1) పూర్తి వ్యతిరేఖిగా, మేధావిగా వాదనల్లో నెగ్గుతూ, అవతలి వ్యక్తిని అణగద్రొక్కే ధోరణిలో ఉండకూడదు.

2) వేదాంత మాటల్ని ఉపయోగిస్తూ, ఔను లేకపోతే కాదు అనే ధోరణిలో ఉండకూడదు.

3) కోపోద్రేకంతో,అనంగీకారంతో,అసహనంతో దేవుడిచ్చిన సదవకాశాన్ని దుర్వినియోగం చేసుకొని, వ్యక్తిని దూరం చేసుకోకూడదు.

4) ప్రభువు కొరకు తీర్మానం చేసుకొనునట్లు త్వరపెట్టవచ్చు కానే బలవంతం చేయకూడదు.

5) అడ్రస్ తీసుకొని మరొకసారి వ్యక్తిగత సువార్తీకరణ కొరకు లేక తీర్మానం చేసుకొంటే ఫాలోఅప్ కొరకు ప్రయత్నం కొనసాగించాలి.

6) పురుషులు పురుషులతో, స్త్రీలు స్త్రీలతో వ్యక్తిగత సువార్తీకరణ చేయడం క్షేమం మరియు ఉత్తమం.

7) ఫలితాల కొరకు పరిశుద్ధాత్మ దేవునిపై ఆధారపడుతం అత్యవసరం.

# B) గుంపు సువార్తీకరణ (GROUP EVANGELISM

**I ) ప్రశ్న: గుంపు సువార్తీకరణ అంటే ఏమిటి?**

**జవాబు:** ఒక విశ్వాసి మరొక విశ్వాసి సహాయంతో ఒక గ్రూపు (6 నుంచి 8 మంది) అవిశ్వాసులకు యేసుక్రీస్తుని గూర్చిన సువార్తను అందించుటను గుంపు సువార్తీకరణ అంటారు.

**ఉదాహరణలు:**

1) కొందరు, కొద్దిమంది కుటుంబికులందరూ - అ.కా.16[33],18[8]
2) యెరుషలేము దేవాలయంలో భోదకుల మద్య - లూకా.2[46,47]
3) పరిసస్యుల మద్య - లూకా.11[37,44]
4) సద్దూకయ్యుల మద్య - లూకా.20[27-40]
5) ప్రధాన యాజకులు, శాస్త్రులు ప్రజలమద్య - లూకా.20[1-8]
6) ప్రజల మద్య - లూకా.20[9-18]
7) కుటింబికులతో - మరియ,మార్తా, లాజరు(స్త్రీలతో, పురుషులతో)- యోహాను11[1-53]
8) శిష్యులు మరియు పౌలు అనేక సంధర్భాల్లో గుంపు సువార్తీకరణ చేశారు

**II ) ప్రశ్న: గుంపు సువార్తీకరణకు ఉన్న ఉపయోగాలు**

**జవాబు:**

1) ఒక సీనియర్ విశ్వాసి, ఒక జూనియర్ విశ్వాసితో కలసి ఒక గృహంలో (లేదా) ఒక రూమ్‌లో (లేదా) ఒక చెట్టు క్రింద (లేదా)ఒక వరాండాలో చేయగలిగే సువార్త పని.
2) ఖర్చులేని ప్రభావవంతమైన పద్ధతి.
3) ఒకేసారి ఒక గ్రూపుకు సువార్తను సూటిగా అందించవచ్చు.

**III ) ప్రశ్న: గుంపు సువార్తీకరణ కొరకు గ్రూప్ లీడర్ ఏ విధముగా సిద్ధపడవలయును**

**జవాబు:**

1) ఒక గ్రూప్ కూర్చోనగలిగే ప్రదేశాన్ని ఎన్నుకొనవలయును.మరియు సమయం, తేది గ్రూప్‌కు ముందుగా తెలియపర్చవలయును.
2) గ్రూప్‌లీడర్ ముందుగానే సువార్తలు లేదా ఇతర పుస్తకాలనుండి సువార్తను తెలియపరిచే ఒక పాసేజ్‌ను ఎన్నుకొని, PBS ద్వారా సిద్ధపడి, 5-6 ప్రశ్నలు గ్రూప్‌లో చర్చ కొరకు తయారు చేసుకొనవలెను.(పరిశీలన,సంధర్భం, అన్వయింపు)
3) ఆ దినం ఆ సమయానికి కొంచెం ముందుగానే ఆ స్థలానికి చేరుకొని, వచ్చిన వారితో ముందుగా తెలియపర్చిన సమయానికి గుంపు సువార్తీకరణ ప్రారంభించి గం.1.30 లో ముగించాలి.
4) దీనిని గ్రూప్ బైబిల్ క్లాస్ అంటారు. ఈ గ్రూప్ బైబిల్ క్లాస్‌కు హాజరైన వారి పేర్లు మరియు అడ్రస్‌లు గ్రూప్ లీడర్ నోట్ చేసుకొనవలయును.
5) గ్రూప్ బైబిల్ క్లాస్ లో చర్చ జరిగితే బాగుంటుంది. అంటే గ్రూప్ గంధరగోళం లేకుండా జరగాలన్నమాట.

6) సరియైన తుది జవాబులు యిచ్చుటలోనే గ్రూప్ లీడర్ మాట్లాడాలి.అప్పటివరకు పాసేజ్‌ను ఆధారం చేసుకొని ప్రశ్నల సహాయంతో వచ్చిన వారందరూ చర్చలో పాల్గొనే విధంగా గ్రూప్ లీడర్ చూడవలెను.

7) గ్రూప్ లీడర్ ఎప్పుడూ ఓపికతో, నవ్వు ముఖముతో చర్చను డామినేట్ చేయకుండా, తప్పులు చేసేవారిని అణచివేయకుండా, మంచి నాయకునిగా మంచి ఫలితాల కొరకు పరిశు ద్ధాత్మునిపై ఆధారపడవలయును.

8) బైబిల్ క్లాస్‌కు హాజరయ్యే వ్యక్తుల గురించి ప్రార్ధిస్తూ, మద్యలో కలుసుకుంటూ వ్యక్తిగత సువార్తీకరణ చేస్తు అవసరమైన కౌన్సిలింగ్ యిస్తూ ఉండాలి.

9) ఒకే గ్రూప్ వారానికి ఒకసారి ఈ బైబిల్ క్లాసుకు హాజరయ్యే విధంగా చూడాలి.

10) ఒకే లీడర్ ఆ గ్రూప్‌ను ఇవాంజిలిజమ్ చెయ్యటంలో చివరి వరకు కృషి చేయాలి.

11) మారుమనస్సు పొందినవారిని ప్రతివారం జరిగే ఫెలోషిప్ మీటింగ్‌కు నడిపించాలి.

12) అలాగే వీరిని ఒక విశ్వాసుల సంఘమునకు నడిపించాలి.

**IV ) ప్రశ్న:గుంపు సువార్తీకరణలో తీసుకొనవలసిన జాగ్రత్తలు ఏమిటి?**

**జవాబు:**

1) బైబిల్ క్లాస్ కొరకు స్థలాన్ని గూర్చిన అనుమతి ముందుగానే తీసుకోవాలి.

2) పురుషులకు, స్త్రీలకు వేర్వేరుగా ఈ బైబిల్ క్లాస్‌ను నిర్వహిస్తూ, లీడర్‌గా కూడా ఎవ్వరికి వారే ఉండాలి.

3) తెలియని విషయాలు తెలిసినట్లుగా వెంటనే చెప్పకుండా తెలుసుకోని చెప్పాలి.

4) గ్రూప్ లీడర్ ఆ గ్రూప్‌కు కాపరిగా ఉండాలి.

5) తీర్మానం కొరకు బహిరంగ బలవంతం చేయకూడదు.

6) ప్రభువు నందు ప్రయాస వ్యర్ధము కాదని యెరిగి, పరిశుద్ధాత్మ కార్యం కొరకు ప్రార్ధిస్తూ, నిరీక్షించాలి.

# c) సమూహ సువార్తీకరణ (MASS EVANGELISM)

**I ) ప్రశ్న: సమూహ సువార్తీకరణ అంటే ఏమిటి?**

**జవాబు.**

**నిర్వచనం:** ఒక విశ్వాసి కొద్దిమంది విశ్వాసులు,తోటి విశ్వాసుల సహాయంతో అనేకమంది అవిశ్వాసులకు యేసుక్రీస్తును గూర్చిన సువార్తను అందించుటను సమూహ సువార్తీకరణ అంటారు.

**ఉదాహరణలు:**

మ

| | | | |
|---|---|---|---|
| 1) | అనేకమంది | - | యోహాను.12[42] |
| 2) | బహుజన సమూహములకు భోద | - | లూకా.12[1],మత్తయి.5-8 అద్యాయాలు |
| 3) | సమాజమందిరములో, దేవాలయములో | - | త్తయి.4[23,25],లూకా4[15],6[6] |
| 4) | పేతురు జనసమూహమునకు భోద | - | అ.కా.2[14-41],3[12],4[4] |
| 5) | పౌలు జనసమూహమునకు భోద | - | అ.కా.17[19-34],22[1-21] |

**II ) ప్రశ్న:సమూహ సువార్తీకరణకు ఉన్న ఉపయోగాలు ఏమిటి?**

**జవాబు:**

1) ఇతర విశ్వాసుల సహాయంతో అనుభవం,వరం గల్గిన సీనియర్ విశ్వాసి ఈసమూహ సువార్తీకరణ చేయవచ్చు.

2) ఒకేసారి అనేకమందికి సువార్తను అందించవచ్చు.

3) ఖర్చుతో కూడిన పద్దతి అయినప్పటికీ విస్తరణ ఎక్కువగా జరుగుతుంది.

**III ) ప్రశ్న:ఈ సమూహ సువార్తీకరణ కొరకు విశ్వాసులు చేయవలసిన పనులు?**

**జవాబు:**

1) విశ్వాసులందరూ కలసి ప్రార్థనాపూర్వకంగా ఉండి తేదిని నిర్ణయించుకోవాలి.

2) అనుభవం కలిగిన పబ్లిక్ ప్రీచర్‌ను ఫిక్స్ చేసుకోవాలి.

3) ఆయనకు ముందుగా ఎంతమంది రావచ్చు, వారు ఎలాంటివారు, వారి భాష ఎటువంటిది అనే విషయాలు ముందుగా తెలియపర్చాలి.

4) మీటింగ్ ఏర్పాటు చేసే స్థలం కొరకు ఆ స్థలం యొక్క యజమాని దగ్గర మరియుడి.యస్.పి దగ్గర నుంచి అనుమతి తీసుకోవాలి.

5) తెలుగు Pamplets (wall posters if necessary) ఎక్కువగా ప్రింట్ చేయించి విశ్వాసులు మాత్రమే పంచిపెట్టాలి.

6) పాటల షీట్స్‌ను ముందుగానే ప్రింట్ చేయించాలి,మరియు సువార్త కరపత్రాలను సిద్ధంచేసుకొనవలయును.

7) క్వాయిర్ టీమ్ ను ముందుగానే ఎన్నుకొని, పాటల షీట్‌లో ఉన్న పాటలను సాధన చేయాలి.ప్రత్యేకమైన పాటలు పాడేవారు కూడా ముందుగాను సాధన చేయాలి.

8) సహవాసంలోని విశ్వాసులకు ఆయా భాద్యతలు అప్పగించి,కొంతమందిని కౌన్సిలింగ్ కొరకు శిక్షణ యివ్వాలి.

9) సౌండ్ సిస్టమ్ మరియు లైటింగ్ అరేంజ్మెంట్స్ ముందుగానే చూసుకోవాలి.

10) సీటింగ్ మరియు స్టేజి అరేంజ్మెంట్స్ ముందుగానే పూర్తి కావాలి.

11) క్రొవ్వొత్తులు, అగ్గిపెట్టె, గ్యాస్లైటు, బ్యాటరీ, జెనరేటర్ సిద్ధం చేసుకోవాలి.

12) తీర్మాన పత్రాలు సిద్ధం చేయాలి.

13) ప్రోగ్రామ్ షీట్ ముందుగానే తయారుచేయాలి. ఆ ప్రకారంగా ప్రోగ్రామ్ డైరెక్టర్ నడిపించాలి.

14) Receiptionist మర్యాదపూర్వకంగా ఆహ్వానించాలి.

15) సమయానికి ప్రారంభించి గం.1.30 లలో మీటింగ్ పూర్తి కావాలి.

16) మొదటిగా ప్రార్ధన, పాటలు తర్వాత కొన్ని ప్రకటనలు(with thanks giving ), తర్వాత సాక్ష్యం, ప్రత్యేక పాట, మరియు మెసేజ్, చివరి ప్రార్ధన ఈ క్రమంలో మీటింగ్ జరిగే విధంగా ప్రోగ్రామ్ డైరెక్టర్ చూడాలి.

17) Altar call అప్పుడు తీర్మాన పత్రాలు అందించి వారి అడ్రస్లు తీసువాలి.

18) చివరలో 30 నిమిషాలు కౌన్సిలింగ్తో సమయానికి ముగించాలి.

**IV ) ప్రశ్న: సమూహ సువార్తీకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి?**

**జవాబు:**

1) సమయపాలన సరిగా ఉండాలి.

2) అందరికీ అర్ధం అయ్యే రీతిలో క్లుప్త ప్రార్ధనలు తక్కువసార్లు ఉండాలి.

3) అవిశ్వాసులచే హల్లెలూయ అనిపించడం, చేతులెత్తించటం,నిలువ బెట్టించటం, మోకాళ్ళూనించటం లాంటి పనులు చేయించకుండా ఉండుట క్షేమం.

4) మెసేజ్ అంతా ఒకే భాషలో ఉండాలి.

5) Volunteers/workers ఎక్కువసార్లు ఇటూ అటూ తిరుగకూడదు.

**V ) ప్రశ్న: ఏఏ విధములుగా ఈ సమూహ సువార్తీకరణ చేయవచ్చు?**

**జవాబు:**

1) Public meetings
2) Music and Gospel Singing
3) Skits and Playlets
4) Cassettes and C.D Evangelism
5) Cinema Evangelism
6) Radio evangelism
7) T.V. Evangelism

# D)అందరికీ సువార్తీకరణ (ALL EVANGELISM)

**I ) ప్రశ్న:అందరికీ సువార్తీకరణ అంటే ఏమిటి?**

**జవాబు:**

**నిర్వచనం:** విశ్వాసులందరూ కలసి, అవిశ్వాసులందరికీ యేసుక్రీస్తును గూర్చిన సువార్తను అందించుటను అందరికీ సువార్తీకరణ అంటారు.(మార్కు16[15] , అ.కా.17[30], మత్తయి 24[14], 28[29].)

**ఉదాహరణలు:**(అందరూ,అంతట,ప్రతి స్థలంలో,గ్రామస్థులందరూ)

1) లోకము ఆయన వెంటపోయినది - యోహాను.12[19]

2) ప్రజలందరూ ఆయన మాట వినుటకు -లూకా21[38]

3) అంతటనూ సువార్తను ప్రకటించుచూ గ్రామములలో సంచారము చేసిరి

-లూకా8:[1,39],లూకా9[6],అ.కా.8[4]

4) భూలోకమును తలక్రిందులు చేసినవారు -అ.కా.17[6]

5) భూదిగంతముల వరకు నాకు సాక్షులై ఉందురు -అ.కా.1[8]

6) సకల మనుష్యుల ఎదుట సాక్షివై యుందువు -అ.కా.22[15]

**II ) ప్రశ్న:అందరికీ సువార్తీకరణలో ఉన్న ఉపయోగాలు ఏమిటి?**

**జవాబు:**

1) అందరికీ కనీసం ఒక్కసారైనా సువార్త అందించవచ్చు.

2) అసలు ఎన్నడూ విననివారు మొదటిసారి వింటారు.

3) కొంచెం శ్రమతో, ఖర్చుతో, వ్యయంతో కూడిన పద్ధతి అయ్యినా దేవుని చిత్తానుసారమైన చివరి పద్ధతిని అనుసరించిన వారమగుదుము.

**III ) ప్రశ్న:అందరికీ సువార్తీకరణ ఎలా చేయాలి?**

**జవాబు:**

1) ఒక ప్రాంతాన్ని,కాలేజిని select చేసుకోవాలి.

2) ఆ ప్రాంతంలో లేక ఆ కాలేజిలో ఉన్న జనాభా లెక్క చూసుకోవాలి.

3) ఆ ప్రాంతమంతటిలో అందరూ వినేలా open air preaching లేక పత్రికలు పంచాలి.

**IV ) ప్రశ్న:అందరికీ సువార్తీకరణ చేయువారికి ఉండవలసిన గుణగణాలేవి?**

**జవాబు:**

1) ఆత్మలభారం, దేవుని యెడల ప్రేమ, మనుష్యుల యెడల జాలి, భాధ్యత కలిగా ఉండాలి.

2) ధైర్యం,సాహసం,తెగింపు నిర్ణయం, దృక్పదం, సమర్పణ కలిగి ఉండాలి.

3) సిగ్గు పడకూడదు, సమయాన్ని(జీవితాన్ని పోనీయకూడదు)

4) సువార్తను ప్రకటించని యెడల నాకు శ్రమ అని భావించాలి.
సువార్తను ప్రకటించవలసిన భారము నాపై మోపబడి యున్నదని భావించాలి-1కొరింథీ(9:16)

5) ఏవిధంగానైనను కొందరిని రక్షింపవలెనని అందరికీ అన్ని విధముల వారము కావలెను-1కొరింథీ(9:23)

## V ) ప్రశ్న:అందరికీ సువార్తీకరణలో తీసుకొనవలసిన జాగ్రత్తలు ఏమిటి?

**జవాబు:**

1) పిల్లలను,మారుమనస్సు పొందనివారిని, సువార్తను సీరియస్‌గా తీసుకొనని వారిని,అందరికీ సువార్తీకరణలో పాల్గొననివ్వకూడదు.
2) మైక్ లో మాట్లాడువారు సువార్తను స్పష్టంగా, తేటగా అవిశ్వాసులను ఉద్దేశించి, వారు విశ్వసించులాగున భోదించాలి-అ.కా(14:1)
3) పంచవలసిన పత్రికలపై లోకల్ అడ్రస్ ఉండాలి. వాటిని ముందుగానే చదివి,సువార్త పత్రికలుగా గుర్తింపబడిన తరవాతనే పంపిణీ చేయాలి.
4) సువార్త పత్రికలు పంచుతున్నప్పుడు, చాలా స్పీడుగా చేయకూడదు,విసిరివేయకూడదు, నవ్వు ముఖంతో వారి చేతులకందించి, అవకాశం ఉంటే నోటితో సువార్తను చెప్పాలి.
5) అందరికీ సువార్తీకరణలో వెళ్ళిన ప్రదేశం మొత్తం సువార్తీకరణ చేయాలి. ఆ ప్రదేశంలోని ఉన్న వ్యక్తులందరికి సువార్తను అందించటం అతి ప్రాముఖ్యం.
6) ఒక్కసారి అందరికీ సువార్తీకరణ చేసి అంతిమ విజయంగా పరిగణించకుండా పలుమార్లు అదే ప్రదేశంలో అందరికీ సువార్తీకరణ చెయ్యాలి.
7) కాలేజ్‌లో Freshersday, Auniueverseday లాంటి సంధర్భాలు అందరికీ సువార్తీకరణకు ఉపయోగించవచ్చును.
8) Christmas, Easter లాంటి సంధర్భాలు కూడా అందరికీ సువార్తీకరణకు మంచివి.
9) అందరికీ సువార్తీకరణ చేశామనే పేరుకు మాత్రం కాకుండా నెమ్మదిగా, కొంత సమయం లేక కొన్ని రోజుల ప్రణాళిక ప్రకారం చేయవలెను.
10) సమాజంలో వ్యతిరేఖత, అసమ్మతి, అల్లరి జరుగవచ్చునని ఊహించి ఎదుర్కొని ముందుకు  కొనసాగుటకు సిద్ధపడాలి.
11) ఆ తరువాత ఆసక్తి ఉన్న వ్యక్తులు Correspondance చేస్తే మాత్రం అశ్రద్ధ చేయకుండా వారిని ఫాలోఅప్ చేయాలి.
12) ఎవ్వరికి ఏ భాష అవసరమయితే, ఆ భాషలో వారికి సువార్త అందేటట్లు చూడాలి.
13) క్రొత్తగా దగ్గరకు వస్తున్నవారి కులాచారాలను ఖండించి, మతాచారాలను వెంటనే ప్రవేశపెట్టకూడదు.
14) అతి పరిశుద్ధునితో సమాధానం, పరిశుద్ధులతో సహవాసం ప్రాముఖ్యమైన విషయాలుగా సూచించాలి.

## VI ) ప్రశ్న:ఏఏ విధములుగా ఈ  ఆల్ ఇవాంజిలిజమ్ చేయవచ్చు?

**జవాబు:**

1) Open air Preaching  2) Tract distribution

# మాదిరికరమైన పరిచర్య విధానం (Model  Ministry Process)

## I) యేసుక్రీస్తు ప్రభువు వారు పరిచర్య చేసిన విధానం:

- చేరెను : మత్త(4:23,24), లూకా(4:42,43)
- ప్రకటించెను : మత్త(4:17), మత్త(4:23)
- భోదించెను : మత్త(5:2)(7:28), (13:34,35)
- తర్ఫీదు నిచ్చెను : లూకా(6:40), మార్కు(3:13-15), మత్త(3:19), అ.కా(1:3)

## II) అపోస్తలుడైన పౌలుగారు  పరిచర్య చేసిన విధానం:

- చేరెను : అ.కా(13:2,3) ( మూడు సువార్త ప్రయాణాలలో అనేక పట్టణాలను చేరెను)
- ప్రకటించెను : అ.కా(9:20),అ.కా(13:9-43),(14:7-18),(16:6-40),(17:16-31)
- భోదించెను : 1తిమోతి(2:7)
  ( సంఘాల క్షేమాభివృద్ధి కొరకై 14 పత్రికలు వ్రాసి, వారికి భోదించెను)
- తర్ఫీదు నిచ్చెను : ప్రతి సంఘములో  పెద్దలను ఏర్పరచి..వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించిరి.

## III) విశ్వాసులు / నేటి క్రైస్తవులు (మనము) పరిచర్య చేయాల్సిన విధానం:

### 1) చేరుట( REACH) :

హోషెయ(10:12) : ఇదివరకెన్నడునూ దున్నని బీడు భూమి దున్నుడి.

రోమా(15:21) : క్రీస్తు నామమెరుగని చోట్లను సువార్తను ప్రకటింపవలెనని మిక్కిలి ఆశగలవాడనై ఉండి ఆలాగున ప్రకటించితిని.

అ.కా(18:10,11) : ఈ పట్టణములో నాకు బహు జనమున్నది. ( ప్రతి పట్టణములో కూడా......)

### 2) ప్రకటించుట( PREACH):

సామె(24:11) : చావునకై పట్టబడినవారిని నీవు తప్పించుము. నాశనమందు పడుటకు జోగుచున్న వారిని నీవు రక్షింపవా?

యూదా(1:23) : అగ్నిలో నుండి లాగినట్లు కొందరిని రక్షించుడి.

యాకోబు(5:20) : పాపిని వాని తప్పుమార్గము నుండి మళ్ళించువాడు.... ఆత్మను రక్షించును.

### 3) భోదించుట(TEACH):

అ.కా(15:36) : ఈ సాక్ష్యమిచ్చుటకై నేను ప్రకటించువాడను గాను...బోధకుడను గాను నియమింపబడితిని.

1థెస్స(3:5,8) : మా ప్రయాసము వ్యర్ధమైపోవునేమో అనియూ ......అతనిని(తిమోతి) పంపితిని.

గలతీ(4:19) : క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు..... మరలా ప్రసవవేదన కలుగుచున్నది.

### 4) తర్ఫీదు నిచ్చుట(TRAIN):

మత్త(28:19) : కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి.

ఫిలిప్పీ(1:9) : మీరు...అంతకంతకూ అభివృద్ధి పొందవలెననియు ....క్రీస్తు దినమునకు నిష్కపటులును, నిర్ధోషులును కావెలననియు ప్రార్ధించుచున్నాను.

# DEVOTIONAL MESSAGES
## ( భక్తితో కూడిన వర్తమానాలు )

# ముందుమాట

Devotional messages అంటే భక్తితో కూడిన వర్తమానాలు. వీటి ద్వారా భక్తిలేని మనుష్యులు భక్తి జీవితాన్ని ప్రారంభిస్తారు మరియు భక్తి గలవారు భక్తి జీవితంలో ఉజ్జీవింపబడతారు. అంటే అవిశ్వాసులు మారుమనస్సు పొందుటకు తీర్మానం చేసుకొంటారు మరియు అప్పటికే విశ్వాసులైతే దేవునికి మరింత సమర్పించు కొందురు. క్రైస్తవ వర్తమానాలన్నిటిని Devotional messages గా క్రైస్తవులందరినీ Devotional People గా సామాన్యంగా వర్ణిస్తూ ఉంటారు. కానీ ఇవాంజిలికల్ క్రిష్టియన్స్ యొక్క సహవాసాలలో మాత్రం అట్లాకాకుండా ఏదైనా రిట్రీట్‌లో ఉండే 4 సెషన్స్‌లో ఫస్ట్ సెషన్ Doctrinal messages కొరకు , సెకండ్ సెషన్ Preparatory talks కొరకు , థర్డ్ సెషన్ ను Practical talk కొరకు , ఫోర్త్ / ఫైనల్ సెషన్ Devotional message కొరకు కేటాయించి, Final Devotional messages ను చాలెంజింగ్ మెసేజ్‌గా ఇస్తూ డెలిగేట్స్ అవిశ్వాసులైతే మారుమనస్సు పొందుటకైన తీర్మానం చేసికొనుటకు , విశ్వాసులైతే ప్రభువు సేవకొరకైన తీర్మానం చేసికొనుటకు పురిగొల్పుతారు. ఎందుచేతనంటే మన నిర్ణయాలను అనుసరించే మన గమ్యాలు ఉంటాయి. అంటే గమ్యానికి అవసరమైన గట్టి తీర్మానాలన్నమాట.

ఈ Devotional messages కు ముందే ప్రకటనలు, అభినందనలు పూర్తి అవ్వాలి. Devotional messages కు ముందు డివోషనల్ సోలో సాంగ్ ఉంటే మంచిది. డివోషనల్ మెసేజ్స్ ఒక పదం మీద గాని , ఒక ప్యాసెజ్ మీద గాని , ఒకని బయోగ్రఫీ మీద గాని, ఫలించిన పరిచర్య మీద గాని ఉండవలసియున్నది. అది ఒక ఇవాంజిలిస్టిక్ message అయితే ప్రభువు చేసిన అద్భుత కార్యం మీద గాని, ఆశ్చర్య క్రియ మీద గాని, స్వస్థత మీద గాని, దురాత్మ నుండి విడుదల కార్యం మీద గాని ఉండవలసియున్నది. Devotional Message సీరియస్‌గా ఉండాలి గాని, స్పీడ్‌గా ఉండకూడదు. గట్టి జోకులు, బొబ్బలు, అరుపులు, చప్పట్లు ఉండకూడదు. ఉద్రేకాలు, కోపాలు, శాపాలు పనికిరావు. పరిశుద్ధాత్మ నడిపింపులో ఎంతో మర్యాదపూర్వకంగా, ప్రేమపూర్వకంగా పరిశుద్ధాత్మ కార్యం కొరకు మనస్సులో కనిపెట్టుచూ, సమయాన్ని పాటిస్తూ ఎంపిక చేయబడిన మంచి ఉదాహరణ లను మాత్రమే ఉపయోగిస్తూ Devotional message ఇవ్వాలి.Devotional message పూర్తి కాగానే మెసేజ్ అందించిన వ్యక్తి మాత్రమే ప్రార్థించుట మంచిది.

*- బ్రదర్.టి.రూజ్వెల్ట్ గారు, కోదాడ*

# ప్రసంగ శాస్త్రం(Homletics)

## ప్రసంగీకుడు - అతని సిద్ధపాటు

**1.** **ప్రసంగీకుని/సేవకుని సచ్ఛీలత (**The Integrity of the Expositor**) :**

**2.** **దేవుని వాక్యం విషయమైన ఒప్పుదల (**Convictions concerning the word of god**) :**

**3.** **ప్రసంగీకుని ఆత్మీయ జీవితం (**The Preacher's Devotional Life**) :**

**4.** **ప్రసంగీకుని మానసికమైన అభివృద్ధి (**The Preachers' Intellectual Development**) :**

**5.** **ప్రసంగీకుని పఠనము (**The Preacher in the study**) :**

**6.** **ప్రసంగీకుని శారీరక పటుత్వము యొక్క ప్రాముఖ్యత (**The important of Physical Fitness**) :**

**7.** **ప్రజలను/శ్రోతలను సిద్ధపరచుట(**Preparing the People**) :**

# ప్రసంగి - ప్రసంగము(సమాచారము)

**కొలస్సీ 4: 3-4 ; ఎఫెసీ 6: 19-20**

1. Repetition
2. Pauses
3. Volume
4. Rate of Speech
5. Pitch
6. Articulation
7. Reading aloud
8. Before speaking avoid heavy meals & milk
9. Your visual presence
10. Gestures and Facial Expressions
11. Eye contact
12. Direct address to a segment
13. The use of questions?
14. The use of imagination
15. Keep to the subject
16. Speaking to the heart to the heart

## ప్రసంగమును సిద్ధపరచుటకు కావలసిన పరికరములు

## (Tools for preparing a sermon)

1. **పరిశుద్ధ గ్రంథము(**Bible**) :**
2. **నోట్‌బుక్,పెన్నులు(**Notebook, pens**) :**
3. **బైబిల్ డిక్షనరీ (నిఘంటువు)(**Bible Dictionary**) :**
4. **తెలుగు,ఇంగ్లీష్ భాషా నిఘంటువు(**Telugu, English Dictionary **) :**
5. **బైబిల్ కామెంటరీ (వాఖ్యాన గ్రంథము)(**Bible commentary **):**
6. **బైబిల్ కాన్కార్డెన్ (అన్వయ  ఆకారాధి సూచిక)(**Bible Concordance) **:**
7. **బైబిల్ పటాలు,దేశ పటాలు(**Bible Country Maps**) :**
8. **ఉపమానము,కథల పుస్తకములు(**Parables, story books**) :**
9. **కీర్తనల(పాటలు) పుస్తకము(**Song book**) :**
10. **వార్తా పత్రికలు,వివిధ పత్రికలు,చిత్ర పటములు(**News Paper, Magazines **) :**

## ప్రసంగములోని రకములు

1. **అంశ ప్రసంగము(**Topical sermon **) :**
2. **పాఠ్యభాగ ప్రసంగము(**Textual sermon**) :**
3. **వివరణాత్మకమైన ప్రసంగము(**Expository sermon**) :**
4. **సిద్ధాంత ప్రసంగము(**Doctrinal sermon**) :**
5. **సందర్భానుసారమైన ప్రసంగము(**contextual sermon**) :**
6. **వాఖ్యాన ప్రసంగము(**commentatory sermon**) :**
7. **గానాత్మక ప్రసంగము(**Musical sermon**) :**
8. **ప్రయోగాత్మక ప్రసంగము(**Magical sermon**) :**
9. **చారిత్రాత్మక ప్రసంగము(**Historical sermon**) :**
10. **నటనాత్మక,కళాత్మక ప్రసంగము(**Dramatical sermon**) :**

# <u>మంచి ప్రసంగములోని 10 ముఖ్యమైన మూల సూత్రములు</u>

**1. శీర్షిక (**Title**) :**

**2. పాఠ్యభాగము(**Text**) :**

**3. ఉద్దేశ్యము(**Aim**) :**

**4. పరిచయము(**Introduction**) :**

**5. ప్రసంగ ప్రధానాంశములు(**Body of the Message**) :**

**6. ముగింపు(**Conclusion**) :**

**7. ముందుకు దాటిపోవుటకు వాడు పదాలు(**Transitional Statements**) :**

**8. ఉపమానము లేదా ఉదాహరణ(**Illustration**) :**

**9.ఆహ్వానము(**Invitation**) :**

**10. ఉచ్చారణ హావభావాలు(**Delivery**) :**

# ఆత్మీయ జీవిత అభివృద్ధి( Spiritual Life Development )

**సలహాదారులు /తర్ఫీదు నిచ్చువారు**( Equippers)

↑ కొంతమంది

**నాయకులు**( Leaders)

↑ కొంతమంది

**పరిచారకులు**( Ministers)

↑ కొంతమంది

**గృహనిర్వాహకులు**( Stewards)

↑ అందరూ

**శిష్యులు**( Disciples)

↑ అందరూ

**విశ్వాసులు**( Believers)

↑ అందరూ

**అవిశ్వాసులు** ( Un believers)

**1) విశ్వాసులు కలిగి ఉండవలసిన లక్షణాలు:**

- విశ్వాసులు అనగా యేసుక్రీస్తు ప్రభువు వారి యెదుట తమ పాపములను ఒప్పుకొని, దేవుడు ఇచ్చిన గొప్ప రక్షణను పొందినవారు. వీరు నూతన సృష్టి.
(2కొరింథీ.5:17, కొలస్సీ.3:10, యోహాను.1:12, గలతీ.3:26)
- విశ్వాసులు తప్పని సరిగా రక్షణ నిశ్చయత కలిగినవారై ఉండాలి.
( ఎఫెసీ.1:13,14, కొలస్సీ.1:13,14, రోమా.8:23 , 2కొరిందీ.1:22, 2కొరింథీ.5:5, రోమా.8:1, యోహా.5:24, కొలస్సీ.3:3, ఫిలిప్పీ.3:20)
- విశ్వాసులు తప్పనిసరిగా ఆత్మీయంగా ఎదగాలనే బలమైన కోరిక కలిగి ఉండాలి. ( చిన్న పిల్లవాడు పాలకొరకు ఆశపడినట్లుగా).( 1పేతురు.2:3, రోమా.12:2)
- విశ్వాసులు తప్పనిసరిగా ప్రతిరోజు ప్రార్థన చేస్తూ, వాక్యాన్ని ధ్యానిస్తూ ఉండాలి.
( మత్త.7:7, మత్త.26:41, కీర్త.119:11, కీర్త.1 :1-3)
- విశ్వాసులు క్రమం తప్పకుండా సహవాసంలో ఉంటూ, ప్రభువును గూర్చి సాక్ష్యమిచ్చేవారుగా ఉండాలి.
(హెబ్రీ.10:24,25, 1యోహా.1:1-3 )
- విశ్వాసులు బాప్తిసము పొంది, ప్రభువును ఆరాధిస్తూ, ప్రభువు బల్లలో క్రమం తప్పకుండా పాల్గొంటూ, ప్రభువు పరిచర్య కొరకు హృదయపూర్వకముగా ఇచ్చే వారుగా ఉండాలి.
( యోహా.4:24, లూకా.22:19, 2కొరింథీ.8:2-14)
- విశ్వాసులు శారీరకంగా, మానసికంగా, మనుష్యుల దయలో, దేవుని దయలో అభివృద్ధి పొందేలా ఉండాలి.
( లూకా.2:52)
- విశ్వాసులు కుటుంబ సభ్యులతో, తోటి బంధువులతో, స్నేహితులతో మరియు తోటి విశ్వాసులతో మంచి సంభందాలు కలిగి ఉండాలి. వాటిని ఎల్లప్పుడూ కాపాడుకోవాలి.
- విశ్వాసులు దేవుని మీద నమ్మకముంచుతూ, దేవునికి విధేయులుగా ఉంటూ, దేవునికి లోబడుచూ , సాతాను ద్వారా ఎదురయ్యే శోదనలను జయించులాగున పోరాడాలి. ( యాకోబు. 4:7, 1కొరింథీ.10:13 )
- విశ్వాసులు విజయవంతమైన జీవితము కొరకు ఒక క్రమమైన జీవన విధానాన్ని కలిగిఉండాలి.
- విశ్వాసులు అంతకంతకూ అన్ని విషయాలలో అభివృద్ధి పొందేవారుగా ఉండాలి. ఆ అభివృద్ధి అందరికీ తేటగా కనిపించాలి. (ఫిలిప్పీ.1:11)
- విశ్వాసులు అనుదినం యేసువైపు చూచుచూ తమ యెదుట ఉంచబడిన పరుగుపందెములో ఓపికతో పరుగెత్తవలెను.
(హెబ్రీ.12:1-3)

**2) శిష్యులు కలిగి ఉండవలసిన లక్షణాలు:**

- శిష్యులు అన్ని పరిస్థితులలో ప్రభువును వెంబడించే వారుగా ఉండాలి.( మత్త.4:19, యోహా.15:1-9)
- శిష్యులు తప్పనిసరిగా విశ్వాసములో బలముగా ఉండాలి. ఆత్మీయ జీవితాన్ని సాధన చేసేవారుగా ఉండాలి. (2తిమోతి. 2:1, 1కొరింథీ.16:13, 15:18, 1తిమోతి.4:7, 15,16)
- విశ్వాసులు తప్పనిసరిగా ముందు దేవునితో ఉండాలి. దేవుని పక్షముగా పని చేయుటకు వెళ్ళాలి. విశ్వాసులు తప్పనిసరిగా ముందు ఆరాధించేవారుగా ఉండాలి. తరువాత పని చేసేవారుగా ఉండాలి. విశ్వాసులు తప్పనిసరిగా ముందు దేవుని చిత్తాన్ని తెలుసుకోవాలి,తరువాత ఆ చిత్త ప్రకారం పని చేయాలి.
( మార్కు.3:13,14)

- శిష్యులు తప్పనిసరిగా సమయపాలనలో, ధన వినియోగంలో, తలాంతులను ఉపయోగించే విషయంలో క్రమశిక్షణ కలిగి ఉండాలి.( ఎఫెసీ.5:16, కొలస్సీ.4:5)
- శిష్యులు తమను తాము శిష్యులుగా చెప్పుకుంటూ, సాక్ష్యం చెబుతూ బహిరంగంగా జీవించాలి. (అ.కా.1:8, రోమా.1:16, లూకా.12:8, 9:26)
- శిష్యులు తప్పని సరిగా తమను తాము సేవ కొరకు సమర్పించుకోవాలి. (1తిమోతి.6:19, 2తిమోతి.4:5, 1తిమోతి.5:17, 1కొరింథీ.15:58, రోమా.12:10-18, 1కొరిం.9:16-22)
- శిష్యులు తప్పనిసరిగా మాట్లాడే / సంభాషణ లోను, మరియు ప్రవర్తనలోను మాదిరికరంగా ఉండాలి. (1కొరిం.15:34, కొలస్సీ.4:6, 1పేతురు. 3:3, 1:16, 2పేతురు.3:12)
- శిష్యులు తప్పనిసరిగా ప్రతిదినం తన గురువును వెంబడించేవారుగా ఉండాలి. ( లూకా.9:23)
- శిష్యులు తప్పనిసరిగా త్యాగపూరితులై ఉండాలి. ( మత్త.19:29, మత్త.4:20,22, మార్కు.2:14)

## 3) గృహనిర్వాహకులు కలిగి ఉండవలసిన లక్షణాలు:

- గృహనిర్వాహకులు తప్పనిసరిగా తమ గృహనిర్వాహకత్వమును గురించిన అవగాహన కలిగి ఉండాలి. ( 1 తిమోతి.4:1,2)
- గృహనిర్వాహకులు తప్పనిసరిగా తాము తలాంతుల మరియు పరిశుద్ధాత్మ వరాలు కలిగిన వారమని తెలుసుకోవాలి. ( 1పేతురు.4:10, 2 తిమోతి.1:6, 4:14 )
- గృహనిర్వాహకులు తప్పనిసరిగా దేవుని పని విషయంలో బుద్ధి, నమ్మకము గలవారై ఉండాలి. ( లూకా.12:42, 1కొరింథీ.4:2, సంఖ్యా.12:7)
- గృహనిర్వాహకులు తప్పనిసరిగా యోగ్యులై ఉండాలి. (2 తిమోతి.2:15, కొలస్సీ.2:5)
- గృహనిర్వాహకులు తప్పనిసరిగా దేవుని పనిని సంపూర్ణముగా ( మద్యలో మానివేయక) చేయువారై ఉండాలి. ( 2తిమోతి.4:5-8, 2:2, నిర్గమ.40:16-33)

## 4) దాసులు / పరిచారకులు / సేవకులు కలిగి ఉండవలసిన లక్షణాలు:

- పరిచారకులు తన స్వప్రయోజనమును కోరక, అనేకులు రక్షింపబడవలెనని వారి ప్రయోజనమును కోరుచూ, అన్ని విషయములలో అందరినీ సంతోషపెట్టువాడై ఉండవలెను.(1కొరింథీ. 10 : 33)
- పరిచారకులు తమకు దేవుడు అనుగ్రహించిన కృపావరము చొప్పున పరిచర్య చేయువారై ఉండవలెను. (ఎఫెసీ.3:7)
- పరిచారకులు యధార్ధహృదయము గలవారై భయముతోను, వణకుతోను క్రీస్తునకు శరీర విషయమై యజమానునికి విధేయులై ఉండవలెను. (ఎఫెసీ.6:5)
- మనుష్యులను సంతోషపెట్టువారు చేయునట్లు కంటికి కనబడుటకే గాక, క్రీస్తు దాసులమని యెరిగి మన:పూర్వకముగా పనిని జరిగించాలి. (ఎఫెసీ.6:6)
- మనుష్యులకు చేసినట్టు కాక ప్రభువునకు చేసినట్టే ఇష్టపూర్వకముగా పని చేయువారై ఉండవలెను.(ఎఫెసీ.6:7)
- పరిచారకులు తాను చేసిన పనికి ప్రతిఫలము ప్రభువు వలన పొందుదునని గుర్తుంచుకొనవలెను.(ఎఫెసీ.6:8)
- పరిచారకులు వేరేవారి నిమిత్తము తన పనిని జరిగించువారై ఉండవలెను. (కొలస్సీ.1:26, 1 కొరింథీ.9:19)
- పరిచారకు శద్ధాంత:కకరణ గలవారై ( పరిశుద్ధులై ) ఉండవలెను. ( కొలస్సీ.3:22)
- మనుష్యుల నిమిత్తము గాక ప్రభువు నిమిత్తమని మన:స్పూర్తిగా సేవ చేయువారై ఉండవలెను. (కొలస్సీ.3:24, 1కొరింథీ.4:6)

- పరిచారకులు తన పనిలో నమ్మకస్థులై ఉండవలెను. (1తిమోతి.1:12)
- పరిచారకులు మాన్యులై ఉండాలి కాని , ద్విమనస్కులును, మధ్యపానాశక్తులును, దుర్లాభమును అపేక్షించువారై ఉండకూడదు. (1తిమోతి. 3:8)
- పరిచారకులు పవిత్రమైన మనస్సాక్షి గలవారై ఉండవలెను.('1తిమోతి.3:9)
- పరిచారకులు తప్పు చేసిన వారిని సాత్వీకముతో శిక్షించువాడై ఉండవలెను.
  పరిచారకులు జగడమాడనివారై ఉండవలెను.
  పరిచారకులు అందరి యెడల సాధువుగా ఉండవలెను.
  పరిచారకులు భోధింప సమర్ధులుగా ఉండవలెను.
  పరిచారకులు కీడును సహించువారుగా ఉండవలెను.( 2తిమోతి.2 :26)
- పరిచారకులు తనకు అప్పగించిన పనిని భాద్యతగా ఎంచుకోవాలి.(ఫిలిప్పీ.1:1, యూదా. 1:1, యాకోబు.1:1)
- పరిచారకులు తనకు అప్పగించబడిన పనిలో నిపుణత సాధించాలి.(సామె.22:26, 1తిమోతి.3:13)
- పరిచారకులు తనకు అప్పగించిన పనిని ఆసక్తితో చేయాలి.(1కొరింథీ.15:58)
- పరిచారకులు తనకు అప్పగించిన పనిని సంపూర్ణముగా చేయాలి.(2తిమోతి.4:5)
- పరిచారకులు తన పనిలో దిద్దుబాటుకు ఇష్టపడువారై ఉండాలి.(కీర్త. 49:17)
- పరిచారకులు తనకు అప్పగించిన పనిని ఆనందముతో చేయాలి. (కొలస్సీ.3:24)
- పరిచారకులు తన పనిలో వస్తున ఫలితాలను చూస్తూ ఆనందించువారై ఉండాలి.( 1కొరింథీ.15:58).

**<u>5) నాయకులు కలిగి ఉండవలసిన లక్షణాలు:</u>**

- నాయకులు తమను ఎన్నుకున్న వారిని మంచి మార్గములో నడిపించువారై ఉండాలి. (అ.కా.6 :3)
- నాయకులు తప్పుడు సిద్ధాంతాల నుండి వారు కాపాడబడుతూ, మిగిలిన వారిని కూడా కాపాడాలి. ( 1పేతురు. 5:2,3, అ.కా.20: 28, 1పేతురు. 2:5)
- నాయకులు తప్పనిసరిగా కోఆర్డినేటర్స్, కమ్యునికేటర్స్, అడ్మినిస్ట్రేటర్స్‌గా ఉండాలి. (1పేతురు.5:2,3, 1తిమోతి.3:4).
- నాయకులు తప్పనిసరిగా జ్ఞానము , నైపుణ్యత, మంచి ప్రవర్తన గలవారై ఉండాలి. (2తిమోతి. 2:7)
- నాయకులు తప్పనిసరిగా సేవా ధృక్పదం మరియు సేవ పట్ల దర్శనం గలవారై ఉండవలెను.( 1థెస్స.5:15,21)
- నాయకులు తప్పనిసరిగా పరిచారకులు / సేవకులై ఉండాలి. ( మత్త.20:26-28, 2 కొరింథీ.4:6, 1కొరింథీ.9:19, కొలస్సీ.3:24, యాకోబు.4:10, సంఖ్యా. 12:3)
- నాయకులు దేవుని వాక్యము చేత ఒప్పింపజేయబడిన వారై అవిశ్వాసులకు ప్రకటించేవారుగా , విశ్వాసులకు బోధించేవారుగా ఉండవలెను. ( తీతు. 1:9, 1తిమోతి. 3:3)
- నాయకత్వం అనేది ప్రభావితం చేసేది కాబట్టి నాయకులు సంఘాన్ని / సమాజాన్ని ప్రభావితం చేసేవారై ఉండవలెను.(అ.కా.17:6)
- నాయకులు గుంపు నాయకత్వమనేది క్రొత్త నిబంధనలో ఉన్నదని నమ్మాలి.(అ.కా.14:23, తీతు.1:5, ఫిలిప్పీ.1:1)
- నాయకులు తప్పని సరిగా తనలాంటి మరికొందరిని తయారు చేయగలగాలి. ( 2 తిమోతి.2:2)

# ప్రభువైన యేసుక్రీస్తు వారు చేసిన అద్భుతాలు

**I) యేసుక్రీస్తు ప్రభువు వారికి సృష్టి మీద ఉన్న అధికారం ( సృష్టికి సంభందించిన అద్భుతాలు ):**

| | |
|---|---|
| 1) కానాను విందులో నీళ్ళను ద్రాక్షారసముగా మార్చుట | : యోహాను.2:1-12 |
| 2) శిష్యులు విస్తారమైన చేపలు పట్టుట | : లూకా.5:1 -11 |
| 3) గాలిని, తుఫానును గద్దించి, నిమ్మళ పరచుట | : మత్త.8:23-27, మార్కు.4:35-41,లూకా.8:22-25 |
| 4) 5 రొట్టెలు, 2 చేపలు, 5000 మందికి ఆహారం | : మత్త.14:13-21, మార్కు. 6:30-44, లూకా.9:10-17, యోహాను.6:1-14 |
| 5) యేసుక్రీస్తు ప్రభువు వారు నీటిపై నడచుట | : మత్త.14:22-33, మార్కు.6:45-52, యోహా.6:16-21 |
| 6) 7 రొట్టెలు కొన్ని చేపలతో, 4000 మందికి ఆహారం | : మత్త.15:32-39, మార్కు.8:1-10 |
| 7) చేప నోట్లో నాణెం కనుగొనుట | : మత్త.17:24-27 |
| 8) అంజూరపు చెట్టు ఎండిపోవుట | : మత్త.21:18-22, మార్కు.11:12-14 |

**II) యేసుక్రీస్తు ప్రభువు వారు చేసిన స్వస్థతలు (దయ్యపు శక్తుల నుండి విడుదల ):**

| | |
|---|---|
| 1) అపవిత్రాత్మ పట్టిన మనుష్యుని స్వస్థత | : మార్కు.5:1-20, లూకా.8:26-39 |
| 2) గెరాసేనుల దేశములో దయ్యాము పట్టిన వక్తులకు స్వస్థత | : మత్త.8:28-34, లూకా.4:31-37 |
| 3) దయ్యాము పట్టిన మూగవాని స్వస్థత | : మత్త. 9:32-34 |
| 4) దయ్యాము పట్టిన కనాను స్త్రీ కుమార్తె స్వస్థత | : మత్త.15:21-28, మార్కు.7:24-30. |
| 5) దయ్యాము పట్టిన బాలుని స్వస్థత( శిష్యుల వల్ల కాలేదు) | : మత్త.17:14-23,మార్కు.9:14 -29, లూకా.9:37-43 |
| 6) దయ్యాము పట్టిన మూగవాడు, గ్రుడ్డివాని స్వస్థత | : మత్త.12:22, లూకా.11:14 |
| 7) 18 సం॥ నుండి బలహీనపరచు దయ్యం పట్టిన స్త్రీ స్వస్థత | : లూకా.13:10-17 |

**III) యేసుక్రీస్తు ప్రభువు వారు చేసిన స్వస్థతలు: ( అనేక రకాల రోగముల నుండి స్వస్థత):**

| | |
|---|---|
| 1) ఒక కుమారునికి కలిగిన రోగము నుండి స్వస్థత | : యోహా.4:46-55 |
| 2) కుష్ఠురోగిని స్వస్థపరచుట | : మత్త.8:1-4, మార్కు.1:40-45 |
| 3) 10 మంది కుష్ఠురోగుల స్వస్తత | : లూకా.17:11-19 |
| 4) పక్షవాయువు గల వ్యక్తికి స్వస్థత | : మత్త,9:1-8 |
| 5) ఊచచెయ్యి గల వానికి స్వస్థత | : మత్త.12:9-13, మార్కు.3:1-6 |
| 6) శతాధిపతి దాసుడు పక్షవాతం నుండి స్వస్థత | : మత్త.8:5-13, లూకా.7:1-10 |
| 7) గ్రుడ్డివారికి స్వస్థత (పుట్టు గ్రుడ్డివానికి కూడా) | : మత్త.9:27-31,మార్కు 8:22-26,10:46-52 లూకా,18:35-43,యోహా.9వ అధ్యా. |
| 8) 12 సం॥ ల నుండి రక్తస్రావం గల స్త్రీ స్వస్తత | : మత్త.9:18-22, మార్కు.5:25-34, లూకా.8:43-48 |
| 9) 38 సం॥ నుండి వ్యాధి గల మనుష్యుని స్వస్థత | : యోహా.5:1-9 |
| 10) చెవుడు, నత్తి గల మనుష్యుడు స్వస్థత | : మార్కు.7:34,35 |
| 11) జలోధర రోగము గల మనుష్యుడు స్వస్థత | : లూకా.14:1-6 |
| 12) సైనికుని చెవిని స్వస్థపరచుట | : మత్త.26:51, యోహా.18:10 |

**IV) యేసుక్రీస్తు ప్రభువు వారు చేసిన స్వస్థతలు: ( మరణించిన వారిని తిరిగిలేపుట):**

| | |
|---|---|
| 1) నాయినను ఊరిలో విధవరాలి కుమారుని తిరిగిలేపుట | : లూకా.7:11-17 |
| 2) యాయీరు కుమార్తెను తిరిగి లేపుట | : మత్త.9:18-26, మార్కు.5:35-43, లూకా.8:49 -56. |
| 3) లాజరును తిరిగిలేపుట | : యోహా. 11:1 - 44. |

# ప్రభునైన యేసుక్రీస్తు వారు చెప్పిన ఉపమానములు

**I) మత్తయి సువార్తలోని ఉపమానములు :**

1) బండ మీద, ఇసుక మీద కట్టబడిన ఇల్లు : 7:24-27
2) విత్తువాడు, విత్తనములు మరియు పొలము : 13:1-23
3) గోధుమలు మరియు గురుగులు : 13:24-30
4) పరలోకరాజ్యాన్ని గురించిన ఉపమానాలు : 13:44-50
5) తలాంతులు (నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమింపవలెను) : 18:23-35
6) మొదటివారు కడపటివారు, కడపటివారు మొదటివారు : 20:1-16
7) మనస్సులు మార్చుకున్న ఇద్దరు కుమారులు : 21:28-32
8) ద్రోహులైన కాపులు (ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి) : 21:33-46
9) పెండ్లి విందులో పెండ్లి వస్త్రము లేనివాడు : 22:1-14
10) బుద్ధి గల కన్యకలు, బుద్ధిలేని కన్యకలు : 25:1-13
11) పదిమందికి తలాంతలు ( భళా నమ్మకమైన/సోమరివైన) : 25:14-30

**II) మార్కు సువార్తలోని ఉపమానములు :**

1) బలవంతుని బంధించుట : 3:22-30
2) పుల్లని పిండి మరియు పరలోక రాజ్యం : 13:33 -35
3) ఇల్లు కట్టువారు నిషేదించిన రాయి మూలకు తలరాయి : 12:1-11

**III) లూకా సువార్తలోని ఉపమానములు :**

1) దేనారములు అచ్చియున్న ఋణస్థులను క్షమించుట : 7:41-44
2) ముగ్గురు శిష్యులు యేసుని వెంబడించుట : 9:56-62
3) మంచి సమరయుడు : 10:28-37
4) ఊడ్చబడిన ఇల్లు మరియు ఏడు అపవిత్రాత్మలు : 11:24-26
5) గర్వించిన ధనవంతుడు : 12:16-21
6) రాజు చేసిన గొప్పవిందు : 14:7-11
7) మూడేండ్ల నుండి ఫలించని అంజూరపు చెట్టు : 13:6-9
8) తప్పిపోయిన గొర్రెపిల్ల, స్త్రీ పోగొట్టుకున్న నాణెం
   తప్పిపోయిన కుమారుడు : 15:3-32
9) గృహనిర్వాహకుడు, ధనవంతుడు, లాజరు : 16 వ అధ్యాయం.
10) న్యాయాధిపతి విధవరాలుకి తీర్పు తీర్చుట : 18:1-8

# PRACTICAL (DAILY LIFE) TALKS
# ప్రయోగాత్మక (అనుదిన జీవిత) విశేషాలు

# ముందు మాట

Practical Talk అనగా ప్రయోగాత్మక అనుదిన జీవిత విశేషాలు. అనుదిన ప్రయోగాత్మక జీవితంలో ఎదురయ్యే సంగతులు ఎన్నెన్నో. వాటిలో అత్యవసరమైన కొన్నింటిని గూర్చి మనం తెలిసికొనవలసిందే. ఉదాహరణకు Planning అనే Practical Talk మనకు ఏ విధంగా ఉపయోగడుతుందంటే, Planning లేకుండా ఏ క్షణం ఏ మనిషి జీవించరు. అది ఎట్లా అంటే నిద్ర నుండి లేవాలి, ఇంటి పనులు త్వరగా ముగించుకొని, డ్యూటీకి సమయానికి వెళ్లాలి అనేదే ప్లానింగ్. ఈ రోజు బ్రేక్‌ఫాస్ట్ తయారు చేసినకొనుటకై అవసరమైన వాటినన్నింటిని ముందు రోజునే సిద్ధపరచుకొనాలి అనేది ప్లానింగ్. డ్యూటీ ముగించుకొని నిద్రకు వెళ్లే ముందు చేయాల్సిన పనులు చేయడం ప్లానింగ్. ఈ విధంగా ప్లానింగ్ అనే "Practical Talk" లో Proper Palnning ఏ విధంగా చేసికొనాలి, Timelay Planning / Advance Planning అంటే ఏమిటి; Planning చేసికొనుట వలన లాభాలు ఏమిటి, ప్లానింగ్ చేసికొనకపోతే నష్టాలు ఏమిటి అనేవి ప్లానింగ్ అనే Practical Talk లో కవర్ చేస్తాం. దీని వలన అనుదిన జీవితంలో ఏ వ్యక్తికైనా దాని అవసరత అర్థమౌతుంది. సమాజ జీవితంలో సమాజంలోని వివిధ వ్యక్తులతో కలిసి జీవిస్తాం కాబట్టి "సమాజం" అనే Practical Talk తీసికొన మన చుట్టూ ఉన్న వ్యక్తులు ఎన్ని రకాలుగా వుంటారు అనెడి విషయాలను వివరించవచ్చు. పరలోక విషయాలు మాత్రమే కాకుండా ఇహలోక విషయాలు, ఆహార విషయాలు, శుభ్రత విషయాలు, చదువు విషయాలు, ఉద్యోగ విషయాలు, శుభ్రత విషయాలు, డ్రెస్సింగ్‌ను గూర్చి, మనకుండే బలాలు, బలహీనత విషయాలు, ఇలా సంబంధాలు, బంధువులు, మనం అనుసరించవలినవి మేనరిజం, హాస్పిటలిటీ విషయాలు ఇంకా ఎన్నో అనుదినం మనం ఎదుర్కొనెడి విషయాలను Practical Talk లో కవర్ చేయవచ్చు. Practical Talks తీసుకొనేటప్పుడు, Serious గా కాకుండా, చాలా Relaxing గా వింటున్నవారిని కూడా involve చేస్తూ ఇవి ఎంత వాస్తవమో గదా అని అందరూ అనే లాగున ఈ Practical Talk ముగించాలి. Life is a practical. So Practical Talks are necessary for every person who is practicing life.

# I. Practical Talk on "Life Planning" (జీవిత ప్రణాళిక)

## (A) Introduction

మన లైఫ్ ప్లానింగ్ గూర్చి తెలిసికొనేటప్పటికి చాలా లైఫ్ అయిపోయి ఉంటుంది. అయినా పర్వాలేదు. మిగిలిన జీవితం గూర్చి ప్లాన్ చేయగలిగితే, అన్‌ప్లాన్డ్ లైఫ్ కంటే ముందును ప్లాన్డ్ లైఫ్ డెఫినెట్‌గా బాగుంటుంది.

## (B ) Body

Life Period ను ప్రధానంగా ఈ క్రింది 5 స్టేజ్‌లుగా విభజిస్తారు.

1) Childhood Stage : 1 to 15 years.

2) Youth Stage : 16 to 30 years.

3) Jr. Adult Stage : 31 to 45 years.

4) (Middle aged) Sr. Adult Stage : 46 to 60 years

5) Sr. Citizen Stage : > 60

**(1)** మొదటిది Childhood Stage ఈ స్టేజ్‌లో Home Life, School Life (Primary, High School). వుంటాయి. Speaking, Neat Hand Writing, Grammar, English Speaking, Conversation, Communication, Parents ను, పెద్దలను గౌరవించడం, సన్మానించడం, లోబడడం, వారి సలహాలు తీసుకొని వాటిని అనుసరించడం జరగాలి. అలా ఆటోమేటిక్‌గా జరిగిపోతాయి అనుకుంటే పొరపాటే. వాటి విషయం ప్లాన్ చేసి, ఆ స్టేజ్‌లో నున్నవారు వాటిని నేర్చుకునేటట్లు జేయడం ద్వారా ఒక మంచి లైఫ్ ఫౌండేషన్ ఏర్పడుతుంది.

**(2)** రెండవది Youth Stage : ఈ స్టేజ్‌లో College & University Studies అయిపోయి, Marriage & Job లో కూడా సెటిల్ అవడం జరిగిపోతుంది. అయితే ఏ గ్రూపులో, ఏ బ్రాంచిలో సెటిల్ అవ్వాలి, ఎటువంటి వ్యక్తిని వివాహం చేసుకొనాలి అనే విషయాలపై Advance & Perfect Planning లేకపోతే ఆటోమేటిక్‌గా లైఫ్ హ్యాపీగా సెటిల్ అయిపోతుంది అంటే జరుగకపోవచ్చు. అంతే కాకుండా ఊహించని సెటిల్‌మెంట్స్ జరుగవచ్చు. అందుకని ఈ Imporant Stage కు ప్లానింగ్ అవసరం. లేకపోతే ఒక గుంటలో లేక ఊబిలో ఇరుకులో బంధించబడిన ట్లుంటుంది జీవితం.

**(3)** మూడవది Jr. Adult Stage : ఈ స్టేజ్‌లో భార్య, పిల్లలు, బాధ్యతలు, పేరెంట్స్ యొక్క బాధ్యతలు, కొంతవరకు తోబుట్టువుల బాధ్యతలు, ఉద్యోగ బాధ్యతలు, Spiritual Ministry & Social Service బాధ్యతలు నిర్వర్తించవలసియుంటుంది. ఈ స్టేజ్ దాటి వెళ్ళిన వారి సలహాలు తీసుకొని ఈ స్టేజ్‌ని ప్రారంభిస్తున్నవారు ముందుకు వెళ్ళవలసి యుంటుంది. లేకపోతే మిగిలిన జీవితం గందరగోళం లేక అయోమయం అయిపోతుంది.

**(4)** నాల్గవది Sr. Adult Stage : ఈ స్టేజ్‌లో లైఫ్‌కు కూడా చక్కటి ప్లానింగ్ అవసరం. ఎందుకంటే ఈ స్టేజ్‌లో ఉన్నవారిని వందలమంది పరిశీలిస్తూ ఉంటారు. కొంత popular & noted persons గా తయారౌతారు.

కాబట్టి చాలా బ్యాలెన్స్‌డ్ లైఫ్ కొరకు ఎప్పటికప్పుడు ప్లాన్ చేసుకొనవలసియుంటుంది. లేకపోతే ఏదో ఒక రకంగా అన్యాయం జరిగిపోతూ ఉంటుంది. Head of the Family గా, జాబ్‌లో సీనియర్‌గా, క్రైస్తవ సంఘంలో ఎల్డర్‌గా, సమాజంలో గౌరవప్రదమైన సలహాదారునిగా ఉండుటకై ప్లాన్ చేసికొనవలసి యుంటుంది.

**(5)** ఐదవది మరియు చివరిది Sr. Citizen Stage : ఈ స్టేజ్‌లో ఏ ఒక్కరికైనా, Last Stage of Life. దీని కొరకు నిబ్బరమైన మనస్సుతో దేవుని యందలి నరీక్షణలో, వెనుకున్నవాటిని మంచి, ముందున్న వాటి కొరకు ఆశతో ఎదురు చూచుటకు ప్లాన్ చేసుకోవాలి. ఉన్న పరిస్థితులతో సంతృప్తి చెందుచూ, మంచి సలహాదారులుగా, ట్రైనర్స్‌గా, ఎంతో అనుభవంలో ఎన్నో విషయాలలో ఎంతో మందికి మార్గదర్శకులుగా ఉండాలి. కొంత బ్యాంక్ బ్యాలెన్స్ కలిగియుండాలి. సాధ్యమైనంతమట్టుకు Self Sufficient గా, సొంత గృహంలో, సొంత వారి మధ్య ప్రశాంతంగా ప్రభువులో గడుపుటకు ప్లాన్ చేసుకోవాలి.

## (C) Conclusion

Every life is in the hands of God, We have to commit entire life into his hands. Then only life will be successful. Otherwise it will be defeated. So, planning for life for God's sake is to very important an earth so as to live with Him for ever & ever in heaven. Therefore born again is actucal beginning of spiritual & joyfil life and continuation of the same is fruitful & hopeful.

## II. Practical Talk on "The 4 Circles & 12 Categories of people around us"

### (A) Introduction

సమాజంలోని 12 రకాల వ్యక్తులను 4 సర్కిల్స్‌గా విభజించుకొనవచ్చును. అయితే ఏ సర్కిల్‌లోకి రాకుండా ఉన్నవారు ఉంటే ఉండవచ్చు. ఒక్కొక్క సర్కిల్‌లో 3 రకాల వ్యక్తులుంటారు. వారిలో మన కదలికలను గూర్చి నిరంతరం ఆలోచిస్తూ ఉండాలి.

### (B) Body

**(I). The Nearest Cicle :** ఈ నియరెస్ట్ సర్కిల్‌లో ఈ క్రింది 3 రకాల వ్యక్తులుంటారు.

1) ఫ్యామిలీ మెంబర్స్ (కుటుంబ సభ్యులు) : ఫ్యామిలీ మెంబర్స్ అనగానే మొదటగా తల్లిదండ్రులు, రెండవదిగా తోబుట్టువులు, అన్నదమ్ములు లేక అక్కచెల్లెండ్రు. ఇది ఎన్నటికి విడిపోని జీవిత కాల బంధం. "నాకు ఎవరూ లేరు" అనెడి మాట కొంతమంది ఉపయోగిస్తూ ఉంటారు. అది పచ్చి అబద్ధం. ఎందుకంటే తల్లితండ్రి లేకుండా ఎవరూ ఉండరు కదా. అట్లాగే తోబుట్టువులు కూడా సర్వసాధారణంగా ఉంటారు కదా. అయితే సంబంధాలు తెగిపోయి ఉంటాయి. దానికి వేరే కారణం కావచ్చు. వారి మానసిక పరిస్థితిని బట్టి గాని, ప్రవర్తనను బట్టి గాని ఇంతటి పటిష్టమైన సంబంధాన్ని మెయింటెయిన్ చేయలేని దుస్థితి. అయితే ఈ బంధాన్ని చక్కగా మెయింటెన్ చేస్తే, దానిలో ఉన్న ఆనందం, దాని వలన కలిగే ఆదరణ చాలా సంతృప్తికరంగా మరియు ఎంతో గౌరవప్రదంగా ఉంటుంది.

2) రిలేటివ్స్ (బంధువులు) : రిలేటివ్స్ అనడంతోనే మనకు వెంటనే గుర్తుకు రావల్సింది మొదటిగా తండ్రి యొక్క తల్లిదండ్రులు మరియు తండ్రి యొక్క తోబుట్టువులు, రెండవదిగా తల్లి యొక్క తల్లిదండ్రులు మరియు తల్లి యొక్క తోబుట్టువులు. వీరంతా దగ్గరి బంధువులన్నమాట (క్లోజ్డ్ రిలేటివ్స్). వీరినే రక్త సంబంధీకులు అని కూడా అంటారు. అయితే వీరికి మించియున్న వారంతా డిస్టెన్స్ రిలేటివ్స్ అవుతారు. రిలేషన్‌షిప్‌ను గూర్చి ఒకరిని గూర్చి మరొకరు చెప్పుకొని సంతోషపడుతూ ఉంటారు. ఈ రిలేషన్‌షిప్ కూడా "నో" అని చెప్పలేని బంధం.

3) నేటివ్స్ (సొంత గ్రామస్థులు లేక పట్టణస్థులు) : ప్రతి ఒక్కరికి నేటివ్ ప్లేస్ ఫీలింగ్ తప్పనిసరిగా ఉంటుంది. చిన్ననాటి స్నేహితులు, ఇరుగుపొరుగు వారు, బంధువులు, సొంత ఇంటి పేరు వారు, అదే వీధికి చెందినవారు, ఎప్పుడు కలిసినా, ఎక్కడ కలిసినా, ఎన్నిసార్లు కలిసినా మర్చిపోలేని ఆప్యాయత అనురాగాన్ని వ్యక్తపరుస్తూ ఉంటారు. వీరితో మెయింటెయిన్ చేయవల్సిన అనుబంధాన్ని గూర్చి, దాని అవసరతను గూర్చి అందరం ఆలోచించాలి. నేటివ్ ఫీలింగ్‌తో ఏ కృషి చేసినా దానివలన లభించే గౌరవం, అభిమానం, ఆనంద బాష్పాలను పుట్టిస్తాయి.

**(B) The Dearest Circle :**

ఈ డియరెస్ట్ సర్కిల్‌లో ఈ క్రింది రకాల వ్యక్తులుంటారు.

**1)** ఫ్రెండ్స్ (స్నేహితులు) : ఫ్రెండ్స్ అంటే ఫస్ట్ సర్కిల్‌లోని వారు మాత్రమే కాకుండా ఇతరులు కూడా ఉంటారు. కొంతమందికి ఎక్కువ స్నేహితులుంటారు. మరి కొంతమందికి తక్కువ స్నేహితులుంటారు. అంతే గాని, అసలు స్నేహితులు అనేవారు లేకుండా ఎవ్వరూ ఉండరు. సర్వసాధారణంగా ఇది కూడా మనం ఏర్పాటు చేసికొనెడి బంధం. ఆటోమేటిక్‌గా వచ్చేది కాదు. దీనిని అవాయిడ్ చేయవచ్చు లేక మెయింటెయిన్ చేయవచ్చు. అయితే లైక్ మైండెడ్ పీపుల్‌తో మన క్షేమాన్ని కోరే వారితో ఈ ఫ్రెండ్‌షిప్ మెయింటెయిన్ చేయడం వలన మన సర్కిల్‌ను పెంచుకోవడం మాత్రమే కాకుండా మన సేవను కూడా వారి యెడల విస్తరింపచేయవచ్చును.

**2)** క్లాస్‌మేట్స్ (తోటి విద్యార్థులు) : ఇది మరొక్క విడదీయలేని బంధం. జీవితాంతం మర్చిపోలేని బంధం. కొన్ని పరిస్థితుల్లో క్లాస్‌మేట్స్‌ను గుర్తు చేసుకొని సరదాగా నవ్వుకుంటూ ఉంటాం. అందుచేతనో అందరి కోరిక మేరకు "పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు" ఏర్పాటు చేసికొంటూ ఉంటారు. అందరూ పాల్గొనలేకపోయినప్పటికీ, సమ్మేళనాలలో కలిసికొన్న వారు మాత్రం పూర్వ జ్ఞాపకాలతో మునిగిపోయి సంతోషంతో ప్రస్తుత పరిస్థితులను కూడా మర్చిపోతూ ఉంటారు. అన్ని క్లాసులకు చెందిన అందరితో ఈ బంధం కొనసాగకపోయిన్పటికీ క్లాస్‌మేట్స్ మధ్య ఉండే బంధం కూడా చాలా గొప్పంది. కాబట్టి దీనిని కూడా మెయిన్‌టెయిన్ చేయడానికి ప్రయత్నం చేద్దాం. దీని వలన Free exchange of views & developments జరుగుతాయి.

**3)** కొలీగ్స్ (తోటి ఉద్యోగులు) : ప్రతి ఒక్కరు తమ జీవనోపాధి కొరకు ఏదో పనిని చేస్తూ ఉంటారు. ఆ విధంగా ఒక వృత్తిలో నున్నవారు ఆ వృత్తికి సంబంధించిన అసోసియేషన్స్ ఏర్పాటు చేసికొని, నైపుణ్యత గల వారిని సన్మానిస్తూ, నాయకులను ఏర్పాటు చేసికొని తమ యూనియన్‌లో ఉన్నవారికి ఎంతో ఆదరణగా ఉంటారు. యాజమాన్య దోపిడికి, అధికారుల అహంకారానికి గురి కాకుండా కాపాడుకుంటూ ఉంటారు. కొలీగ్స్ కుటుంబాలుగా కొన్ని కార్యక్రమాల్లో కలిసికొని, పరస్పర సహకారాన్ని అందించుకుంటూ ఉంటారు. మానవ సంబంధాలు మంచి తనంతో పెరిగిపోతూ ఉంటాయి. దీనిని మెయింటెయిన్ చేయడం వలన కూడా మన సేవా సహకారాలు మన కొలీగ్స్‌తో జీవితాంతం అందించవచ్చున్ను.

**(III) The Closest Circle :**

ఈ క్లోజెస్ట్ సర్కిల్‌లో ఈ క్రింది 3 రకాల వ్యక్తుల ఉంటారు.

**1)** Christian Spiritual Fellowship Members (క్రైస్తవ ఆత్మీయ సహవాస సభ్యులు) : ఈ స్పిరిట్యువల్ ఫెలోషిప్‌లో ఆత్మీయులు మాత్రమే ఉంటారు. మారు మనస్సు పొందిన వారంతా ఫలించువారుగా ఉండాలనెడిది దేవుని సంకల్పం. స్వాభావిక తలాంతులు (నేచురల్ టాలెంట్స్) తో పాటు లేక ఆత్మీయ వరాలు (స్పిరిట్యుయల్ గిఫ్ట్స్) ను కలిగియుంటారు. వీరు అవిశ్వాసుల కొరకు ఇవాంజలిస్టిక్ మినిస్ట్రీస్, విశ్వాసుల కొరకు రివైవల్ మినిస్ట్రీస్ చేస్తూ ఉంటారు. వారి సహవాసాలనే ECFs అంటారు. వీరిదే Closest Spiritual Fellowship Circle.

2) క్రిస్టియన్ రిలిజియస్ చర్చ్ మెంబర్స్ : (క్రైస్తవ మత సంఘం సభ్యులు) : క్రైస్తవులందరూ వారి వారి క్రైస్తవ సంఘాల్లో సభ్యులుగా ఉంటారు. చర్చి యొక్క routine activities లో regular గా వుంటారు. ముఖ్యంగా ప్రతీ ఆదివారం, ఆరాధనలో తప్పనిసరిగా పాల్గొంటారు కాబట్టి వీరిది కూడా Closest regligious Christian circle.

3) Social Community People (సామాజిక కమ్యూనిటీ ప్రజలు) : మన దేశంలోని ప్రజలందరూ ఇంచుమించుగా ఏదో ఒక కమ్యూనిటీకి చెందియున్నారు. కాబట్టి కమ్యూనిటీ ఫీలింగ్‌తో వారు వారి కమ్యూనిటీ పీపుల్‌తో క్లోజెస్ట్ సర్కిల్‌గా ఏర్పడుచున్నారు. కాబట్టి అది వారికి కమ్యూనిటీ సర్కిల్.

### (IV) The Distant Circle

ఈ డిస్టన్స్ సర్కిల్‌లో ఈ క్రింది 3 రకాల వ్యక్తుల ఉంటారు.

1) అబద్ధ భోధకులు (ఫాల్స్ టీచర్స్) : అన్ని మతాల్లోనూ ఈ అబద్ధ బోధకులున్నారు. బైబిల్‌లోని సత్యాలను వక్రీకరించి చెప్పుచూ, అబద్ధ క్రైస్తవ బోధకులుగా కూడా ఉన్నారు. ఈ రకమైన వ్యక్తులతో మనకు ఏర్పడేది డిస్టన్స్ సర్కిల్ మాత్రమే ఎందుచేతనంటే వారితో స్పిరిట్యువల్ క్రిస్టియన్స్ ఎప్పుడు Gap or Distance maintain చేస్తూ ఉంటారు.

2) మతోన్మాదులు (యాంటీ రిలిజియస్) :

ఈ మతోన్మాదం క్రైస్తవ మతంలో లేదు కాని ఇతర మతాలలో ఈ ఉన్మాదం చోటు చేసుకున్నది. వారి మత పిచ్చితో మతోన్మాదులుగా మారిపోయి ఇతర మతాలన సహించుకోలేని స్థితిలో ఉంటూ వారి సొంత మనుష్యులను మాత్రం కాపాడుకొంటూ, ఇతర మతాలకు చెందిన ప్రజలకు హింస, హాని తలపెట్టుచున్నారు. కాబట్టి ఇటువంటి వారితో మనకు ఎప్పుడూ డిస్టన్స్ మెయింటెయిన్ అవుతూనే ఉంటుంది.

3) ఉగ్రవాదులు (యాంటీ కమ్యునల్) :

ఈ ఉగ్రవాదులు ఇంచుమించు అన్ని కులాల్లో కుల పిచ్చితో నిరంతరం ఊగిసలాడుచూ, పెట్రేగిపోతుంటారు. వీరు ఇతర కులాలను, ఆ కులస్తులు అనుసరిస్తున్న మతములను ఇష్టపడిక ఎప్పుడు వివాదములతో, అల్లర్లు, గొడవలతో హింసకులుగా, హానికరులుగా జీవిస్తూ యుంటారు. గనుక వీరితో మనకు ఎప్పటికి డిస్టన్స్ మెయింటెయిన్ అవుతుంది

## (C) Conclusion

సమాజంలోని మనుష్యులు విభిన్న తరగుతులుగా ఉన్నారు. కాబట్టి కలిసి జీవించుటకు అనుకూలమైన సర్కిల్స్‌ను సెలక్ట్ చేసికొనవలసియుంటుంది. ఎందుకైనా మంచిదని డిఫరెంట్ సర్కిల్స్‌ను పరిశీలించాం. ఆత్మీయ జీవితం, సంఘం జీవితం, సామాజిక జీవితానికి రక్షణతో పాటు సంరక్షణ, క్షేమం అత్యవసరం మరియు తెలివితో పాటు జ్ఞానం అవసరం. అంతే కాకుండా చురుకుతనంతో పాటు మెళకువ కూడా అత్యవసరం. మనం ఎవర్ని మోసం చేయకపోయినా మనం మోసపోకూడదు కదా. కాబట్టి హ్యూమన్ సర్కిల్స్‌ను గూర్చిన ఈ స్టడీ మరియు రీసెర్చ్ కొనసాగాల్సిందే.

# III. Practical Talk on "Words, Deeds, Behaviour & Thoughts"

## (A) Introduction

మన మాటను బట్టి, క్రియలను బట్టి, ప్రవర్తన బట్టియే మనం మంచివారమని లేక చెడ్డవారమని పిలువబడుతాం. మంచి జీవి అంటే మంచి మాటలు, మంచి క్రియలు మరియు ప్రవర్తన కలిగియున్న జీవితం అన్నమాట.

## (B) Body

**1)** మాటలు (వర్డ్స్)

మనకున్న నాలుక మంచి మాటలు మరియు చెడ్డ మాటలను కూడా పలుకుతుంది. మన నాలుక మనకు మంచి పేరు లేక చెడ్డ పేరు కూడా తీసుకొని వస్తుంది. నిజానికి దెబ్బలు కంటే మాటలు దీర్ఘ కాలిక బాధను కల్గిస్తాయి అని పెద్దలు అంటుంటారు. అందుకని నోటిని అదుపులో పెట్టుకొని ఒకటికి రెండు సార్లు ఆలోచించి మాట్లాడవలసి యుంటుంది.  త్వరపడి మాట్లాడకూడదు. ఎదుటివానికి మేలు కలిగించే మాటలు మాత్రమే మాట్లాడాలి తప్ప బాధ కలిగించే మాటలు ఎన్నడు మాట్లాడకూడదు. కపట మాటలు, కుయుక్తి మాటలు, అసూయ మాటలు, కోపంతో కూడిన మాటలు అనవసరం. నవ్వుతూ, ఆలోచించి, స్పష్టంగా, సూటిగా పలికే మాటలు వినేవానికి మేలు చేస్తాయి. జోక్స్ ద్వారా ఎదుటి వ్యక్తిని నవ్వించవచ్చు. కానీ ఎదుటి వ్యక్తి ఫీలింగ్స్ హర్ట్ కాకుండా చూసుకోవాలి. మాటలు మనుష్యులను శాశ్వతంగా దూరం చేయగలవు లేక దగ్గర చేస్తాయి. మన మాటల్లో సూచనలు, సలహాలు ఉండాలి. వినేవారికి వినసొంపుగా ఆదరణ కలిగించేవిగా, ఉత్సాహపరిచేవిగా, పురిగొల్పేవిగా ఉండాలి. మన సంభాషణ ఉప్పు వేసినట్లు ఉన్నప్పుడే మన మాటల వైపు విన్నవారు మన వైపు ఆకర్షింపబడతారు. సమయానుకూలమైన మాటలు, షార్ట్ ఫార్మ్‌లో మాట్లాడే మాటలు, పరిస్థితులకు అనుకూలమైన మాటలు అత్యవసరం. అక్కర్లేని అధిక స్వరంతో నోటిలో నోరు పెట్టి మాట్లాడకూడదు. సిద్ధపడిన మాటలు మాత్రమే మాట్లాడాలి. అప్పటికప్పుడు గుర్తుకొచ్చిన అధిక మాటలు అవిస్తారంగా మాట్లాడకూడదు. తెలియని, రుజువు కాని మాటలు మాట్లాడకూడదు మరియు ఆ స్పాట్‌లో లేని ఇతరుల గురించి చెడు విషయాలు అసలు మాట్లాడకూడదు. మన మామూలు మాటలు రెగ్యులర్‌గా వినేవారు ప్రభువు మాటలు కూడా మన ద్వారానే వినడానికి ఇష్టపడతారు. కాబట్టి మాటలు మంచి కొరకే గాని కీడును కొని తెచ్చుకొనే లాగున ఉపయోగించకూడదు.

**2)** క్రియలు :

క్రియలలో కూడా మంచి క్రియలు మరియు చెడ్డ క్రియలు ఉంటాయి కదా. ఓపికతో మన మాటలు కనుగుణంగా మన క్రియలు కూడా ఉండేటట్లు చూచుకోవాలి. లేకపోతే ఆబద్ధికులంగా, మోసగాళ్ళంగా ఎంచబడతాం. మనం ఎల్లప్పుడు సత్‌క్రియలు చేయుట యందు మాత్రమే ఆసక్తి కల్గి యుండాలి తప్ప దుష్‌క్రియల యందు ఏ మాత్రం కాదు.

**3)** ప్రవర్తన :

ప్రవర్తనలో కూడా మంచి ప్రవర్తన దుష్ ప్రవర్తన లేక చెడు ప్రవర్తన ఉన్నాయి కదా, అందుచేత మంచి ప్రవర్తన కొరకే పాటుపడాలి. ఒంటరిగా నున్నప్పుడు గాని, పదిమందిలో నున్నప్పుడు గాని మన ప్రవర్తన ఒకే రీతిగా ఉండాలి. అన్ని సమయాలలో, అన్ని స్థలాల్లోని మన ప్రవర్తనను దేవుడు చూస్తున్నాడు. కాబట్టి మన ప్రవర్తన

నియమావళి, మనుష్యులను దేవునిని సంతోషపెట్టునదిగా ఉండాలి. మన ప్రవర్తన బట్టియే మనకు ప్రతిఫలాలుంటాయి మరియు పేరుప్రతిష్టలు వస్తాయి.

**4)** ఆలోచనలు :

నిజానికి మన హృదయం నిండియున్నదానిని బట్టియే మన మాటలు, క్రియలు మరియు ప్రవర్తన ఉంటాయి. మనిషి యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడూ చెడ్డగా ఉంటుందని, హృదయం మోసకరమైనదని, ఘోరమైన వ్యాధి గలదని దేవుని వాక్యాలులో స్పష్టంగా చెప్పుచున్నాయి. కాబట్టి మన మనస్సులలో దేవునికి పూర్తి స్థానం ఇవ్వాలి. అప్పుడు ఒంటరిగా నున్నప్పుడు గాని, ఇతరులను చూస్తున్నప్పుడు గాని చెడ్డ తలపంపులతో సతమతం కాము.

## (C) Conclusion

ఏ జీవితానికైనా ఈ నాలుగు విషయాలు నాలుగు స్తంభాలుగా ఉంటాయి. కాబట్టి మంచి ఆలోచనల కొరకు మంచి మాటలు, క్రియలు, ప్రవర్తన కొరకు నిరంతరం సాధకం చేయుదము. దేవుని కృప మనకు తోడైయుండును గాక.

# IV. Practical Talk on "Time Maintenance"

## (A) Introduction

దేవుడు తన వాక్యాల ద్వారా "సమయాన్ని సద్వినియోగం చేసికొనుము" అని అందరిని హెచ్చరిస్తూ ఉన్నాడు. ఎందుచేతనంటే Time is Life Period. సమయం గడచి లోతుంది అంటే లైఫ్ గడిచిపోతుంది అని అర్థం. కాబట్టి దేవుని హెచ్చరికల్లో ఇది చాలా ముఖ్యమైనది.

## (B) Body

సమయాన్ని సద్వినియోగం చేసుకొనవచ్చును లేక దుర్వినియోగం చేసుకొనవచ్చును. కాబట్టి సమయాన్ని ప్రతి దినంలోని 24 గంటలు ఆటోమేటిక్‌గా గడచిపోతున్నాయి గదా అని తేలిగ్గా భావించకుండా, గడచిపోతున్న సమయాన్ని, గతించి లోతున్న జీవితకాలంగా సీరియస్ భావిస్తే సమయం యొక్క విలువ అర్థమైన దానిని అనుకొన్న పనులను సంపూర్తి చేసుకొనుటకు నూతన ప్రణాళికలను తయారుచేసి కొనుటకు సద్వినియోగం చేసికొంటాం. అట్లా కాకపోతే దుర్వినియోగం అవుతుంది లేక నిరుపయోగం అవుతుంది. ఆ విధంగా లేట్ రీలైజేషన్ వలన చాలా మంది మంచి బాల్య దశలను, యౌవన దశలను దుర్వినియోగం చేసికొన్నారు. వృద్ధాప్య దశలో గడచిన దశలను నిరుపయోగపరచినందులకు మరి కొంత మంది చాలా చింతిస్తున్నారు. కాబట్టి అడ్వాన్స్ ప్లానింగ్ & టైమ్‌లీ ఇంప్లిమెంటేషన్ అనేడిదే సమయాన్ని సద్వినియోగం చేసికొనడం. అంటే ఇది ప్రతి దినం జరగాల్సిందే. ఉదాహరణకు ఒక దినానికి ఉండెడి 24 గంటలను దేని కొరకు, ఎంత సమయాన్ని కేటాయించాలి అని ప్లాన్ చేసుకొని, ఆ ప్రకారమే ఆ దినాన్ని గడపాలి లేక సద్వినియోగం చేసికొనాలి. ముఖ్యంగా నిద్రపోవాల్సిన సమయాన్ని ఫిక్స్ చేసి, మిగిలిన సమయాన్ని దేని కొరకు ఎంత అనేది ప్లాన్ చేసికొని, ఆ ప్రకారమే ఆ పనులను జరిగించుకొనాలి. ఇది ఒక అలవాటుగా మారిపోవాలి. వేసిన ప్లాన్ ఆటోమేటిక్‌గా జరిగిపోదు. దానిని నెరవేర్చుటలో అలర్ట్‌గా ఉంటూ కృషి చేయాలి మరియు గట్టి తీర్మానంతో సమర్పించుకోవాలి. ఉదాహరణకు నిద్ర సమయం పూర్తి అయ్యేసరికి లేచిపోవాలి మరియు కార్యక్రమాలను సమయానికి ప్రారంభించాలి. సమయానికి ప్రారంభించుట, సమయానికి ముగించుట అనెడివి సమయాన్ని సద్వినియోగం చేసికొనుటలోని ప్రధాన విషయాలు.

సమయానికి భోజనం చేయుట, నీళ్ళు త్రాగుట చేరవలసిన స్థలాలకు లేక కార్యక్రమాలకు సమయానికి బయలుదేరుట, చెప్పిన సమయానికి చేరుట అనెడివి మన నమ్మకత్వానికి, ప్రాంప్ట్‌నెస్‌కు నిదర్శనాలు. కాల విలువలను, సమయములను దేవుడు తన స్వాధీనంలో పెట్టుకొని, ఆయా కాలాల్లో, సమయాల్లో ఆయన చేయదలచిన వాటిని చేసేస్తున్నాడు. ఎందుచేతనంటే ఆయన నమ్మకమైన వాడు, సమస్తాన్ని సకాలంలో సాధ్యం చేయువాడు. ఆయన బిడ్డలుగా మనం కూడా మాట యిచ్చి నెరవేర్చువారముగా ఉండాలి. సమయాన్ని పాటించే విషయంలో నిర్లక్ష్య వైఖరిని కనుపరచిన యెడల, మన సమయంతో పాటు మన కొరకు కనిపెట్టుకొని యున్న వారి సమయాన్ని కూడా దుర్వినియోగం చేసిన వారమగుదుము. సమయాన్ని వేస్ట్ చేయడాన్ని కొందరు చాలా తీవ్రంగా పరిగణించి, వేస్ట్ చేసేవారిని వేస్ట్ కాండిడేట్స్ అని పిలుస్తారు.

సమయాన్ని వేస్ట్ చేసేవారు, కొన్ని మిస్ అవుతారు. ఎంతో లాస్ అవుతారు, సాక్ష్యాన్ని పోగొట్టుకుంటారు, ఇన్‌డిస్‌ప్లిన్ క్యాండిడేట్స్‌గా పరిగణించబడతారు. Well displined people తో సహవాసాన్ని కోల్పోతారు. సమయాన్ని సద్వినియోగం చేసికుంటూ సకాలంలో పని ప్రారంభించి, ముగించువారు మంచి ఫలితాలను, పేరు ప్రతిష్ఠలను సంపాదించుకొని ఇతరులకు మోడల్ పర్సన్స్‌గా తయారగుదురు.

## (C) Conclusion

గతించిపోయిన సమయం ఎన్నటికీ తిరిగిరాదు. దానిని సద్వినియోగం చేసికొనలేదు అంటే దుర్వినియోగం చేసినట్లే. ఇప్పటి సమయం విషయంలో కూడా అదే. కాబట్టి బహు జాగ్రత్తతో సమయాన్ని దేవుడిచ్చిన జీవిత కాలంగా భావించి, ధన్యకరంగా సద్వినియోగం చేసికొనెదము. ఈ విషయంలో దేవుడు మనకు సహాయం చేయును గాక.

# V. Practical Talk on "Money Maintenance"

## (A) Introduction

మనీ అనేది ప్రపంచంలోని ప్రతీ మనిషికి నిత్యావసరం. సాధారణంగా మనీతోనే అన్ని పనులు కాకపోయినా అనేక పనులు జరిగిపోతుంటాయి. ఎన్నటికి కరిగిపోని స్థిరాస్థులు కలిగినవారు తప్ప మిగిలిన వారందరూ మనీ కొరకు రెగ్యులర్‌గా కష్టపడుతూనే ఉంటారు. సంపాదించలేని వారు అడుక్కోవడానికి వెనుకాడరు. అంటే మనీ యొక్క అవసరత అటువంటిది అన్నమాట.

## (B) Body

మొదటిగా మనీ సంపాదన. బ్రతుకుదెరువు కొరకు మనీ సంపాదన అత్యవసరం. మనిషి ఈ/జవన యాత్రలో అన్ని విషయాలను మనీ అసవరం లేకున్నప్పటికి ఎక్కువ విషయాల్లో మనీ అవసరత ఉంటుంది. కావున దానిని అందరం ఏదో రీతిగా సంపాదించవలసిందే. దేవుడిచ్చిన శక్తి, సామర్ధ్యం, తెలివి, జ్ఞానమును ఉపయోగించి శరీరానికి, మేధస్సుకు పని చెప్పి సంపాదించాలి. అది ఉద్యోగం కావచ్చు, వ్యాపారం కావచ్చు, వ్యవసాయం కావచ్చు, కోళ్ళ పెంపకం కావచ్చు, చేపల పెంపకం, మొక్కల పెంపకం మొదలగు ప్రొడక్షన్ కెరీర్ కావచ్చు లేక ఆ టెక్నాలజీకి సంబంధించిన ట్రైనింగ్స్ కావచ్చు లేక ప్రొడ్యుస్ అయిన తరువాత వినియోగదారులకు అందించే వ్యాపారం కావచ్చు. Every good work is Gods Work గా బావించాలి. అయితే అక్మాత్తుగా అభివృద్దిని ఎన్నడూ కోరవద్దు. క్రమక్రమాభివృద్ధి కొరకే కనిపెట్టుచూ నిరంతరం కృషి చేయాలి. ఏ మంచి పని చేయుటకైనను సిగ్గుపడకూడదు. లేక గర్వించకూడదు. ఎవరికున్న అవకాశాలను బట్టి వారు ఎక్కువగా గాని, తక్కువగా గాని సంపాదిస్తూ ఉంటారు. అందరి సంపాదనలు ఒకే రీతిగా ఉండవు మరియు అందరి అవసరతలు కూడా భిన్నంగానే ఉంటాయి. మనకవసరమైన ఆహారం, దుస్తులు మరియు నివాస గృహం కొరకు నిత్యము మనం కష్టపడాల్సిందే. Dependent Life కంటే Lot of freedom ఉంటుంది. అందుకనీ ఎవరి అసవరతల కొరకు వారు సంపాదించడం నేర్చుకొని, అలవర్చుకోవాలి.

రెండవదిగా, సంపదాంచిన దానిలో కొంత అకస్మాత్తు అవసరతలకు, వృద్ధాప్య అవసరతల కొరకు, పిల్లల చదువుల కొరకు, మెడికల్ ఖర్చుల కొరకు, భవిష్యత్తు అవసరతల కొరకు, స్థిరాస్థుల రూపంలో గాని, చరాస్తుల ఉ రూపంలో గాని, నిల్వ యుంచవలయును. అంటే ఎప్పటికప్పుడు సంపాదించినదంతా ఖర్చు చేసి మిగతా బ్యాలెన్స్‌లో ఉండకూడదు. కొన్నిసార్లు అప్పులు చేసి మైనస్ బ్యాలన్స్‌లోకి వెళ్లిపోతుంటాం. కొన్ని సార్లు తప్పనిసరి పరిస్థితుల్లో ఆ పరిస్థితుల్లోనికి వెళ్ళిపోయినప్పటికీ మరలా కొంత మెరుగైన మానసిక, శారీరక పరిస్థితులకు కారణమౌతాయి. అందుకని మనీ మేనేజ్‌మెంట్ అనేది ఒక చక్కటి ఆర్ట్‌గా భావించాలి. అత్యవసారాన్ని బట్టి ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీలో మాత్రమే డబ్బును వినియోగించడం అలవర్చుకొనాలి, పరువు కోసం, ప్రతిష్ట కోసం ఎంతో కాలంగా సంపాదించిన డబ్బును ఒక్కసారిగా ఖర్చు పెట్టకూడదు. స్వంత ఫ్యామిలీ అవసరతల కొరకు ఉన్న డబ్బును ఇతరుల అవసరతల కొరకు అడ్వాన్సు రూపంలో గాని, అప్పు రూపంలో గాని ఇస్తే, అది మనకు అవసరమైన సమయానికి తిరిగి రాకపోవచ్చు. అట్లాగే ఇతరుల అవసరతల కొరకు మధ్యవర్తులంగా వ్యవరిస్తే కూడా ఆ భారం మత్తం మన మీద

పడే అవకాశం ఉన్నది. ఈ విషయాల్లో ఆలోచించి, సొంత కుటుంబుకులతో సంప్రదించి మాత్రమే ముందుకు వెళ్ళాల్సియుంటుంది. మరొక్క విషయమేమిటంటే మనం డబ్బును ఇన్వెస్ట్ చేయాలనుకుంటున్నప్పుడు కూడా బ్యాంక్స్ లేక కంపెనీల గూర్చి పూర్తిగా ఎంక్వయిరీ చేసికొనిన తర్వాతనే ముందుకు స్టెప్ వెయ్యాలి. లేకపోతే తేలిగ్గా మోసపోతాం.

## (C) Conclusion

పరలోకంలో డబ్బుల అవసరం ఉండదు. కానీ ఈ లోకంలో దాని అవసరతను గుర్తించాలి. మన అవసరతలకు వేరే వాళ్ళు ఆదుకుంటున్నారంటే వాళ్ళు మనీ మేనేజ్‌మెంట్‌లో ముందున్నారన్నమాట. విశ్వాసులమైన మనం ఆ స్థితిలో నుండుటకు ప్లాన్ చేసికొందాం. అత్యాశలతో, అధిక నిల్వలను గూర్చిన ఆరాట మనస్సుతో కాకుండా నిబ్బర మనస్సుతో ఉండగల్గుటకు అవసరమైన ఆర్థిక పరిస్థితులు కల్గియుండుటకు ఆశపడుదము. దీనికి మనం నమ్మిన దేవుడు మనకు సమయానుకూల సహాయం చేయును గాక.

# VI. Practical Talk on "Cleanliness, Neatness & Dress Code"

**(శుభ్రత, పరిశుభ్రత, వస్త్రధారణ)**

## (A) Introduction

గాడ్‌లీనెస్‌కు తర్వాత క్లీన్‌లీనెస్ అని పెద్దలు అంటుంటారు. నిజమే గాడ్‌లీనెస్ అంటే దైవభక్తి. దేవునియందలి భక్తిగల వారి హృదయాలలో దేవుని ఆత్మ అనగా పరిశుద్ధాత్మ ఉంటాడు కాబట్టి అటువంటి వారు పరిశుద్ధ జీవితాలను జీవించగలుగుతారు. అంటే పరిశుద్ధులుగా ఉంటారు. పరిశుద్ధత అనేది హృదయానికి సంబంధించింది అయితే శుభ్రత, పరిశుభ్రత అనే బాహ్య స్థలాలకు, వస్తువులకు సంబంధించిన మాటలుగా ఉపయోగిస్తూ ఉంటాము. వస్త్రధారణ కూడా అందరూ నిరంతరం పట్టించుకొనే విషయం.

## (B) Body

(1) Cleaniliness (శుభ్రత) : శుభ్రత అనేది అందరూ ఇష్టపడేదే కానీ ఇది ఆటోమేటిక్‌గా మెయింటెన్ అవ్వదు. దానిని మనం మెయింటెనయిన్ చేయవల్సి ఉంది. మన చుట్టూ ఉన్న స్థలాలను, మనం నివసిస్తున్న ఇంటిని శుభ్రంగా ఉంచుకొనుటకు నిరంతరం కృషి చేస్తూ ఉండాలి. ఇది మనకు మన ఇరుగుపొరుగువారికి క్షేమం కలుగజేస్తుంది. మరియు అందరూ మెచ్చుకుంటారు. దీనిని మన ప్రవర్తనా నియమావళిలో భాగం ఎంచుకోవాలి. ఇది అందరికి బాహాటంగా కనిపిస్తుంది. కాబట్టి దీనికి గల కారణమైన గాడ్‌లీనెస్‌ను గూర్చి ఆలోచిస్తారు. కొందరు ఈ శుభ్రతను పండుగ సమయాల్లోనే పాటిస్తుంటారు. కానీ మనం నిరంతరం మెయింటెయిన్ చేయాల్సి ఉంది.

**2)** నీట్‌నెస్ (పరిశుభ్రత) : ఈ పదం సర్వసాధారణంగా మన దేహ శుద్ధినుద్దేశించి మరియు మనం అమర్చుకొనే వస్తువులనుద్దేశించి మాట్లాడుతుంటారు. వంట గదిలో, బెడ్‌రూమ్‌లో, మనం కూర్చునే స్థలంలో ఉండు సామాన్లను, బట్టలను, బుక్స్‌ను నీట్‌గా సర్దుకొనవలసియుంది. అట్లాగే బయట పాదరక్షలు వరుసగా ఒకచోట చెప్పుల స్టాండులో నీట్‌గా అమర్చినప్పుడు మనం నీట్‌నెస్ మెయింటెయిన్ చేసినవారమవుతాము. Neatness is another part of christian discipline . ఇల్లు అంతా నీట్‌గా అనగా సిస్టమేటిక్‌గా సర్దుకొన్నప్పుడు ఏ వస్తువు ఎక్కడ ఉన్నదో మనకర్థమౌతుంది. పెన్ స్టాండ్, కీ స్టాండ్ మెయింటెయిన్ చేస్తూ ఉండడం వలన వస్తువులు మిస్‌ప్లేస్ అవ్వవు మరియు వెదకుటకు టైమ్ వేస్ట్ కాదు. అట్లాగే మనం ఎల్లప్పుడు నీట్ అప్పీయరెన్స్‌ను మెయింటెయిన్ చేయగలగాలి.

**3)** డ్రెస్ కోడ్ : మనం ధరించవలసిన దుస్తుల విషయం కూడా ఆలోచించాలి. దేవుని బిడ్డలంగా ఆడ్‌గా లేక వికృతంగా ఉండే దుస్తులు, మాసిపోయిన బట్టలు, చినికిపోయిన బట్టలు ధరించకూడాదు. అంతే కాదు అవసరమైన వాటిని ఇస్త్రీ చేయించుకొని ధరించాలి. ఈ విధంగా చేయడం వలన ఇతరులు కూడా దీనిని అనుసరిస్తారు మరియు దీనికి గల కారణాన్ని దేవునియందలి భక్తిగా అర్థం చేసికొంటారు. Face is the index of a person అంటారు కదా. ఆ ప్రకారం డ్రెస్‌కోడ్ కూడా ఒక సందేశానిస్తుంది. సూపర్ స్పెషల్‌గా కాకుండా మోడరేట్‌గా ఉండుట మంచిది. శరీర వ్యాయామం ద్వారా స్లిమ్‌గా ఉండగలం. అయితే డ్రెస్ కోడ్ ద్వారా ట్రిమ్‌గా ఉండవచ్చును. ఈ రెండింటిని మనం మెయింటెయిన్ చేయాలి సుమా.

## (C) Conclusion.

మన జీవన విధానంలో అలవర్చుకొనవలసిన ప్రధానమైన వాటిలో ఈ మూడు ఉన్నవి కాబట్టి మన ఆహార వ్యవహారాలతో పాటు ఈ మూడింటిని తప్పక పాటించండి. May God help us.

## VII. Practical Talk on "Casteism & Religionism" (కులతత్వం & మతతత్వం)

### (A) Introduction

కొన్ని దేశాల్లో కేవలం వివిధ మతాలుంటే మన దేశంలో వాటితో పాటు ప్రత్యేకంగా కులాలున్నాయి. అట్లాగే అన్ని చోట్ల ప్రాంతీయ బేధాలు, భాషా బేధాలు, పేదరిక ధనిక బేధాలు ఉంటూనే ఉంటాయి. అయితే మన దేశంలోనున్న కులాలలకు కుల కట్టుబాట్లు ఉన్నాయి అట్లాగే ప్రతీ మతానికి మతాచారాలు ఉన్నాయి. వీటి మధ్య మనం ఏ విధంగా వేటిని అనుసరిస్తూ సమాజ జీవితాన్ని కొనసాగించాలి అనునది మనముందున్న ప్రశ్న.

### (B) Body

మనం ఒక కులంలో జన్మించాం కాబట్టి ఆ కులాచారాలను అనుసరించేద్దామా? లేక మన పూర్వీకులు అనుసరిస్తు మతాచారాలనే కొనసాగించేసేద్దామా? మొట్టమొదట మనం ఆలోచించాల్సింది ఏమిటంటే వేటి వలన మనుషుల్యకు అభివృద్ధి కలుగుతుంది? దేని వలన అందరూ కలిసి జీవించగలరు? అని ఆలోచిస్తే అసలు కులం పేరు చెప్పేసరికే మనస్సులో ఒక విధమైన తేడా అభిప్రాయం వచ్చేస్తుంది. అందుకని కదా ఈ కుల పోరాటాలు, కుల అహంభావాలు లేక కుల ప్రాతిపదికపై రిజర్వేషన్లు మరియు కులాల ప్రకారంగా కాలనీలు. ఇదంతా ఎవరు పెట్టారో? దేని కొరకు పెట్టారో? అని ఆలోచిస్తే దీని ద్వారా ఈనాటికి లబ్ధి పొందుతున్న వ్యక్తులే పెట్టారన్న వాస్తవం బట్టబయలవుతుంది. మరి ఈ కుల వ్యవస్థ వలన కొంత మంది అణచివేతకు గురై కుమిలిపోతున్నారు. ఇది తరతరాలుగా పాతుకుపోయిన సమస్య. అయితే దీనిని మనం ఏ విధంగా సాల్వ్ చేయగలమంటే మొట్టమొదట మనస్సులో నున్న ఫీలింగ్స్‌లో మార్పు రావాలి. అందరూ దేవుడు చేసిన మనుష్యులు కాబట్టి అందరూ దేవుని సంతానమే అనేది కరెక్ట్ ఫీలింగ్. అప్పుడు అందరికి సువార్తను ప్రకటిస్తాం దాని కారణంగా సృష్టించిన ఏకైక దేవుని లోనికి మనుష్యులు వచ్చి ఈ కుల బేదాభిప్రయాలను ప్రక్కను బెడతారు. కుల నిర్మూన సాధ్యం కాకపోవచ్చు గాని సమాజంలోని మనుష్యులందరూ సమానులే ననెడి అవగాహనకు వస్తారు కదా. పేదరికం, ఐశ్వర్యం అనేడివి అన్ని దేశాల్లోని అన్ని వర్గాల్లో నాడు నేడు ఉన్నాయి. అవి ముందుకు కూడా ఉంటాయి దానికి కారణాలు అనేక రీతులుగా ఉంటాయి. అవి అన్నీ అధిగమించలేనివి కూడా ఉదాహరణకు మనుష్యులకున్న ఆరోగ్యాన్ని బట్టి, తెలివిని, జ్ఞానాన్ని బట్టి, చురుకుదనాన్ని బట్టి, కృషిని బట్టి, ఐశ్వర్యవంతులౌతారు. అయితే పేదరికం అనేది కొంతమందికి తమ అంగ వైకల్యాన్ని బట్టి, అనారోగ్యాన్ని బట్టి, అజ్ఞానాన్ని బట్టి, సోమరితనాన్ని బట్టి, తెలివి లేని తనాన్ని బట్టి, వస్తుంది. అయితే ఇది అన్ని వర్గాల్లోను ఉంటుంది. కానీ కులతత్వం అనేది కులాల్లో ఏకరీతిగా కొనసాగుతుంది. ఇది సువార్త ద్వారా మాత్రమే ఆగిపోతుంది. దీనిని క్రైస్తవ సంఘాల్లో స్పష్టంగా కనిపిస్తుంది.

ఇకపోతే రెండవ విషయం మతతత్వం. మతం అంటే విశ్వాసం అని బైబిల్ చెపుతుంది. అయితే అది క్రీస్తునందలి విశ్వాసాన్ని గూర్చి లేక క్రీస్తుమార్గాన్ని గూర్చి చెప్పబడిన మాట. కానీ ఈనాటి విశ్వాసాలు లేక మార్గాలు పలు విధాలుగా ఉన్నాయి. అవే పలు మతాలు. ఏ మతం అయినా మనిషిని బాగు చేస్తుంది అని కొంత మంది మేధావులనబడుతున్న వారు చెపుతున్నారు. అది వాస్తవమైతే మతాలు లేని దేశం లేదు మరి అన్ని దేశాలు ఈ

పాటికి బాగుపడాలి కదా. మరి దేశదేశాల్లో ఈ మతాల వలన వస్తున్న మతోన్మాదం ఏమిటి? సర్వసాధారణంగా దీనిలో నుండియే వస్తున్న ఉగ్రవాదం ఏమిటి? ఈ బలాత్కారాలేమిటి? ఈ కోపోద్వేషాల కారణంగా జరుగుచున్న ఈ హత్యలేమిటి? ఈ లైంగిక దాడులేమిటి? ఈ దోపిడీలు మోసాలేమిటి? దీనికి కారణం ఒక్కొకరిది ఒక మతతత్వం. ఏ ఉగ్రవాదానికి తావు లేని క్రైస్తవ్యాన్ని ప్రపంచం చూస్తుంది. కేవలం అసూయతో, అహంకార ద్వేషంతో, అవగాహన లోపంతో దురాత్మ ప్రేరేపణతో మాత్రమే తప్ప క్రైస్తవ వ్యతిరేకతకు తావు లేదు. కాబట్టి క్రైస్తవులు దీనిని కేవలం ఇతర మతాల వలె ఇదొక మతంగా మాత్రం భావిస్తే సరి పోదు. పరలోక పౌరసత్వాన్ని ఈ లోకంలో ఉండగానే సంపాదించేది క్రీస్తునందలి విశ్వాసం మరియు పరలోక మార్గం.

**(C) Conclusion.**

కులాలు, మతాలు అనేడివి ఉన్నాయి. వాటి నుండి కులతత్వం, మతతత్వం వచ్చాయి. అయితే మనలను దేవుడు ఏర్పరచబడిన వంశంగా చేసి అందరి కొరకు ఈ జీవితాలను అనుగ్రహించాడు మనకు. దీనినే మన జీవితాతం నెరవేర్చాలి. May the Lord Help us. .

## VIII. Practical Talk on "God's will, Satans' will & Human's will"

**(దేవుని చిత్తం, సాతానుని చిత్తం, మనిషి చిత్తం)**

### (A) Introduction

దేవుడు, దూతలు మరియు మనుష్యులు మాత్రమే నిత్య జీవులు. దేవుడు, దూతలు పరలోకంలో వుంటారు మరియు దేవుడ్ని నమ్మిన మనుష్యులు కూడా భూలోకి జీవితం ముగిసిన తర్వాత దేవునితో మరియు ఆయన దూతలతో నిత్యము పరలోకంలో ఉంటారు. అయితే ఈ సాతానుడు ఎవరంటే దేవునిని ధిక్కరించిన కారణంగా దేవుని చేత పరలోకం నుండి శాశ్వతంగా నిత్య నరక తీర్పుతో బయటకు నెట్టివేయబడిన ఒక ప్రధాన దూత (లూసిఫర్) వీడే సాతానుడు. ఈ సాతానుడ్ని అనుసరించిన కారణంగా వాడి వలె అదే తీర్పుతో పరలోకం నుండి నెట్టివేయబడిన ఇతర దూతలే.

### (B) Body

దేవుడు ఒక్కడే. ఆ ఒక్క దేవుడే తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలుగా ఉన్నాడు. దూతలు కోట్ల సంఖ్యలో దేవునిచే సృజించబడి, దేవునితో పరలోకంలో నిత్యవాసులుగా ఉన్నారు. అయితే పడిపోయిన దూతలు దురాత్మలుగా మారిపోయి క్షమాపణ లేకుండా నరక తీర్పును పొంది, భూమి మీద మరియు భూమి పై భాగమైన వాయుమండలంలో అనగా మొదటి ఆకాశంలో సంచారం చేస్తూ యున్నారు. వీరి ప్రధానమైన పని ఏమింటంటే మనుష్యులు దేవునిని దిక్కరించేటట్లు చేయుట. అది వారి నాయకుడైన సాతానుని చిత్తం. దేవుని చిత్తమేమిటంటే, మనుష్యులకు పాప క్షమాపణ దయచేసి పరలోకంలో నిత్యం జీవింపచేయుట. ఇక ఇప్పుడు మనిషి చిత్తం మనిషి నిర్ణయంపై ఆధారపడియుంటుంది. దేవుని చిత్తాన్ని జరిగించువాడు నిరంతరం నిలుచునని 1 యోహాను 1:17 లో ఉన్నది. అట్లాగే నమ్ము ప్రతీ వానిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పం అని 1 కొరింథి 1:21 లో ఉన్నది.

ఒక వైపు దేవుని చిత్తం మరొక వైపు సాతానుని చిత్తం స్పష్టంగా ఉన్నవి. వీటిని అర్థం చేసికొని కొంతమంది దేవుని వైపు తిరుగుచున్నారు. వారు పరలోక పౌరులుగా ఎంచబడుచున్నారు. అయితే మరొక వైపు సాతానుని సంగతి ఎరిగి కూడా వాటిని అనుసరిస్తూ నరకపాత్రులుగా ఉండిపోతున్నారు. దేవుని చిత్తాన్ని గ్రహించుటకు పరిశుద్ధాత్మ ప్రేరేపణ మరియు ఆయన లేఖనాలు బైబిల్‌లో ఉన్నవి. అయితే సాతానుడు ఆత్మ కాబట్టి మనుష్యులను ప్రేరేపిస్తూ లోబరచుకుంటున్నాడు. చెడు క్రియలు చేయుటకు మనకు మనం ఇతరులకు కీడు చేయుటకు వచ్చే తలంపులన్నీ సాతానుడివి. సత్‌క్రియలు మన మేలు కొరకు ఇతరుల మేలు కొరకు వచ్చెడి ప్రేరేపణ దేవునిది అనగా తన పరిశుద్ధాత్మ ద్వారా కల్గుతుంది. దీనిని బట్టి ఏ మనిషియైన అర్థం చేసికొనవచ్చును. దేవునికి మన మనస్సులో చోటిచ్చి, ఆయనకు సంపూర్ణంగా లోబడినప్పుడు ఆయన చిత్తాన్ని గ్రహించగలం. అయితే ఆలోచిస్తూ కనిపెట్టాలి. దీనినే Waiting upon God అంటారు. గుర్తు పెట్టుకొనండి Waiting upon God is not wasting of time.

### (C) Conclusion

దేవుని చిత్తాన్ని గ్రహించుట లైఫ్ లాంగ్ అన్ని విషయాల్లో జరగాల్సిన పని. దీని కొరకు సీనియర్స్ సలహాలు తీసికొనుట మంచిది. ఇతరులు ప్రార్ధనా సహకారాన్ని కూడా కోరుట మంచిది. అయితే Never be emotional & hasty & Never take independent decisions. Destination always depends upon decision making. So it is always good to be in accordance with God. May God help us to fulfil His will which is good, acceptable & perfect (Ram 12 :2).

# IX. Practical Talk on "Natural Talents & Spiritual Gifts"

**(స్వాభావిక తలాంతులు & ఆత్మీయ వరాలు)**

## (A) Introduction

పుట్టిన ప్రతీ వ్యక్తికి తలాంతులు (టాలెంట్స్) లేక సామర్ధ్యములు (ఎబిలిటీస్) ఉంటాయి. అట్లాగే యేసు క్రీస్తులోనికి తిరిగి జన్మించిన ప్రతీ విశ్వాసికి ఆత్మీయ వరాలు లేక పరిశుద్ధాత్మ వరములు దేవునిచే తన పరిశుద్ధాత్మ ద్వారా అనుగ్రహించబడతాయి.

## (B) Body

**(1) స్వాభావిక తలాంతులు ( నేచురల్ టాలెంట్స్) :**

స్వాభావిక తలాంతులు పుట్టుకతోనే స్వాభావికంగా వచ్చెడి తలాంతులు గాని, తిరిగి పుట్టుట ద్వారా లభించెడి పరిశుద్ధాత్మ వరములు గాని దేవుని నుండియే వస్తాయి. పుట్టిన ప్రతీ ఒక్కరూ సమాజ జీవులుగా జీవించాలి కాబట్టి జీవనోపాధి సంపాదించుకొంటూ, జీవనాన్ని కొనసాగించుట కొరకు ఈ తలాంతులు ఉపయోగపడతాయి. ఒకరిలో నున్న తలాంతులు మరొకరిలో ఉండవు. ఇంటర్‌డిపెండెంట్స్‌గా సమాజంలోని అందరూ ఒకరి మీద ఒకరకు ఆధారపడుచూ జీవించులాగున దేవుడు సృష్టించాడు. అందుకని ఏ ఒక్కరూ నేను ఏమి లేనివాడినని లేక నేను అన్ని ఉన్నవాడినని అనుకొనకూడదు. ప్రతీ ఒక్కరూ తనకున్న తలాంతులేమిటో తన తన పనిలోని నైపుణ్యతను బట్టియు, ఆ పనికి లభించెడి ప్రశంసలను బట్టియు గ్రహించి ఆ పనిలో తనకున్న సామర్ధ్యాన్ని రుజువు చేసికొంటూ మరింతగా దానిని అభివృద్ధి చేసికొనవలయును. ఉదాహరణకు మనకు పుట్టుకతోనే ఉన్న తెలివి, జ్ఞానము, జ్ఞాపకశక్తి, చురుకుతనం, ఓపిక, కలుపుగోలు తనం మొదలుగునవి.

**2) ఆత్మీయ వరాలు (స్పిరిట్యువల్ గిఫ్ట్) లేక పరిశుద్ధాత్మ వరాలు (హోలీ స్పిరిట్ గిఫ్ట్) :**

ఈ ఆత్మీయ వరాలు లేక పరిశుద్ధాత్మ వరాలు మారు మనస్సు పొందిన వారికి పరిశుద్ధాత్మ ద్వారా లభించెడివి. ఈ వరాలు కూడా తలాంతుల వలె ఒక్కరే అన్నీ కలిగియుండరు. అంతే కాకుండా అసలు ఏ ఒక్క వరం లేకుండా ఏ ఒక్కరూ ఉండరు. ఈ వరాలను గూర్చిన విషయాలు రోమా 12 :3-8, 1 కొరింథీ 12:4-11, 27-31, 1 పేతురు 4:10, 11 మరియు ఎఫెసి 4:11 భాగాల్లో స్పష్టంగా ఉన్నాయి. ఈ వరాలను ఇతర మనుష్యుల ఆత్మీయ మేలుకొలుపు కొరకు మరియు విశ్వాసుల ఉజ్జీవం కొరకు అనగా అందరి ప్రయోజనం కొరకు ఆత్మీయ పరిచర్యలో వాడాలి. ఇవి ఒక్కొక్కరిలో ప్రత్యేకంగా ఉంటాయి కాబట్టి కలిగియున్న అందరూ ఈ వరాలను వాడినప్పుడు అందరికి ప్రయోజనం కలుగుతుంది. వాటిని ప్రభువు మహామార్గమై సంఘాభివృద్ధి కొరకు వాడాలి తప్ప స్వార్ధంకొరకు స్వంత పేరు ప్రతిష్టల కొరకు వాడరాదు.

మనలోనున్న వరాలేమిటో తెలిసికొనుట అతి ప్రాముఖ్యమైన విషయం. ఆత్మయ పరిచర్యలలోని వివిధ భాగాలలో ఏ భాగం వైపు మనకు ఆశ, ఆసక్తి ఉన్నదో, దేనిలో మనకు మెప్పు మరియు ప్రతిఫలం దొరుకుతుందో, దేనిలో మనకు సీనియర్స్ నుండి ప్రోత్సాహం కలుగుతుందో వాటియందు సాధకం కొనసాగిస్తూ రూఢిపర్చుకోవాలి. ప్రభువు చేత వాడబడుతున్నట్లు పరిశుద్ధాత్మ సహాయంతో తేలిగ్గా చేయగల్గుచున్నట్లు ఆ పనిలో నున్న నైపుణ్యతను బట్టి అర్ధమౌతుంది.

## (C) Conclusion :

పరిశుద్ధాత్మ వరాలు మనం మారుమనస్సు పొందిన తర్వాతనే లభిస్తాయి. కాని కొన్ని అప్పటికే ఉన్న స్వాభావిక తలాంతులు పరిశుద్ధాత్మ వరాలుగా మారతాయి. ఏది ఏమైనప్పటికీ మనలోనున్న స్వాభావిక తలాంతులేమిటో పరిశుద్ధాత్మ వరాలేమిటో పూర్తిగా మనం తెలిసికొనగల్గితిమా? అనెడిది మొదటి ప్రశ్న అయితే ఉన్న వాటిని అనగా దేవుడిచ్చిన వాటిని దేవుని కొరకు పూర్ణంగా ఉపయోగించగల్గుచున్నామా? అనెడిది రెండవ ప్రశ్న. జవాబులతో ముందుకు వెళదాం. మన జీవితాలను సార్ధకం చేసికొనుటకై దేవుడే మనకు సహాయం చేయును గాక. మరియు అసలు విషయం మనకు తెలుసు. అదేమిటంటే మనకు దేవుడనుగ్రమించిన రక్షణ అన్ని వరాల కంటే మిన్నయైనది. **(1 కొరింథీ 12:31, లూకా 10:20, ఎఫెసీ 2:8)**

# X. Practical Talk on "Doctrines & Proceedures"

(సిద్ధాంతాలు మరియు విధానాలు)

## (A) Introduction

మొదటిగా మనం అర్ధ: చేసికొనవలసిందేమిటంటే సిద్ధాంతాలు, విధానాలు అనేవి వేర్వేరు. ఇవి వేర్వేరు అయినప్పటికీ ఉనికిలోనున్న వాస్తవాలు. ఈ రెండింటిని వేర్వేరుగా అర్ధం చేసుకొని వాటిని కలిపి వేయడానికి ఎటువంటి ప్రయత్నం చేయకూడదు.

## (B) Body

**(1) సిద్ధాంతాలు :**

సిద్ధాంతాలు ఎప్పటికీ స్థిరం (ఫర్మ్)గా ఉండేవి. అంటే ఏనాటికి మారనివి. దేవుని చేతల నిర్ణయించబడి మన కొరకు నియమించబడిన మూలపాఠాలు లేక దేవుడు పెట్టిన సూత్రాలు లేక మార్గాలు. ఇవి దైవోపదేశములు అని మత్తయి 15:9 లో మరియు దైవావేశము వలన కలిగిన ఉపదేశాలని 2 తిమోతి 3:16 లో చెప్పబడింది. అంటే నిశ్చయంగా ఇవేనని చెప్పబడిన నిర్దేశలన్నమాట. ఉదాహరణకు యెహోవా 14:6 లో ప్రభువు నేనే మార్గము, నేను సత్యము, నేనే జీవమని చెప్పియున్నారు. దీనిని "నేను కూడా" అని మార్చలేము. అట్లాగే 6:47 లో 'విశ్వసించువాడే నిత్య జీవము గల వాడు, జీవాహారము నేనే" అని ఉన్నది. 1 కొరింథీ 1:21 లో "నమ్మువారిని రక్షించుటయే దేవుని దయాపూర్వక సంకల్పం" అని ఉన్నది. వీటికి ఎట్టి పరిస్థితుల్లోను వేరేవాటిని జోడించలేము. అంతే కాకుండా వీటిలో నుండి కొన్ని తీసివేయలేము. ఈ సిద్ధాంతాల విషయానికి వచ్చేసరికి ప్రకటన 21:18, 19 వచనాలను మనం గుర్తు చేసికోవాలి. ఎందుచేతనంటే వీటిని ప్రవచనాలుగా కూడా మనం అర్ధం చేసికోవాలి. అంటే దేవుడు బయలు పరచినట్లుగా జరిగినవి, జరుగుచున్నవి మరియు జరుగబోతున్నవి. మత్తయి 15:3 లో దేవుని ఆజ్ఞలుగా చెప్పబడి వాటి స్థిరత్వాల్ని చాటుకొనినవి.

**(2) విధానాలు :**

సిద్ధాంతాలను ఏ మనుష్యుడు ఏ విధంగాను మార్చకూడదు. కానీ విధానాలు, పద్ధతులు, ఆచారలు, సూచనలు సమయానుకూలంగా అవసరాన్ని బట్టి మార్పులు, చేర్పులు చేసేవి. వీటిని గూర్చి మత్తయి 15:2 లో పూర్వకాలం నుండి వస్తున్న పెద్దల పారంపర్యాచారాలు అని వ్రాయబడినది. అట్లాగే 9వ వచనంలో మనుష్యులు కల్పించిన పద్ధతులు అని ఉన్నది. ఈ విధానాలను కాలానుగుణంగా మనం మార్చుకొనవచ్చును. ఉదాహరణకు మన వస్త్రాలు, భోజనాలు, ప్రోగ్రామ్స్ విషయాల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేసేస్తుంటాము కదా. ఎందుకంటే ఇవి సిద్ధాంతాలు కాదు. కాబట్టి ఈ విధానాల విషయంలో సడలింపు (ఫ్లెక్సిబిలిటి) ఉంటుందన్నమాట.

అయితే ఇప్పుడు నెలకొనియున్న ప్రమాదకరమైన పరిస్థితులేమిటంటే ఆదివారపు ఆరాధనకు వచ్చేవారందరికి భోజనాలు ఏర్పాటు చేయాలనెడిది సిద్ధాంతమైపోయింది. అట్లాగే ప్రసంగాలు చేసేటపేడ్పుడు కేసెక్ ధరించాలి అని, అందరూ తెల్ల దుస్తులే ధరించాలి అని, క్రింద చాపల మీద కూర్చొనవలయునని సిద్ధాంతాలుగా హెచ్చరిస్తూ, భక్తిలో ఇవి తప్పనిసరి అని సూచిస్తున్నారు. ఇదంతా సిద్ధాంతాలకు విధానాలకు లేదా తెలియనివారు చేస్తున్న పని.

## (C) Conclusion :

క్రమక్రమంగా విధానాలను సిద్ధాంతాలుగా మార్చివేస్తే క్రీస్తు బోధలు కేవలం ఆచారాలుగా మారిపోతాయి. సీరియస్ విషయాలు సిల్లీగా మారిపోతాయి. మనుష్యుల ఆలోచనా ఆచారాలను దైవావేషం వలన కల్గిన దేవుని ఆజ్ఞలుగా మార్చి వేస్తున్నారు. కాబట్టి ఈ ప్రమాద విషయంలో జాగ్రత్తపడుదుము. దేవుడు మనలను మేల్కొలుపును గాక. వీటిని గూర్చిన వివేకము దేవుడు మనకనుగ్రహించుగాక. ఆమెన్.

# XI. Practical Talk on "Spiritual Ministry & Social Service"

**(ఆత్మీయ పరిచర్య మరియు సాంఘిక సేవ)**

## (A) Introduction

ఆత్మీయ పరిచర్యగాని, సాంఘిక సేవ గాని ఈ రెండూ ప్రతీ మనిషికి అవసరమైనవే మరియు ఈ రెండూ దేవుని పనులే. Any good work is God's work గా మనం భావించవలసిన యుంటుంది. ఇవి దేవునికిష్టమైనవి కాబట్టి మనం దేవుని విశ్వాసులముగా మనుష్యుల యొక్క ఆత్మీయ అభివృద్ధిని మరియు సాంఘిక అభివృద్ధిని కూడా కోరుకుంటూ ఆయన పనిని జరిగించుదము.

## (B) Body

### (1) ఆత్మీయ పరిచర్య (స్పిరిట్యువల్ మినిస్ట్రీ) :

ఈ ఆత్మీయ పరిచర్య అనగా దేవుని గూర్చిన రక్షణ సువార్త మనుష్యులకందించుట. దీనిలో రెండు భాగాలున్నాయి.

i) రక్షింపబడని వారికి ప్రకటన (ప్రీచింగ్) పరిచర్య. దీనిని ఇవాంజిలిస్టిక్ పరిచర్య అని అంటారు.

ii) రక్షింపబడిన వారికి ఉపదేశ (టీచింగ్) పరిచర్య. దీనిని ఉజ్జీవ పరిచర్య అని అంటారు.

ఈ రెండు రకాల పరిచర్యలు నిరంతరం ఆత్మీయ పరిచర్య క్రింద జరుగుచూ ఉండాలి. వీటిని తప్పనిసరి (కంపల్సరీ), అత్యవసర (ఎమర్జెన్సీ) పరిచర్యలు అని కూడా అంటారు. ఇవి క్రైస్తవ సహవాసాల ద్వారా మరియు సంఘాల ద్వారా జరిగే అతి ప్రాముఖ్యమైన ప్రధాన పరిచర్యలు.

ప్రతీ మనిషిలో నిత్యము జీవించు స్వభావం కల్గిన ఆత్మ (స్పిరిట్) ఉంటుంది. ఈ ఆత్మ నిత్యలోకమైన నరకంలో పడిపోకుండా, నిత్యలోకమైన పరలోకంలోనికి ప్రవేశించి, నిత్యానందంతో దేవునితో జీవించాలంటే, ఆ నిత్య దేవుడు మనుష్యులందరి రక్షణ కొరకు భూలోకంలోనికి పంపియున్న యేసుక్రీస్తునందు విశ్వాసముంచ వలసియుంది. ఇది ఏ మనిషి అయినా తన మరణానికి ముందు చేయాల్సియుంది. కాబట్టి ఈ ఆత్మీయ పరిచర్య భారంతో, భాధ్యతగా అందరికీ చెయ్యాల్సి యుంది.

### 2) సాంఘిక సేవ (సోషల్ సర్వీస్) :

ప్రతీ మనిషికి దేవుడే జీవమును, ఊపిరి దయచేస్తున్నాడు మరియు అందరూ ఆయన సంతానమేనని బైబిల్ చెపుతుంది. (అ.కా. 17:25, 29). అంతే కాకుండా మత్తయి 5:45 లో ఆ దేవుని అందరి మీద తన సూర్యుని ఉదయింపజేసి, వర్షము కురిపిస్తున్నట్లున్నది. మనుష్యులు చెడ్డవారైనా, మంచివారైన, అనీతిమంతులైనా, నీతిమంతులైనా, వారికందరికి ఈ సాంఘిక సేవను అందించడం దేవునికిష్టమైన పని. అందుచేత మనుష్యులకవసరమైన ఈ సేవను గూర్చి మనం ఎప్పటికప్పుడు ఆలోచించవలసియున్నది మరియు నిత్యము ప్రతి మనిషికి అవసరమైన ఆహారం, వస్త్రాలు, నివాసం గూర్చి మనం తప్పనిసరిగ పట్టించుకోవల్సియుంటుంది. కాబట్టి మనం ఈ సాంఘిక సేవ చెయ్యాలి లేక చేయించాలి. (Do it or Get it done)

## (C) Conclusion :

మనం చేయగల్గినవి చేయాలి మరియు మనం చేయలేవని ఇతరులచే చేయించాలి. మనం దేవుని పనులలోని ఆత్మీయ పరిచర్యలోనే పూర్తిగా నిమగ్నమై యుంటే, సాంఘిక సేవ వేరే వారి ద్వారా జరుగులాగున ప్రార్థన చేయాలి. ఆ విధంగా మనుష్యులందరికీ దేవుని పనియైన ఆత్మీయ పరిచర్య మరియు సాంఘిక సేవ అందించబడడం దేవుని చిత్తం. May God help us to do His work (Spiritual Ministry & Social Service)

# XII. Practical Talk on "Organisational Structure & Administrative System"

(సంస్థాగత నిర్మాణం మరియు పరిపాలనా విధానం)

## (A) Introduction

ప్రస్తుతం జరుగుచున్న స్పిరిట్యువల్ మినిస్ట్రీస్ గాని, సోషల్ సర్వీసెస్ గాని పలువిధములుగా జరుగుచున్నవి. ఇండివిద్యువల్ మేనేజ్‌మెంట్‌తో గాని, ట్రస్ట్ మేనేజ్‌మెంట్‌తో గాని, సొసైటీ మేనేజ్‌మెంట్‌తో గాని జరుగుచున్నవి. ఏ విధంగా జరుగుచున్నప్పటికీ వాటిని ఆర్గనైజేషన్స్ అని అంటారు.

## (B) Body

**(1)** ఇండివిద్యువల్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్ :

ఇండివిద్యువల్ మేనేజ్‌మెంట్‌తో ఏ ఆర్గనైజేషన్ అయినా ఆ వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నంతవరకు మాత్రమే నడుస్తుంది. ఆ వ్యక్తి బలహీనమైనప్పుడు ఆ వ్యక్తితో పాటుఆ ఆర్గనైజేషన్ బలహీనమైపోతుంది.

**(2)** ట్రస్ట్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్ :

ట్రస్ట్ లో 5 లేక 7 గురు సభ్యులుంటారు. గవర్నమెంటులో ఆ ట్రస్టును రిజిస్టర్ చేస్తారు కూడా. అయితే ఈ చిన్న గ్రూప్ యొక్క ప్రెసిడెంట్ నాయకత్వంతో ఆయన సలహాలు మాత్రమే మిగిలిన సభ్యులు ఎప్పుడూ అనుసరించవలసియుంటుంది. అవిధేయత చూపించే వ్యక్తి యొక్క టస్టు సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ట్రస్టు ప్రెసిడెంట్‌కుంటుంది. అట్లాగే, తరువాత ప్రెసిడెంట్ ఎవ్వరో నిర్ణయించే అధికారం ప్రస్తుత ప్రెసిడెంట్‌కు వుంటుంది. ఈ ట్రస్ట్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్‌లో ఈ ట్రస్టు సభ్యులే అన్నీ నిర్వహించుకొంటూ మిగిలినవారిని ఇన్‌వాల్వ్ అవ్వనియ్యరు. వేరే వాళ్ళు కూడా ఇన్‌వాల్వ్ అవ్వడానికి ఇష్టపడరు.

**(3)** సొసైటీ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్ :

ఈ సొసైటీ మేనేజ్‌మెంట్‌లో చాలామంది సభ్యులతో జనరల్ బాడీ ఉంటుంది. వారు సెలక్ట్ చేసే మేనేజింగ్ బోర్డు ఉంటుంది మరియు వీరు ఎలక్ట్ చేసే ఎగ్జిక్యూటివ్ కమిటీ ఉంటుంది. అంతే కాకుండా వీరు నియమించే డిపార్ట్‌మెంట్ కమిటీలు లేక సబ్ కమిటీలుంటాయి మరియు పెయిడ్ వర్కర్స్ ఉంటారు. ఈ విధమైన మేనేజ్‌మెంట్‌లో ఎక్కువ మంది ఇన్‌వాల్వ్ అవుతూ ఎక్కువ పనులు చేయగలుగుతారు. ఎప్పుడూ ఉన్నవాళ్లే ఉండకుండా ఎక్సిక్యూటివ్ కమిటీ ఎన్నికలు 2 సం॥లకొకసారి జరుగుతూ ఉంటాయి కాబట్టి కమిటీలో ఉన్నవారు తమ పిరియడ్‌ను కార్యక్రమాల కొరకు సద్వినియోగం చేసికొంటారు.

అడ్మినిస్ట్రేటివ్ సిస్టమ్ :

పరిపాలనా పద్ధతిలో సూపర్‌వైజర్స్ (లీడర్స్ / ఎల్డర్స్) మరియు సబార్డినేట్స్ (సర్వంట్స్ / మినిస్టర్స్) వుంటారు. కాబట్టి జవాబుదారితనం ఉంటుంది. సెలక్ట్ అయిన మేనేజింగ్ బోర్డు సెలక్ట్ చేసిన జనరల్ బాడీకి జవాబుదారితనాన్ని చూపిస్తుంది మరియు ఎలక్ట్ అయిన ఎక్సిక్యూటివ్ కమిటీ ఎలెక్ట్ చేసిన మేనేజ్‌మెంట్ బోర్డుకు జవాబుదారితనాన్ని

చూపిస్తుంది. అట్లాగే నియమించబడిన ఏ డిపార్ట్‌మెంట్ అయినా లేక సబ్‌కమిటీ అయినా నియమించిన ఎగ్జిక్యూటివ్ కమిటీకి జవాబుదారి తనాన్ని చూపిస్తుంది. పీరియాడికల్ కమిటీ మీటింగ్స్‌లో ప్లానింగ్  జరుగుతుంది. యాన్యువల్ కాన్ఫరెన్స్‌లో ఇంప్లిమెంటింగ్ కమిటీస్ యొక్క ప్రొగ్రెస్ & ప్రోగ్రామ్ రిపోర్ట్స్ ఉంటాయి. మరియు ఫైనాన్షియల్ ఎక్స్‌పెండిచర్ రిపోర్ట్స్ & బడ్జెట్ ప్రపోజల్స్ ఉంటాయి. ఆ విధమైన పరిపాలన పద్ధతిలో సభ్యులు పలురకాల పదవులను చేపడుతూ, తమ బాధ్యతలను నిర్వహిస్తూ ఉంటారు.

**(C) Conclusion :**

ప్రజాస్వామ్య పద్ధతిని ప్రజలందరూ కోరుకుంటారు. నిర్భయంగా ఫ్రీ షేరింగ్‌తో విశ్వాసులమైన మనం మంచి అడ్మినిస్ట్రేటివ్ సిస్టమ్‌తో నున్న ఆర్గనైజేషనల్ స్ట్రక్చర్‌ను ఏర్పాటు చేసికొని అందరికీ అనుగ్రహింపబడియున్న తలాంతులను మరియు వరాలను ప్రభువు పనిలో మన మేలు కొరకు, పొరుగువారి మేలు కొరకు ఉపయోగిస్తూ ప్రభువు మహిమార్థమై జీవించుదము.

**May God bless us.**